ఆంధ్రసచిత్ర వారపత్రిక

0పైసలు

30-4-71





నందినీ ఫిలింస్
అత్తలూ-కోడళ్లు
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి బి.ఎ. - సంగీతం: కె.వి. మహదేవన్ - ఫొటోగ్రఫి: వి.ఎస్.ఆర్. స్వామి
నిర్మాతలు: కె. సుబ్బిరెడ్డి - నారాయణ సుబ్బరాయుడు - కె.ఎ. రామసుబ్బయ్యశెట్టి
ఆంధ్ర: శ్రీ కుమారస్వామి పిక్చర్స్
సీడెడ్: బలరాం పిక్చర్స్
నైజాం: విశ్వదత్తా ఫిలింస్

ఉత్తరాలు

ముఖచిత్రం

9-4-71 సంచికలోని ముఖ చిత్రం చాలా బాగుంది.

ఈవారం 'కుటుంబనియంత్రణ ఉద్యమం ఎలా సాగుతోంది' వ్యాసం చాలా చురుకుగా యున్నది.

టి. ఆర్. ఈశ్వరయ్య [పొడిచేడు.]

కథలు

19-3-71 సంచికలో ప్రచురించబడ్డ శ్రీ విజయకుమార్‌గారి లేఖ చదివిన పిదప నాకీ లేఖ రాయాలనిపించింది. శ్రీ విజయకుమార్‌గారు తుంగల వెంకట కృష్ణారావుగారి 'నాగరికత' కథ చదివి పూర్తిగా అర్థం చేసుకోకుండానే విమర్శకు దిగారేమోనని పిస్తోంది. నిజానికి మాంసాహారానికీ, అనాగరికతకు సంబంధం చూపటం సహజం కాదు. రచయిత శ్రీ అం. వె. కృ. రావుగారు తన కథలో పందిని చంపటంలో చూపబడే హింసాప్రవృత్తినే గర్హించారు కాని మాంసాహారాన్ని భుజించే వారిని నిందించలేదే? ఇటువంటి హింసాప్రవృత్తుల గూర్చి ఆలోచిస్తే నిజానికి మనం ఇంకా పాతరాతి యుగంలోనే వున్నామేమో అనిపిస్తుంది!

ఇకపోతే ఈ వారం ప్రచురించబడ్డ 'మల్లెలు— ఎర్రగులాబీలు' నవలలో ప్రారంభంలోనే కొన్ని తప్పులు దొర్లినాయి. హైదరాబాద్‌లో జరిగే పారిశ్రామిక ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ రచయిత పేర్కొన్నట్లు జనవరి 10 వ తేదీ నుండి గాక జనవరి 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 12 వ తేదీ వరకూ అంటే ఇంచు మించుగా 40 రోజుల ప్రదర్శింపబడుతుంది. ఎగ్జిబిషను జంటనగరాలలో నివసించే ప్రాంతీయులు రచయిత పేర్కొన్నట్లు మీనాబజార్ అనికాక 'నుమాయిష్' అంటారు. ఇటువంటి తప్పులు. నినహా శ్రీ యర్రం చంద్రశేఖరంగారి రచనాశైలి సరళంగా వుంది ఆడవారి వాక్ప్రవాహ ప్రవృత్తిని తోపింప చేస్తోంది.

శ్రీనివాసరావ్ వైద్యుల,
టి. ఎస్. సురేష్ చందర్. [న్యాల్కల్]

* * *

శ్రీ సి. ఎస్. రావు గారి 'రాజనీతి' కథ కూలిరేట్లు పెంచటంకోసం కూలీలకీ భూస్వాములకీ జరిగే పోరాట స్వభావాన్ని ఎత్తుగడలనీ చిత్రించింది. అధిక వేతనాలకోసం ఉద్యోగ సంఘాల సమ్మెలూ, ట్రేడ్ యూనియన్‌ల పోరాటాలూ, తర్వాత ధరలు పెరిగిపోవడంలోని కిటుకులూ మెలుకువగా పట్టుకో గలిగారు రచయిత. రాజకీయ అధికారం శ్రమజీవుల హస్తగతం కానిదే వారి ఆర్థిక పోరాటాలు ఏ ప్రయోజనాన్నీ సాధించలేవన్న సత్యం కథలో స్పష్టంచేసారు. స్ట్రావా హేటిబీరకాయలోని నీతినీ, స్వార్థపరపార్టీల రాజనీతినీ కళ్ళకు కట్టినట్లు చూపింది ఈ కథ. 'కావరి గ్రామీణ జీవితాన్ని సమర్థవంతంగా చిత్రించిన రచయితకి ధన్యవాదాలు

శ్రీ నళి, [హైదరాబాదు.]

* *

'పరివర్తన' కథ నాకు చాలా నచ్చింది. ఇది వాస్తవమునకు చాలా దగ్గరగా యున్నది.

వి. శంకరప్ప, (విశాఖపట్నం)

* * *

'సన్యాసరావు స్మశాన వైరాగ్యం' నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉంది. అంత చక్కటి స్వాభావికత ఉట్టిపడేటట్లు రచించిన రచయిత శ్రీ తల్లాప్రగడ గోపాల కృష్ణగార్కి మా అభినందనలు.

కాని కథలో ఒక చోట 'పేపరు మడ్చి, చేతో పట్టుకొని, సైకిల్ లాక్ చేసాడు' అని ప్రచురించారు. సత్తిరాజు సైకిల్‌షాపుకు వెళ్ళబోతూ సైకిల్ లాక్ చేయవలసిన అవసరమేముంది? అప్పట లాక్ తీసాడు అని ఉండవలయును. ఇటువంటి తప్పుల వల్ల వాక్యం యొక్క అర్థం చెడిపోయే అవకాశం ఉంది. ఇకపై ఇటువంటివాటికి అవకాశముండదని తలుస్తాను. భానుమతీ రామకృష్ణగారి 'అత్తగారూ ఫోటూ' కథ మాకు చాలా హాస్యం అందచేసింది. తరచు అటువంటి హాస్య కథలను అందించవలసిందిగా కోరుచున్నాము.

ఇవటూరి జగన్మోహన్, (పొడూరు)

సీరియల్

26 3 71 తేదీ గల ఆంధ్ర సచిత్రవారపత్రికలో శ్రీ జె పురుషోత్తంరావు [కంకుట్ల] వారి లేఖ చదివాను. 'మల్లెలు— ఎర్రగులాబీలు' నవలలోని రోజా పాత్రపై వారి విమర్శ సమంజసంగా తోచటం లేదు. ఆ పాత్ర స్వభావంవల్ల, ఆకులంలో అందరూ అలాటివారే అనికాదు అందరూ అలాటివారు కాకపోయినా, ఆ కులంలో ఏ ఒక్కరైనా అలాటి స్వభావం కలవారుండవచ్చు ఏ ఒక్కరూ అలా వుండరని నిక్కచ్చిగా ఎవరూ స్పష్టీకరించి చెప్ప కూడదు. అలాటి ఏ ఒక్కరినైనా దృష్టిలోపెట్టుకుని రచయిత ఆ పాత్రను సృష్టించి వుండవచ్చు. లేదా కేవలం కథకోసం కల్పించి వుండవచ్చు. ఆ మాత్రం దానికి ఆ పాత్రలో తనవారినందర్ని ఊహించుకుని రచించిన రచయితమీదా, ప్రచురించిన పత్రిక మీదా యిలా 'వులుకు' ప్రదర్శించడం ఏ మాత్రం సమంజసంగా లేదని నా అభిప్రాయం.

కాళహ్నారి చలపతిరావు, [మోదుమూరు]

* * *

ఎంతో చక్కగా ముగిసిన 'అతని లక్ష్యం' కథలో సుధ కొడుకును కొన్నిచోట్ల, బాబుగానూ, పాపగాను వ్రాయడం జరిగింది.

ర్యాలి నారాయణరావు, (మధరాసు)

* * *

'అతని లక్ష్యం' బాగున్నది. ఇందులో రఘు, సుధల పాత్రలు మరువరానివి

ఎ. రమణమ్మ, (రామగిట్ట)

ముగ్గురు మూర్ఖులు

మన 'పెద్దాప్యమ్మ' విధానమును పాఠకులకు చక్కగ అర్థమగు నటులు మహేష్‌గారు ఆంధ్ర 'స' చిత్ర వారపత్రిక ద్వారా తెలిపినందుకు వారికి నా ధన్యవాదములు

జి. యస్. ప్రకాశరావు [వ్రకధర్మపూరు]

* * *

19-3-71 వారపత్రికలో విజయవాడ సోదరి వ్రాసినట్లుగా ముగ్గురు మూర్ఖుల శీర్షిక కేవలం కొత్తకాంగ్రెస్‌ను, ఇందిరాగాంధీని విమర్శించటం కొరకే ఏర్పరచినదనడం సమంజసంగా లేదు. ఈ శీర్షిక వల్ల ఈ పత్రిక అధోస్థితికి దిగజారిపోతుందనడం న్యాయంగా ఉండదు నిజంగా ఈ శీర్షికే లేవట్లయితే ఈ పత్రిక తప్పకుండా ఆ స్థితికే దిగజారేదే. పదవుల కోసం ప్రాకులాడే నాయకులు గడచిన ఇరవైమూడు సంవత్సరాల నుంచి పేదప్రజల బాగుకై తమ జీవితాన్ని ఎంత వరకు అంకితము చేసారు? ఇంకో విధంగా చెప్పాలంటే వారి జీవితాలను పదవుల కొరకే అంకితము చేసారు. ఈ శీర్షిక ఎవరూ వూహించని విషయాలను బయటపెట్టే ప్రజలకు కనువిప్పు కలిగిస్తుంది.

ఆర్ వి. సత్యనారాయణ [నల్లగొండ]

సినిమా

'సినిమా' శీర్షికకు మీరు కేటాయించినంత స్థలం మరి ఏవారపత్రికగాని మాసపత్రిక గాని కేటాయించలేదు. దానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

'రంగుల రాట్నం' చాలా అందంగా తిరుగుతూ వుంది.

'వర్ధించే మనవాళ్ళకథలు' ఆపివేసినందుకు బాధ కలిగింది.



నవోత్సాహమును
పొందుటకు ఫ్రెస్కా
Beauty Talc
fresca
రెండు సైజులలో లభించును—
ఫ్రెస్కా బ్యూటీ టాల్క్
గోద్రెజ్
తయారీ
సాటిలేని తాజాదనమునకు ఫ్రెస్కా!
Interpub GF—61

ఈ వారం కథంలో 'అరుణోందలహరి' ఏడారి వెన్నెల బాగున్నాయి.

'అతని లక్ష్యం' నాకు నచ్చింది.

సయ్యద్ ఆర్. కలాముద్దీన్. [మణిపాల్, మైసూర్ స్టేట్.]

* * *

2—4—71 సంచికలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారితో శ్రీనివాస్‌గారి ఇంటర్వ్యూ చాలా బాగుంది. మీ పత్రిక నిర్వహించిన 1970 సినిమా బాలట్‌లో ఉత్తమ నటుడుగా ఎన్నికైన నాగేశ్వరరావుగారికి నా అభినందనలు.

బి. యల్. శాస్త్రి, [భీమవరం]

వ్యాసాలు

26—3—71 సంచికలోని మధ్యంతర ఎన్నికల ఫలితాల మీద నాగేశ్వరరావుగారి వ్యాసం నిష్పాక్షికంగా యున్నది. తెలంగాణాలో విశాలాంధ్ర రాజకీయ నాయకత్వం పట్ల ఎంత అసంతృప్తి యున్నదో, రాష్ట్ర సమైక్యత విచ్ఛిత్తి పట్ల వ్యతిరేకత కూడా అంత ఉంది అని అనడంలో ఏమాత్రం సందేహం లేదు.

ఇక మహేష్‌గారు ఇప్పటివరకు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని విమర్శించేవారు. అయితే "ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి" ద్వారా సమస్త ప్రజానీకాన్ని [వారు శ్రీమతి గాంధికి ఘన విజయాన్ని చేకూర్చారు కనుక] మూర్ఖులుగా చిత్రీకరించడానికి పూనుకోవడం శోచనీయం. ఆయన దృష్టిలో మూర్ఖులు కానివారెవరో ఆయనకే తెలియాలి. [తెలియకనూ పోవచ్చును.]

దారావెహ్రా, రామచంద్రపురం, [హైదరాబాదు.]

* * *

19.3.71 పత్రికలోని ఉత్తరాల శీర్షికలో వీరరాఘవరావుగారు, విజయచంద్రగారి ఉత్తరాలు చదువుతుంటే మా అభిమాన పత్రిక కేవలం రాజకీయపు బురదలో దిగిపోతూ, ఇక మంచిగతులు లేకుండా పోతాయేమో అనిపిస్తుంది. నేను 26.2.71 పత్రిక చదువ లేదు గాని ఉత్తరాలు బట్టి, వ్యాఖ్యానచిత్రాలు కథలు బట్టి కనకదుర్గాలక్ష్మి, వసంతరావుగార్ల విమర్శలో లోటు లేదనిపిస్తుంది. కేవలం ఆడది, దాని లెఖ్ఖేంత? ఆడది రాజ్యమేలటమా అన్న భావం వుండి, విలువలు గుర్తింపబడని నాడు అది వినాశనానికి నాంది అని భావించవచ్చు. ఇకనుండి యిటువంటి శీర్షికలు కాకుండా మంచివి అందించగలరు. మిగతా విషయాలలో పత్రిక బాగుంటున్నది. నా విమర్శను గ్రహించగలరు.

ఎస్. వి. ఆర్. కె. శర్మ, [కొండాయిగూడెమ్.]

* * *

26—3—71 నాటి వారపత్రికలో ఎలక్షన్స్ లేక ఎన్నికలాట చదివి చాలా విచారించినాను. రచయిత ఫాలాక్షుడు అంత సమంజసంగా రాయలేదని పించింది. ఆయన దృష్టిలో దైవనిగ్రహాలని అవమాన పర్చడం న్యాయమేమో గాని ప్రజల దృష్టిలో కాదు. ఇందిరాగాంధీని అడ్డు పెట్టుకుని డి. యం. కె. గెలిచింది. ఈ ఎన్నికలో మరోసారి డబ్బు గెలిచింది. న్యాయమే ఓడిపోయింది. కొట్లాటకు పాతకాంగ్రెస్, జనసంఘం ఎంతమాత్రం బాధ్యులు కారు. రచయితకి వాళ్ళమీద ద్వేషం ఉన్నా, నిజనిజాలు గ్రహించి రాస్తే మంచిది. అల్లాంటివి మీ పత్రికలో వేసి పత్రికయందు మాకున్న సదభిప్రాయం పోగొడుతున్నారని రాయడానికి విచారిస్తున్నాను.

కె. లక్ష్మిదేవి, [మదరాసు.]

ఒకవారం విపరీతం

'ఒకవారం విపరీతం' పేరు తీసివేసి, ఆ శీర్షికకు హత్యలూ, ఆత్మహత్యలూ అని పేరు పెడితే బాగుంటుందేమో. ఆ శీర్షికకు న్యాయం కలగాలంటే ఇక హత్యల సంగతి మానేసి కొత్తవి, విపరీతం అయిన వాటి గురించి రాస్తే బాగుంటుంది. హత్యలు మన జీవన విధానంలో భాగం అయిపోతోంది కాబట్టి అంత విపరీతంగా అనిపించటం లేదు.

చలపాయ్ [విశాఖ]

* జవాబు

అయ్యా చలపాయ్ [విశాఖ]గారూ, మీ ఉత్తరమే నాకీ వారం విపరీతమని పించింది. ఒకవారం విపరీతం శీర్షికలో కేవలం హత్యలూ ఆత్మహత్యలూ మాత్రమే గాక తదితర విపరీతాలు విశేషాలు కూడా వస్తున్నట్టు నాకో అనుమానం. హత్యలు విపరీతాలైన యీరోజుల్లో వాటిని వదిలైమనడం ఏం న్యాయం చెప్పండి. 'హత్య మానవ జీవన విధానంలో భాగం అయిపోతోంది' అన్న మీ ముక్క మాత్రం కొరుకు పడలేదు.

—ఫాలాక్షుడు

సినిమా బాలట్

2—4—71 [ఉగాది] సంచికలో 1970 ఫిలిం బ్యాలట్ ఫలితాలు నిజంగానే వున్నాయి. పాఠకలోకం సరైన నిర్ణయమే తీసుకొన్నారు. విజేతలైన నటీ నటులందరికీ నా అభినందనలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నాను.

వై. కె. మూర్తి [విజయవాడ]

* * *

2.4.71 పత్రికలోని బాలట్ ఫలితాలుచూసి ఈ ఉత్తరం రాయకుండా ఉండలేక పోతున్నాను. బాలట్ ప్రారంభించిన నుండి ఉత్తమ నటునిగా శ్రీ రామారావుగారే ఎన్నిక అవుతూ వచ్చారు. ఐతే ఆయన గత సంవత్సరం నన్ను ఇకనుండి బాలట్‌లో ఉత్తమ నటునిగా ఎన్నుకోవద్దు అన్నారు. తెలియని వారు ఆయనకు వోటు వేస్తే వెయ్యవచ్చు. వారికి వచ్చిన వోట్లు మీరు ప్రచురించడం అన్యాయం. అది మీ తప్పు.

ఎన్. బి. ఉదయర్, [కాకినాడ].

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 30—4—'71
శ్రీ విరోధికృన్నామ సం॥ వైశాఖమాసం శు॥ షష్ఠి
సంపుటము : 64 సంచిక : 34

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1


విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
'పెళ్ళిసంబంధం'లో విజయనిర్మల



రాజధాని కబుర్లు

తెలంగాణా సమస్య పేరిట తారుమారవుతున్న రాజకీయ ప్రముఖుల జాతకాలు

తెలంగాణా సమస్య సంగతేమో కాని రాజకీయ ప్రముఖుల జాతకాలు తారుమారవుతున్నాయి. ఉదాహరణకి తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శి. చొక్కారావు గారి స్థితిని చూడండి. నిన్న మొన్నటి వరకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గారికి, ఆయన మంత్రివర్గ సహచరులకు నోటిలో నాల్కలాగా ఉన్నారు. ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని ఖండించడానికీ, శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిపించ వద్దని ప్రధానమంత్రికీ, కాంగ్రెసు అధ్యక్షునికీ నచ్చచెప్పడానికి— అందరికీ ఆయన కావలసి వచ్చారు. కాని ఈ రోజున చొక్కారావుగారు మనరాష్ట్రంలో ఏకైక 'రాజకీయ అస్పృశ్యుడు.' ఆయన నేరం? తెలంగాణా సమస్యకు పరిష్కారం కావాలి అందుకు ప్రధాని పూనుకోవాలి, ఈ బాధ్యతా నిర్వహణలో అందరూ ఆమెకు సహాయ సహకారాలు చేయాలి. ఇది రాష్ట్ర అధికార కాంగ్రెసు వాదు కత్వం విధానానికి విరుద్ధం. వాళ్ళు తెలంగాణా సమస్య అంటూ ఏదీ లేదన్న తరువాత దానికి పరిష్కారం కావాలి ప్రధానమంత్రి అందుకు పూనుకోవాలని చెప్పడం దుస్సాహసం కాదు? అందుకే చొక్కారావు గారితో ఎవరూ కలవడానికి వీల్లేదు. మాట్లాడడానికి వీల్లేదు.

'మునిగినా తేలినా అందరం కలిసే ...

ఎందుకో కాని కాగితం మీద మాత్రమే ఉనికి కల తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘం సమావేశాన్ని ఏ శంకా లేకుండానే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పాటు చేశారు క్రితం బుధవారం నాడు. తెలంగాణాలో కాంగ్రెసు వ్యవస్థను పునరు జ్జీవింప జేయడం, జిల్లాల్లో అడ్‌హాక్ సంఘాల నేర్పాటు చేయడం, ప్రజా బాహుళ్యంతో సంబంధ, బాంధవ్యాలను పెంపొందించుకోవడం అందుకు నాగార్జునసాగర్ రమ్యమైన వాతావరణంలో కార్య కర్తల క్యాంపు నిర్వహించడం లాంటి నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకున్నామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నరసారెడ్డిగారు పత్రికల వాళ్ళకు చెప్పిన మాట నిజమే. కాని అసలు చర్చంతా తెలంగాణా గూర్చే జరిగింది. పాపం చొక్కారావు గారు ఏకాకై పోయారు. తెలంగాణా మంత్రులు ఒకరు తరువాత ఒకరు ఎక్కడుందయా తెలంగాణా సమస్య? పరిష్కారం. చొక్కారావు ముఖ్యమంత్రి అవుతే, జరుగుతుందా? ఇలా ప్రశ్నల వర్షం కురి పించారు. చొక్కారావు గారిని తెలంగాణా వారు ముద్దుగ చొక్కన్న అంటారు. చొక్కన్న కూడా తక్కువ తినలేదు. అందరినీ పేరు పెట్టి దులిపే శారు. అసలు చొక్కన్న మాటలు తీసే అంత, అందులో చెప్పగొడితే ఇక చెప్పనే అక్కరలేదు.


ఈ సమావేశంలో బ్రహ్మానందరెడ్డిగారు ఒక తాకీదు ఇచ్చారు. రాజకీయ పరిష్కారం పేర పార్టీ నాయకత్వంలో మార్పు కోరినట్లయితే, మీరంతా— తన తెలంగాణా సహచరులు— రాజ కీయంగా మునగాలుగుతామని భ్రమసి పోకుండా, మునిగినా తేలినా అందరం కలిసే జరగాలని ఆయన ఖండితంగా చెప్పేశారు. విశ్వాస పాత్రు లైన సహచరులంతా నిజమే ననుకొని వెంటనే బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంలో విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానించాలని ప్రతిపాదించారు. మరి ఏమైందో కాని ఈ విషయమై ఏ తీర్మానం లేకుండానే సమావేశం ముగిసింది.

తాకీదు అర్థం

రాను రాను తెలంగాణా సమస్య బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా కొనసాగాలా వద్దా అన్న ప్రశ్నగా తయారైంది. రాజకీయమైన (నాయకత్వంలో) మార్పు వస్తే మీరంతా మునిగి గలుగుతామని భ్రమ పడకండని ఆయన అన డంలో అర్థం సుస్పష్టమే కదా. నేను లేక మీకే పదవులుంటాయని పొరబాటున కూడా అనుకోకండని ఆయన తన తెలంగాణా సహచరులకు, ముఖ్యంగా వారిలో ఎవరైనా ఈ అదును చూసుకొని ముఖ్య మంత్రి అవుదామని ఆశలు పెట్టుకున్న వారికి తాకీదు ఇచ్చారన్నమాట. ఆయనకు సన్నిహితంగా ఉన్న వాళ్ళు కూడా ముఖ్యమంత్రి పదవిలో మార్పు వినా మరేమైనా కోరుకోండి — అని తెలంగాణా వారికి చెబుతున్నారు. దీనికి ఒక కారణం లేకపోలేదు. ముఖ్యమంత్రి పదవిని తెలంగాణా వారికి దాఖలు పరిస్తే ప్రత్యేక రాష్ట్ర వాంఛను తెలంగాణా ప్రజాసమితి వదులుకుంటుందో లేదో తెలియదు కాని బ్రహ్మానందరెడ్డిగారు ముందు తొలగిపోవాలని గాఢంగా వాంఛిస్తున్న వారు ప్రత్యేక రాష్ట్ర వాదుల్లో కూడా నలుగురు లేకపోలేదు. దానికి తోడు ఆంధ్రప్రాంతపు కాంగ్రెసు వాదు ల్లోనే కొందరు ఉపముఖ్యమంత్రి జె. వి. నరసింగ రావుగారు ముఖ్యమంత్రి పదవి నలంకరించాలని ఒక ఉద్యమాన్ని లేవదీశారు. ఈ విషయమై ప్రత్యేక రాష్ట్ర వాదుల్లో కొందరు ప్రముఖులతో చర్చలు జరుగుతున్నాయని కూడా తెలుస్తున్నది.

ఎస్. జీ. వోల సమ్మె

పార్టీ రాజకీయాలతో ఇతర వ్యక్తిగతమైన వివాదాలతో క్షణం తీరుబడి లేని మన మంత్రులు పరిపాలన పట్ల ప్రజల ఇబ్బందుల పట్ల శ్రద్ధా **వక్తులు అనవసరంగా చూపలేక పోతున్నారని వ్యక్తి**




కలు వ్రాస్తే, ఈ పత్రికలు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేయవు, ఎపు ఐతే నాటికి ముగ్గురు మించని మధ్యతరగతి మేధావుల భావాలను మాత్రమే అవి ప్రతిబింబిస్తాయని మన నాయకులు ఉవాచిస్తారు. పోనీ అవి అరుకోక పత్రికల పైన విరుచుకుపడ్డారు. కాని ఈ కబుర్లు వ్రాస్తున్న నాటికి ఎన్. జి. వో.ల సమ్మె రాష్ట్రమంతా ప్రారంభమై ఐదు రోజులైంది. కాని ఇంతవరకు మన ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా కూడా లేదు. చేసుకోని ఎన్నాళ్ళు సమ్మె చేస్తారో చూద్దాం అన్నట్లు ఉంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరి. 1959 లో ఒకసారి సమ్మె చేస్తే ఒక్క రోజులో ఆనాటి ప్రభుత్వం, సమ్మెను విఫలం చేసింది. ఆ తరువాత ఒకటి రెండు రోజులకు మించి ప్రభుత్వోద్యోగుల సమ్మె జరగలేదు. దాన్ని ప్రభుత్వం అణచి వేయడమో లేక సమ్మె నాయకులతో చర్చలు జరిపించి ఏదో ఒక రాజీకి వచ్చి సమ్మె కొనసాగకుండా చూడడమో జరిగింది. కాని ఇటీవల, ప్రభుత్వోద్యోగుల సమ్మెలు రోజులు పోయి వారాల తరబడి జరుగుతున్నాయి. అయినా ప్రభుత్వంలో కదలిక కనిపించదు. అంటే పోలీసుల నుపయోగించి సమ్మె నాయకులను బర్తరఫ్ చేసి అరెస్టు చేసి సమ్మెను బద్దలు కొట్టమని కాదు. ప్రజాస్వామ్యంలో అందరికీ తమ న్యాయమైన కోరికల కోసం ఆందోళన చేసుకునే హక్కు ఉంది. ఆ హక్కును గౌరవించాల్సిందే. కాని దమననీతి ఒక్కటే సమ్మెను విరమింప జేయడానికి మార్గం కాదు. కనీసం చర్చలు సంప్రదింపులైనా జరగాలి కదా లేకపోతే ప్రజల గతేం కాను. ప్రభుత్వ కార్యాలయాలు వారం పదిరోజులు మూసి ఉంటే ప్రజలకు, నిత్యం ప్రభుత్వ కార్యాలయాలతో పనులు ఉన్నవారికి ఎంత ఇబ్బంది కలుగుతుందో వేరే చెప్పనక్కర లేదు.

కొత్త వైఖరి

రాష్ట్ర ఉద్యోగులు కోరుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ స్కేళ్ళను ప్రభుత్వం వెంటనే ఇవ్వలేక పోవచ్చును. కాని ధరలను అదుపులో పెట్టలేని ప్రభుత్వం సిబ్బందికి ఇప్పుడు వస్తున్న ఆదాయం విలువ తగ్గకుండా ఉండేందుకు కరువుభత్యాన్ని పెంచడం కనీస బాధ్యత. అలాగే హైదరాబాదు నగరంలో వలె విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్లు లాంటి నగరాల్లో పనులు చేస్తున్న సిబ్బందికి కూడా సిటీ ఎలవెన్సు, ఇంటి అద్దె ఎలవెన్సు ఇవ్వవలసి ఉంటుంది. ఈ రోజుల్లో పెద్ద పంచాయతీ గ్రామాల్లో కూడా నెల జీతాల మీద బ్రతికే మధ్యతరగతి వారికి జీవన వ్యయం భరింపరానిదిగా ఉంది. అలాంటప్పుడు ఉద్యోగులందరికీ, వారు ఎక్కడ పని చేస్తున్నా అదనపు వేతనం రూపంలో సహాయం చేయడం అవసరం. కాని ఎంతటి అత్యవసర పరిస్థితిలో కూడా స్థితప్రజ్ఞుల వలె నిబ్బరంగా ఉలుకూ పలుకూ లేకుండా ఉండడం మన ప్రభుత్వం అలవర్చుకున్న కొత్త వైఖరి.

— వి. నాగేశ్వరరావు

పదిసత్యం? - పదసత్యం!



హేమగాత్రి

శార్వాణి యూనియన్ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తుందన్న వార్త యూనివర్సిటీ అంతా నిముషాలమీద పాకి పోయింది. కేంటీన్‌లో — లీజర్ అవర్స్‌లో — స్టాఫ్ రూమ్‌లలో — ఎక్కడ చూసినా ఇదే విషయం విచిత్రంగా చెప్పుకొంటున్నారు. శార్వాణి గురించి రకరకాల కథలు ప్రచారంలో వచ్చాయి. ఆడామగా సమానమనుకునే విద్యాలయాల్లోకూడా అమ్మాయి ఇటుగా నిలబడుతుందనే సరికి కల ఎంతయినా 'అబల' కదా మరి!)

'మన యూనివర్సిటీకో ఇందిరాగాంధీ'

'అమ్మాయి అందాన్ని చూసి వోట్లేస్తా రనుకుంటుందేమో, పాపం!'

'ఎన్ని కబుర్లు చెప్పినా అమ్మాయి ప్రెసిడెంటయి ఏం చేస్తుందిలే!'

'ఫారిన్ ఛాన్సుకోసమా?—ఫస్టు క్లాసు కోసమా?'

'తగుదునమ్మా అని తయారవడంగాని అమ్మాయి అబ్బాయవుతుందా?'

'అమ్మాయిలు కూడా యిలా రాజకీయాల్లో విచ్చలవిడిగా తిరగడం...'

'విద్యార్థులు, విద్యార్థినులు, ప్రొఫెసర్లు —ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు కామెంట్లు చేస్తున్నారు. శార్వాణి నిలబడుతుందన్న వార్త వినగానే మిగతా రెండు ప్యానల్స్ నాయకులకు చెమట్లు పట్టాయి. తారెత్తి పోయి రాయబారానికని లేడీస్ హాస్టల్ కొచ్చి పడ్డారు. కావలిస్తే సెక్రటరీ పోస్టయినా యిస్తాం గాని మూడో ప్యానల్ పెట్టొద్దని ఎవరి మట్టుకు వాళ్ళు కాళ్ళు పట్టినంత పని చేశారు. అయినా శార్వాణి కించిత్తు కూడా తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు. దాంతో ఆమెకు పరిచయమున్న ప్రాణుల కోసం వేట ప్రారంభించారు. వీలైన వాళ్ళందర్నీ పట్టుకొచ్చి చెప్పించడం మొదలెట్టారు. ఇలాంటి పరిచయస్థుల్లో అప్పలస్వామి ప్యానల్ తాలూకు మనిషయిన శార్వాణి మేనమామగారబ్బాయి మొదలు సుబ్బారాయుడి ప్యానల్‌లోని శార్వాణి క్లాస్‌మేటు రూమ్మేటు బోయ్‌ఫ్రెండ్ వరకు ఉన్నారు. ఈ రికమండేషన్లేమీ శార్వాణి ఖాతరు చెయ్యకపోవడంతో భయపెట్టడానికి ప్రయత్నించారు. ఇంటికి ఉత్తరాలు రాశారు—శార్వాణి రాజకీయాల్లో తలమార్చి చెడిపోతోందని. అర్ధరాత్రి ఆడదాని వెంట కేంపైన్‌కి తిరగగలవని బెదిరించారు. ఊళ్ళోలేని ప్రొఫెసరు ఆమెకు డ్రాప్ అవమని ఉత్తరం రాసినట్లు (ఎవరికో!) పుకారు పుట్టించారు. ఇలా సామదాన భేదదండోపాయాలన్నీ ఉపయోగించినా శార్వాణి మాత్రం పట్టు విడవలేదు. మళ్ళీమళ్ళీ జడిపించి కూడా లాభం లేక ఆమె చేతిలో వోడిపోవడం ఖాయమని నిర్ణయించుకొని అప్పలస్వామి, సుబ్బారాయుడు—ఎవరి ప్యానల్ బలపర్చుకోవడంలో వాళ్ళు నిమగ్నులయ్యారు. శార్వాణి కూడా సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పోస్టులకు అమ్మాయిలను ఎన్నుకొని తన ప్యానల్ ప్రకటించింది. ఇలా ప్రారంభమయింది యుద్ధకాండ.

ప్రత్యర్థులు అప్పలస్వామి, సుబ్బారాయుడు అర్హులైన అభ్యర్థులు కారనే కారణం వల్లనే శార్వాణి పోటీకి దిగింది. వారిద్దరిపట్ల అధికసంఖ్యాకులైన అమ్మాయిల అసంతృప్తిని చూసిన తర్వాత శార్వాణి ఒకరోజు లేడీస్ హాస్టల్లో మీటింగ్ ఏర్పాటుచేసి మెజారిటీ ప్రోత్సాహంతో అభ్యర్థినిగా నిలబడ్డానికి సిద్ధపడింది.

అప్పలస్వామి పూర్వులు బాగా గడించి పోయారట. అదెలా తగలెయ్యాలో తెలియక ఎన్నికల కుపయోగించుకుంటున్నాడని ప్రజాభి ప్రాయం! మందీమార్బలం ఉన్నవాడు. అధికారుల అండకూడా ఉందట. ప్రాఫెసరే అతన్ని ఎన్నికల్లో దింపాడని విద్యార్థులతోబాటు అధ్యాపకులు కూడా చెప్పుకుంటారు. ఈ ధనికవర్గాన్నెదిరించి పోరాడాలని – డబ్బుకి లొంగిపోయి క్లాసు లిస్తున్న ప్రొఫెసర్ల అన్యాయమార్గాల నరికట్టాలని విద్యార్థుల్లో విప్లవజ్వాలను రగిలించే అభ్యర్థి సుబ్బారాయుడు. రామాయణంలో పిడకలవేటలా సుబ్బారాయుడి ఆదర్శాలన్నీ కులం దగ్గిర కుంటుపడ్డాయి. సంఖ్యాబలాన్ని పుంజుకోవడంకోసం కులాభి మానాన్ని లేవ దీశాడు. బయటి విప్లవ శక్తులతో చేతులు కలిపాడు. ఈ రెండు వర్గాల లక్ష్యంమాత్రం ఎదుటివారి నణగ దొక్కి తమ గొప్ప నిరూపించుకోవడమే. మేధావులకు నిలయమని చెప్పుకొనబడే విశ్వ విద్యాలయం రణరంగంగా మారింది. ఈ పదవీవ్యామోహ దురంధరుల్నణగ దొక్కాలని భద్రకాళిలా శార్వాణి నిలబడింది.

ఎన్నికల జాతర ప్రారంభమయింది. వివేకం, విజ్ఞానం మూలబడిన పుస్తకాల్లో తలదాచుకుంటున్నాయి. అనాగరిక దశలోకి దిగజారిపోయిన విద్యార్థులు అరుస్తున్నారు, గెంతుతున్నారు, ముగ్గులేస్తున్నారు, మోళీలు చేస్తున్నారు. కులమత ప్రాంతీయాభి మానాలు విశృంఖల విహారం చేస్తున్నాయి. విద్యార్థుల పతనానికి గోడలు మొహాలు నల్లబడిపోయాయి. చిరునవ్వులు, పలకరింపులు, నమస్కారాలు వర్షంలా మీదబడి జనాన్ని ముంచేస్తున్నాయి. మాకేం వక్తృత్వాలు లేవు 'మ్యుర్రో' అన్నా ఉపన్యాసాలతో లేడీస్ హాస్టల్‌గోడల్ని బద్దలుకొట్టేయడం మానలేదు. ప్రజాసేవకులు, జనంకోసం సర్వం త్యాగం చేసేవాళ్లు ఎక్కువైపోయారు. అందరూ విద్యార్థిలోకాన్నుద్ధరించడానికి బద్ధ కంకణులైనవాళ్లే! మాటలు కోటలు (పోసీ యూనివర్శిటీ బిల్డింగ్స్) దాటుతున్నాయి. వాగ్దానాల వర్షం (అధమం ప్రేమించిన అబ్బాయిచ్చే హామీలా) కురుస్తుంది. కాలేజిలో రకరకాల పబ్లిసిటీ. ఎక్కడ చూసినా జనం...జనం...జనం...

ఏది సత్యం?...

అదో ఉత్సవం! అదో పండుగ, అదో తిరునాళ్ళ! అదో పిచ్చాసుపత్రి!

శార్వాణి కూడా కాదో గొప్పో తిరక్క తప్పడంలేదు. మిగతా అభ్యర్థుల్లా పోష్టర్లు స్కూలు స్థాయినుండి మొదలుపెట్టి ప్రెస్ జాబితాలు వేయించుకోవక పోయినా ఖరీదైనవీ రంగురంగులవీ వేయించకపోయినా మామూలు కరపత్రాలైనా వేయించక తప్పలేదు. అవతలివర్గాలు తమ ప్రయత్నాలు విరమించలేదు. అమ్మాయిల్లో చీలికలు తీసుకొనిరావడానికి బంధువుల్ని, బోయ్ ఫ్రెండ్స్‌ని, చివరకు అధ్యాపకుల్ని యథాశక్తి ఉపయోగిస్తున్నారు. శార్వాణి పానల్ని అణగదొక్కడంకోసం సెక్రటరీ అభ్యర్థిని భయపెట్టి 'బ్రైన్‌వాష్' చేసి అప్పలస్వామి వర్గంవాళ్ళు ఇంటికి పంపించేశారు. సుబ్బారాయుడి వర్గం జాయింట్ సెక్రటరీని రెండ్రోజులపాటు దాచేశారు. అయినా అధైర్య పడకుండా కొత్త సెక్రటరీని పెట్టుకొని శార్వాణి నిలబడింది. అమ్మాయిల్లో మాత్రం అనుకున్నంత ఐకమత్యం కనిపించడం లేదు. కొంతమంది అమ్మాయిలు మోజుపడి అబ్బాయిల పానల్స్‌కి పనిచేస్తున్నారు. (సజాతి ధ్రువాలు వికర్షించుకుంటాయి.) అప్పలస్వామి డిపార్ట్‌మెంటుకి సంబంధించిన అమ్మాయిలు ప్రొఫెసరుమీద భయంతో (మర్యాదగా చెప్పకొంటే 'కాకా' కోసం) ఆ వర్గానికి చేస్తుంటే సుబ్బారాయుడి వర్గానికి వ్యక్తిగతాభిమానంతో (కులం గట్రా ఎట్సెట్రా చాలారకాలిది) కొందరు పనిచేస్తున్నారు. మొత్తంమీద లేడీస్‌హాస్టల్ మూడు చెక్కలయింది. (దయచేసి గురజాడ 'దేశమంటే మనుషులోయ్...' గుర్తుతెచ్చుకోండిక్కడ) అప్పలస్వామివర్గం వాళ్ళు సునీతను 'లేడీస్ రిప్రజెంటేటివ్'గా నియమించారు.

మా రూమ్మేటు కామాక్షిని సుబ్బారాయుడు వర్గంవారు లేడీస్ రిప్రజెంటేటివ్‌గా పెట్టడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలిసింది. (ఎంత దమననీతి!) మొదట్లో మేమంతా శార్వాణికి అభయహస్తం ఇచ్చిన వాళ్ళం కావడంచేత (ప్రస్తుతం భస్మాసుర హస్తం పెట్టడం భావ్యంకాదు గనుక) కామాక్షికి సుబ్బారాయుడంటే ఇష్టమున్నా కొంచెం భయపడింది. కామాక్షికి హాస్టలులో కొంత పలుకుబడి లేకపోలేదు. అందుచేత శార్వాణి సలహాతో కామాక్షిని శార్వాణి పక్షం తరపున అభ్యర్థినిగా నిలబెట్టాలని మేమంతా ప్రయత్నించాం. కాని సుబ్బారాయుడి కెక్కడ కోపం వస్తుందోనని కామాక్షి మాకు నచ్చచెప్పి మా మరో రూమ్మేటు (కంగారు పడకండి — గదికి ముగ్గురుంటే చాల తక్కువని అధికార్ల అంచనా) మోహినిని ఆపదనికి ఒప్పించింది. పోన్లే, కొంతలో కొంత నయమనుకున్నాం.

ఎలక్షను దగ్గిరపడింది. ప్రచారాలు ఉధృతంగా సాగుతున్నాయి. బోయిస్ హాస్టల్‌లో వివాదాలు లేడీస్ హాస్టల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. బయట గూండాలను తీసుకొచ్చి సంఖ్యాబలాన్ని ప్రదర్శిస్తున్నారు. తమ యోగ్యతలవేకరువు పెట్టడంనుంచి వ్యక్తిగత దూషణల వరకు దిగజారారు అభ్యర్థులు. హాస్టల్‌లో ముఠాతత్వాలు ముదురుతున్నాయి. రహస్య వృత్తాంతాలు బహిరంగ మవుతున్నాయి. నిజ స్వరూపాలు బయటపడుతున్నాయి. ఎలక్షన్ పేరుతో కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు (సజాతీయులమాట సరేసరి) సన్నిహితులవుతున్నారు. రకరకాల స్లోగన్స్‌తో, పాటలతో భజన సంఘాలు తయారయ్యాయి. ఎవరూ ఒకనాలుకతో మాట్లాడ్డంలేదు. (అందరూ ఆదిశేషులే!) ఎక్కడ చూసినా కమిట్‌మెంట్లు ... బ్రైన్ వాష్‌లూ... సపోర్ట్‌లూ ... ఇన్ఫ్లుయెన్సులూ ... రిక్వెస్టులూ...థాంక్స్‌లూ...నమస్తేలూ!

ఎలక్షన్ రేపనగా—శార్వాణి విరమించుకొంటుందనే వార్త యూనివర్శిటీ అంతా పాక్కింది. ఇన్నాళ్ళుగా శ్రమపడిన మేమంతా నిర్విణ్ణులమయ్యాం అది విని. తర్వాత శార్వాణి అది కేవలం పుకారని అందరికీ నచ్చజెప్పేసరికి తల ప్రాణం తోకకొచ్చింది. ఎలక్షన్ రోజు ప్రెసిడెన్షియల్ స్పీచను ఎవరెలా ఇస్తారో వినాలని జనం కిటకిటలాడారు. ముఖ్యంగా శార్వాణి ఉపన్యాసం వినాలనే ఉత్సుకత! కాని శార్వాణి ఏం మాట్లాడిందో ఎవరికీ తెలియలేదు! (ఈలలు, కూతలు— అడవి మృగాలగోల!) మాయాద్యూతంలో ఓడిన పాండవవర్గంలా ఆ ప్రదేశంనుండి బయటపడుతున్న మాకు కొందరి సానుభూతి, ఔదార్యం. మరి కొందరు బలంలేని పానలందుకని గేలిచేశారు. అయినా విద్యార్థుల 'స్టామినా'మీద నమ్మకం సడలలేదు మాకు!

...ఎన్నికలు ముగిసాయి. అప్పలస్వామి బ్రహ్మాండమైన మెజారిటీతో నెగ్గాడు!

ఎలక్షను జరిగిన మర్నాడు (వానవెలసిన వాతావరణం) విచిత్రమైన వార్తలు తెలిసాయి. మాతో కలిసి మెలిసి పనిచేసిన చాలామంది అమ్మాయిలు ఇతర పానల్స్‌కి అండర్‌గ్రౌండ్ వర్క్ చేశారట. కొంతమంది అమ్మాయిలు వేరే కారణాలు లేకపోయినా శార్వాణి ఎలాగూ నెగ్గదని ఇతర పానల్స్‌కి వోటు చేశారట. ముఖ్యంగా నా కజిన్ 'బేబి' సుబ్బారాయుడివర్గానికి వోటు వేసిందని తెలిసినపుడు నమ్మలేకపోయాను. కాని కామాక్షికూడా ఆ వర్గానికే పనిచేసిందని బేబి చెప్పినప్పుడు ఏడవలేక నవ్వేసాను.

ఆ రాత్రి మోహిని లేనప్పుడు కామాక్షిని కదిలేశాను.

'కామాక్షీ! మనం ఇన్నాళ్ళుగా రూమ్మేట్సుగా కలిసి, మెలిసి ఉంటున్నాం. సోదరులకంటె సన్నిహితులుగా మెలగుతున్నాం. ఇక ముందుకూడా ఇలాగే వుండాలంటే మనలో మనకు అరమరికలు, మన మధ్య రహస్యాలు ఉండకూడదు. అందుచేత నిన్నో విషయం అడుగుతాను. నిష్కర్షగా నిజం చెప్పేయ్.'


'తప్పకుండా' ఎంత సీరియస్‌గా అన్నానో అంత తేలిగ్గా నవ్వేసింది.

'నువ్వు సుబ్బారాయుడి వర్గానికి పనిచేసావట?'

'అవును. ఎవరభిమానాలు ఎవరు పోనిచ్చుకున్నారు. రిప్రజెంటేటివ్ మోహిని ఎవరికి పనిచేసిందో అడుగు' నేను తెల్లబోయాను.

మరి మాట్లాడలేదు. రాత్రి మోహినిని ఒంటరిగా కలుసుకొని అడిగాను,

'ఎవరేం చెప్పినా నమ్మే పిచ్చి పిల్లవు నువ్వు. ఎవరితోనూ చెప్పనంటే ఒకరహస్యం చెపుతాను. నిన్న రాత్రి పుకారు ఎందుకొచ్చిందను కున్నావ్. ప్రొఫెసరు కబురు పంపించి చివాట్లు పెడితే క్లాసురాదని భయపడి శార్వాణికూడా చివరకు అప్పలస్వామికి తోపాయకారీగా పనిచేసింది......' మోహిని మాట్లాడుతూనే వుంది. నా బుర్ర మాత్రం పనిచెయ్యడం మానేసింది! ●


మర్ఫీ
ట్రాన్సిస్టర్
ప్రతి ఒక దానిలో అందమూ శ్రవణానందమూ
మేళవించ బడినవి
మ్యూజీషియన్
మీడియం వేవ్‌లో 25 మీటర్
బ్యాండ్ స్ప్రెడ్ రు. 125*
మ్యూజిక్ మాస్టర్
2-బ్యాండ్ రు 160*
మీరు ఎన్నుకునేటందుకు
ఎన్నో రకాల ట్రాన్సిస్టర్లు
ఉన్నాయి. ప్రతి ఒక
ట్రాన్సిస్టరు కూడా మీకు
నేత్రానందము
శ్రవణానందము కల్గిస్తుంది.
సుమధురమైన,
సుస్పష్టమైన,
పటిష్టమైన ధ్వని
నిచ్చుటకు ప్రతి
మర్ఫీ మాగ్ని-ట్యూన్డ్
చేయబడింది.
*ధర ఎక్సైజు డ్యూటీ
మాత్రము కలిపి
ఇతర పన్నులన్నీ అదనం.
మిని మాస్టర్
3-బ్యాండ్ రు. 210*
మిని బాయ్ డీలక్స్
3-బ్యాండ్ రు. 175*
మస్తానా
3-బ్యాండ్ రు. 245*
మేరా- ముసాఫిర్
4-బ్యాండ్ డీలక్స్ రు. 328*
మర్ఫీ ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!
NAS-C-45-D

...కె. రామలక్ష్మి...

బి. ఎన్. జకాక్

ప్రతి భారత స్త్రీ భర్త అడుగుజాడల్లో ఉండాలి. మరి మీ వాలకం చూస్తే పూర్తిగా వ్యతిరేకంగా వుంది.

రామరామ! అవేం మాటలండీ— నేను అడుగు జాడలో కాదు అడుగులో అడుగు వేస్తాను!...

శివ. నవరంగ్‌పూరు

మీరు తక్కువ చదువుకుని మంచి రచనలు ఎలా రాస్తున్నారు.

నేను చదువుకోక పోవడమే నా సౌందర్యానికి 'క్షమించాలి' నా విజ్ఞానానికి కారణం!

బి. ఆర్. తాళ్ళేరు. ధర్మలో

మీది లవ్ మేరేజి అని విన్నాను. వివాహానికి పూర్వం వైవాహిక జీవితం గురించి మీరు కన్న కలలన్నీ ఫలించాయా? ఏమైనా తీరని కోర్కెలు అంటూ ఉండిపోయాయా?

నేను వేల విడిచినసాము చేసేరకంకాదు. అందుకే పిచ్చిగా ఊహాలోకాల్లో విహరించే అలవాటులేదు. వివాహం అంటే ఇద్దరు కలిసి బ్రతకడం అని, అలా ఒక వంచకంద రెండు విభిన్న తత్వాలు యిమిడి పోవాలంటే ఇద్దరిలోనూ సర్దుకుపోయేతనం అలవాటు కావాలనీ అర్థంచేసుకునే— పెళ్ళి చేసుకున్నాం. కలలూ ఇద్దరం కలిసే కంటాం కోర్కెలూ ఇద్దరం కలిసే తీర్చుకొంటాం. ఒక జీవితకాలం పూంచి కలా హాదావిడిలేదు.

బి. ఎస్, ఖాకాతో

నాకు ఆప్తమిత్రులుండగా శత్రువుల గురించే ఎక్కువగా ఆలోచనలు వస్తాయి. కారణం ?

స్నేహితులతో బెడద లేదు. శత్రువుకొనే ఒక కంట కనిపెట్టాలి అని మీ అంతరాత్మ గుచ్చి గుచ్చి చెప్తూవుండివుండాలి. అవునా?

పిహెచ్. ఎన్, కొత్తపేట

భర్త యిష్టప్రకారం భార్య నడుచుకోవాలి. కాని భార్య యిష్టప్రకారం భర్త ఎందుకు నడుచుకోడు ?

అలా అని ఎవరు చెప్పారు చిట్టితల్లీ, ప్రతి భర్తా పబ్లిక్‌గా ఒప్పుకోకపోయినా, ప్రయివేటుగా భార్య మాట వింటూనే వుంటాడు.

ఎమ్. వి. ఎన్, గుంటూరు

'చంద్రునిలో మచ్చలాగా ఇంత మంచి పత్రికలో మీ ప్రశ్నావళి శీర్షికేమిటి? మీ ప్రశ్న జవాబులు ఆపేస్తారా ? లేక పత్రిక కొనడం మేము ఆపాలా ? ఏం నిర్ణయించుకొన్నారు ?

తీవ్ర చర్చం తరువాత మీరు పత్రిక కొనడం అసలు విలనడమే మంచిదనిపిస్తుంది నాకే, ఎందుకంటారా? మీరు కొనడం మానేస్తే పత్రికకి అలవాటు పడ్డ మీ స్నేహితులంతా విడి కాపీలు కొనుక్కుంటారు. మీ ఒక్క పత్రిక తగ్గినా పది పదిహేను పత్రికలు పెరుగుతాయి! ఎలా వుంది. ఐడియా?... ఖాం చెడ్డా పరమేనా దక్కాలి కదా. దానికిదొక్కటే మార్గం.

వి. ఎస్. కె, చిత్తూరు

ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే అన్నాడు భగవానుడు. ఇప్పుడున్న మితిమీరిన అధర్మాన్ని నిర్మూలించడానికి ఎప్పుడవతారం ఎత్తుతాడో మీకేమైనా తెలుసా?

అయ్యోరామా, ఇప్పుడే మనకు ప్రశ్నిస్తున్న ఎవరంటారు?!

డి. శ్రీ, కాకినాడ

'ఏమండోయ్ అత్తగారూ కానీ కట్నం పుచ్చుకోకుండా పెళ్లిచేసుకొని ఈ సమాజానికి నేను కూడా ఆదర్శముగా నిలబడాలని వుంది. బాగా ఆలోచించుకొండి. నాలాంటి అభ్యుదయ భావాలు కల అల్లుడు మీకు దొరక్కపోవచ్చు.

నిజమే. కాని మీ కార్డు వెనుక పెంయింటింగు చూసి.... చూసి చూసి నా కూతురికి పిచ్చిలా చేసుకోనా అని బాధగా వుందోయ్ అల్లుడూ. కట్నం పుచ్చుకోక పోవడమొక్కటె అభ్యుదయ భావాలు వాడికి చాలనిపిస్తే పెళ్ళి అనగానే కట్నమే జ్ఞాపకం వచ్చి పుచ్చుకోననేవాడూ వో అభ్యుదయ భావాల వాడేనా అని నిలదీస్తుంది నా కూతురు... మువ్వు నెగ్గుకు రాలేవు.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

రాగబంధాలను పెంచుకోవడం అంత బుద్ధి తక్కువ పని వేరొకటి వుండదు. వీటివల్ల కడుపుకోతే కాని కంటికి కునుకు కూడా వుండదు...

అంచేత అనేకబంధాలూ లేకుండా బ్రతకడం ఎలాగండీ?

రాజా నరేంద్ర, మద్రాసు

పొద్దస్తమానూ తెలుగుతనం గురించీ భారతీయత గురించీ మీ రచనల్లో ఒలికించే మీరు మోడరన్‌గా వెస్టరన్ స్టయిల్‌తో ఉంటారెందుకు?

మీరసలు నన్ను చూశారా అని. తెలుగుతనం ఏమిటి నా ముఖం ముద్దపప్పు వండడం రాదు. ఆవకాయి అసలే పెట్ట లేవు అంటారు మా వాళ్ళు. ఇక భారతీయత జొప్పించి ప్రాచీనమూ అతి ప్రాచీనమూ మన సంస్కృతి అంటూ ఎక్కడా వెనాళం కట్టిన జ్ఞాపకం కూడా లేదు నాకు? ఇకపోతే వెస్టరన్ స్టయిల్ అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి?... అందరమ్మాయిల్లాగా చిటికన వేలు వెడల్పునకాటుక దిద్దనా? ముంగురులు కత్తిరించి కత్తిరించి రింగులుగా చుట్టనా ? చెవులకి దుద్దులేగాని గాజా సైజు రింగులు పెట్టనా? పక్కలి వారికి తగిలేలా దొంగజడల్ని ఊపుతూ నడవనా ? సెట్‌లో తారలు సహితం వేయనంత మేకప్‌వేయక... పొదరే వాడనా ? నేత ఎట్టు ధీరలేగాని దేవతా వస్త్రాలు కట్టననా?... ఏ విధంగా నేను పాశ్చాత్య పోకడలు పోతున్నానని మీరు భావిస్తున్నారు రాజా నరేంద్రప్రభూ!! నాకు ఆశ్చర్యంగా వుంది!

టి. జి. ఆర్, హైద్రాబాదు

భార్యాభర్తల సంసారం సుఖాంతం చేయాలంటే ఏం చేయాలి?

ఒకరకొకరు అండేగాని పోటీ కాదని గ్రహించుకుని సంసారం సాగిస్తే అదే సుఖాంతం అవుతుంది.

వి. ఏ. కె, రాయగడ

మీరు ఎప్పుడైనా మీ నిజజీవితంలో కొళాయి తగవుల్లో పాల్గొన్నారా?

సరిపోయింది. ఏం ప్రశ్నండీ ఇది! మా పింతల్లి ఒకత్తె ఉండేదట— కొళాయి దగ్గర అమ్మలక్కలందరితో ముష్టి యుద్ధం చేసేదట—అంతా తన భర్తనే చూస్తున్నారని! మా పక్కింటి, బెంగాలీ ఆవిడ నేన్నీళ్ళు పట్టుకు వెళ్లగానే గంగోదకం జల్లిగాని తను నీళ్లు పట్టుకునేది కాదు—నేనంత అనాచారపరురాలనని! ఇలాంటివేం లేకపోతే దైనందిన జీవితం బోరు కొట్టేస్తుంది. ఏమంటారు?!!

ఎ. బి. హెచ్, చిత్తూరు

నేను వేరే కులం అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయిని పెండ్లి చేసుకోని పక్షంలో నా జీవితం శూన్యం అయిపోతుందనే బాధ ఒకప్రక్క. వర్ణాంతర వివాహం చేసుకొంటే బంధువర్గం స్నేహితులు నేను తప్పుచేసినట్టు వేలెత్తి చూపుతారేమోనన్న భయం వేధిస్తోంది?

ఆ పొదుపూ, మరీ విద్యార్థం, మీ సంపాదన ఉండి డబ్బు కోసం ఎవరి మీదా ఆధారపడవలసిన అవసరం లేకుంటే అబ్బాయిలు హాయిగా యిష్టమైన అమ్మాయిని చేసుకోవచ్చు. అంతేకాదు. చుట్టాలూ, స్నేహితులూ కూడా డబ్బున్నవాడిని తప్పకుండా కాదనిస్తారు!! ●



తాతయ్యచేతికర్ర

రావూరు వెంకట సత్యనారాయణరావు

మాధవయ్య వున్న మాగాణి అంతా అమ్మి కొడుకు సుబ్బారావును లాయరు చేశాడు. చదువులో వుండగానే పెళ్ళి అవడం వల్ల సుబ్బారావు కొడుకు పుట్టిన సంవత్సరమే బస్తీలో బల్ల కట్టాడు. మాధవయ్య ఆ బల్లవంక చూచి ఆనందాశ్రువులు రాల్చాడు. అరుగుమీద కూర్చుని కొడుకుని ఆశీర్వదిస్తూ వుండేవాడు. వీధిలో ఎవరు మంచిదుస్తులు వేసుకు వస్తున్నా కొడుకు కోసం వస్తున్న పెద్దతరహా పార్టీలను కొనేవాడు.

అరుమాసాల దాకా సుబ్బారావు ప్రాక్టీసులో యింటిఅద్దెకు రావడమే కష్టమైంది. గుమాస్తా జీతం చేతిదేయిచ్చుకోవలసి వచ్చేది. మాధవయ్యభార్య సుందరమ్మకు పుట్టింటివారు పసుపు కుంకుమ క్రింద యిచ్చిన ఆస్తి అయిదెకరాలుంది. దాంట్లో వచ్చే పంట ఒక్కటే ఆధారమైంది. అయినా కడుపు పండింది గదా అని గంపెడాశతో సంబరాలు పడుతూ వుండేవాడు మాధవయ్య.

కొడుకు క్రొత్త లాయరవడం వల్ల పార్టీలు ఎక్కడంలేదు 'చేపలకు క్రొత్తనీరు కావాలి—పార్టీలకు పాతప్లీడర్లు కావాలి' అనుకొన్నాడు మాధవయ్య. కొంచెం పాతపడితే కొడుకు సంపాదనకేం ఫర్వాలేదనుకొన్నాడు. తెల్లవారుజామున లేచి రోజూ కొడుకు కట్టేసి లాయరుబోర్డు ఉత్తరీయంతో తుడిచేవాడు. సూర్యకిరణాలు పడగానే బల్ల మిలమిల లాడేది. ఇంత కొత్తగా కనిపిస్తే పార్టీలు రారేమో ననుకొనేవాడు. కొన్నాళ్ళు తుడవకుండా వుందామనుకొనేవాడు. కాని ఏరోజుకారోజే మరిచిపోయి దాన్ని తుడిచేవాడు. 'పదిహేను ఎకరాల మాగాణితో సంపాదించిన బల్లఅది. కొంచెం పాతపడితే నూటయాభై ఎకరాల మాగాణి వస్తుందా బల్లనుంచి. ఇది మాపాలిటి కామధేనువు' అని పొంగిపోయేవాడు.

ఎలాగైనా కొంచెం సంపాదనలో పడాలని సుబ్బారావు ఎంతో ప్రయత్నించాడు. కేసులు బాగా చదివేవాడు నిలున్నంతవరకు వాదించేవాడు. కాని ఫలితం దక్కడం తక్కువగా వుండేది. అందువల్ల లోలోపల ఎంతో చింతపడుతూ వుండేవాడు.

రెండు సంవత్సరాలు గడిచినాయి. రాబడిలో మార్పులేదు. అందరూ సుబ్బారావులో నేర్పు తక్కువ అన్నారు. అతని పక్షాన కోర్టుతీర్పు రావడం కష్టమనుకొన్నారు. సుబ్బారావుకి మార్గం తోచలేదు. మాధవయ్యకు మనస్సు సరిగాలేదు. ఇద్దరూ ఇంచుమించుగా మౌనంగానే వుండిపోయేవారు.

ఒకనాడు అత్తవారి ఊరిలో మంచి కేసున్నదని మామగారు కబురు పంపారు. సుబ్బారావుకు అనుమానంగానే వుంది మనస్సులో. అయినా వెళ్ళాడు. కేసు బాగా చదివాడు. గెలుస్తాననే ధైర్యం వచ్చింది. ప్రతివాయిదాకు పార్టీలు ఆ ఊరునుంచి కారు పంపేవారు. ఒక్కొక్కప్పుడు భార్య పద్మను కుమారుడు చిరంజీవినీకూడా తీసుకొని వెడుతూ వుండేవాడు.

కేసు తీర్పు రోజు వచ్చింది. రాత్రికే తిరిగి వస్తానని సుబ్బారావు వెళ్ళాడు. కేసు నెగ్గింది. అతని ఆనందానికి అంతు లేదు. పార్టీలు అయిదువందలు ఫీజు తెచ్చి

తాతయ్యా చేతికర్ర

యిచ్చారు. మాధవగారికి అభినందనలు అందించి బయలుదేరాడు. దిగ్విజయవార్త యింటిదగ్గిర చెప్పాలనే తొందర ఎక్కువైంది మనస్సులో. రాత్రికి తన ఊరుతిరిగి వెళ్ళాలనే భావంతో డ్రైవర్‌కారు అతి వేగంగా తోలుతున్నాడు. ఆ విసురు సుబ్బారావు మనస్సుకెంతో హాయి అనిపించింది. జేబులో డబ్బు పలకరించి నవ్విస్తోంది. ఊరు పదిమైళ్ళ దూరంలో వుండగా కారు ప్రమాదానికి గురి అయింది. సుబ్బారావు జీవితం హఠాత్తుగా పరిసమాప్తమైంది. జేబులోవున్న సొమ్ము అంత్యక్రియలకు వెతుక్కోకుండా సరిపోయింది. ఇంట్లో జీవితాలవలెనే వాకిట్లో బల్లకూడా విషాదఛాయలు పులుముకొంది.

మాధవయ్య మళ్ళీ స్వగ్రామానికి చేరాడు. బిడ్డలు లేని ఇంట్లోనే, రోజా గడవని ఆ కుటుంబం తల దాచుకొంది. మాధవయ్య కొడుకుపేరుతోవున్న బల్ల మాత్రం జాగ్రత్తగా తెచ్చుకొన్నాడు. పూజా మందిరానికి ప్రక్కగా పెట్టుకొన్నాడు. మనుమడు చిరంజీవిని చూస్తే అతనికి దుఃఖం ముంచుకువచ్చేది. కాని అతని భవిష్యత్ తలచడంతోనే కంటి జలమంతా ఆలోతు గుంటల్లో ఇంకిపోయేది.

రాత్రిళ్ళు అపచారం చేసినవాడిలాగా ఆక్రోశించేవాడా వృద్ధుడు. చిరంజీవి ప్రక్కమీదనుంచి కొంచెం కదిలితే కిక్కురుమనకుండా వూరుకొనేవాడు. ఎవరిగతి ఎలా వున్నా సూర్యుడు తన క్రమం ప్రకారం ఉదయించక తప్పదుగదా! మాధవయ్యా అద్దంలో ప్రతిబింబం నీడ వంక చూచేవాడు, కోడలి నుదుటి కుంకం జ్ఞాపకం వచ్చేది. ఆ కుక్కిమంచంమీద మళ్ళీ కూలిపోయేవాడు. చిరంజీవి 'తాతా! తాతా!' అని చెయ్యి పుచ్చుకొని లేపినప్పుడు లేచేవాడు. అతనితో కబుర్లుచెప్పేవాడు.

ఇద్దరూ పాలు త్రాగేవారు. తాత కొంచెంసేపు పాఠం చెప్పేవాడు. సుందరమ్మ కోడల్ని వదలకుండా తిరుగుతూ వుండేది. తన కళ్ళల్లో ఊటలు తుడిచివేసుకొని కోడలి కళ్ళు కొంగుతో తుడుస్తూ కూర్చునేది. పద్మ గాపురమన్నప్పుడు ఆమె పిచ్చిదైపోయేది. కన్నకడుపు సన్నసన్నగా కత్తిరించినట్లయ్యేది. అప్పుడప్పుడు పద్మను పుట్టింటివారు వచ్చి తీసుకువెడుతూ వుండేవారు. చిరంజీవిమాత్రం తాతనువదిలి రానవేవాడు. పద్మ బండిఎక్కి కొంతదూరం వెళ్ళేదాకా తాతను చుట్టుకుపోయేవాడు. తాత అతణ్ణి అక్కున చేర్చుకొని అశ్రువులు రాల్చేవాడు.


సుందరమ్మ పేరవున్న మాగాణితోనే కుటుంబ కాలక్షేపం. ఒకటి వుంటే ఒకటి లేకుండా నడుస్తోంది సంసారం. 'కల్ప వృక్షాన్ని కాలపురుషుడు మొదలంటా పెకలించివేశాడు. తుంగముక్క నీడన, తల దాచుకోవలసి వచ్చింది' అని బాధపడేవాడు మాధవయ్య. మనస్సులో ఎంత బాధవున్నా మనుమణ్ణి తలుచుకొని మొలక నవ్వులు కల్పించుకొనేవాడు. ఒకప్పుడు జీవితాలు అలాగే సాగుతూ వుంటాయి—అగ్ని పర్వతం మీద మల్లెపొద పూసినట్టు! కాళరాత్రిలో మిణుగురులు షికారు చేసినట్టు, చిరుత పులి నిదురించే గుహాప్రైన రావిలేక ముక్కు నీరెండలో మెరసినట్లు—

చిరంజీవి పదునాలుగేండ్లవాడయ్యాడు. ఊళ్ళోవున్న మిడిల్ స్కూలులో చదువుతున్నాడు; రోజూ బడికివెడుతూ దేవుడికి దణ్ణం పెట్టుకుంటూవుండేవాడు. ఆ సమయంలో తాత దగ్గిరవుండి సుబ్బారావుపేరిట వున్న లాయరుబల్ల చూపించి— 'నాన్న పేరున్న చోట నీ పేరు ఎప్పుడు వ్రాయిస్తావో! అప్పటిదాకా ఈ తాత ఉండక పోవచ్చు. అయినా నా అంతరాత్మ ఈ బల్ల అందుల్లో పరిభ్రమిస్తూనే వుంటుంది బాబూ' అనేవాడు. 'తాతయ్యా! నువ్వు వుంటావు ... తప్పకుండా వుంటావు' అనేవాడు మనుమడు. తాత నవ్వి 'నేను చిరంజీవినా నాయనా?' అనేవాడు. 'అవును తాతయ్యా చిరంజీవివే! మన ఇద్దరి పేరూ ఒకటే... మనుమడు పేరు తాత పెట్టుకోవాలి' అని నవ్వుతూ బడికి వెళ్ళేవాడు చిరంజీవి.

ఆరోజు ఆదివారం. చిరంజీవి యింట్లో కూర్చుని చాలాసేపు చదువుకొన్నాడు. కాసేపు ఆడుకొందామనిపించింది. బయటికి వెళ్ళాడు. వెడుతూ వెడుతూ తలుపుమూలవున్న తాతయ్య చేతికర్ర తీసుకు వెళ్ళాడు— కేవలం ఆట కోసం. కొంచెం సేపు ఆడాడు. ఎలా విరిగిందో ఆ కర్ర సగానికి విరిగింది. చిరంజీవి ఖిన్నుడయ్యాడు. తాత ఏమంటాడోనని భయం వేసింది. కాని చెప్పక తప్పదు. అబద్ధం అతడెప్పుడూ ఆడలేదు. తనను ఎంతో ప్రేమగా చూచుకొనే తాత వద్ద అబద్ధం మాడటం తగనిపని అనుకొన్నాడు.

మాధవయ్య అప్పుడే నిద్రలేచి—మంచం క్రింద వున్న మరచెంబులో నీళ్ళు గ్లాసులో పోసుకొంటున్నాడు త్రాగడానికి. చిరంజీవి విరిగిన కర్రముక్కలు చూపించాడు. మాధవయ్య 'ఆ' అని కేక పెట్టాడు. గ్లాసు క్రిందపడి చప్పుడైంది. సుందరమ్మా, పద్మా, పరుగెత్తుకు వచ్చారు.

'నా చేతికర్ర విరగ్గొట్టాడు దుర్మార్గుడు...అసలు చేతికర్రను ఆ భగవంతుడు విరగగొట్టాడు. బ్రతుక్కి ఊతగా వుంటాం దని ఆశపడిన చేతికర్ర అది. కూలిపోతున్న







Pond's
Dreamflower talc
Dreamflower talc

శరీరానికి కొంచెం ఊతగా వున్న ఈ కర్రని పీనుగు విరగ్గొట్టాడు' అని అరిచాడు.

సుందరమ్మ ఏదో చెప్పబోయింది. మాధవయ్య మండి పడ్డాడు. పద్మ కొడుకు వంక కోపంగా చూసింది. చిరంజీవి తల ఎత్తలేదు. 'ఎందుకా వినయం? ఫో అవ తలకి! అసలా కర్రతో నీకేం పని వచ్చింది? నే బ్రతకడం నీకిష్టం లేదా! ఈ కర్రను ఆధారం చేసుకుని ఈ కుంటి జీవితాన్ని ఎలాగో గెంటు తున్నాను. దాన్ని రెండుచేశావు' అని కళ్ళ నీళ్ళు ఉత్తరీయంతో తుడుచుకొన్నాడు మాధవయ్య. మళ్ళీ మనుమడి వంక చూశాడు—'అభినయించాలు! అవతలికి నడు. తాతంటే నీకు లక్ష్యంలేదు. మనుమడి మీద మమకారం నదికి అవతల వొడ్డున చెట్టునవున్న పళ్ళు ఇవతల వొడ్డునుంచి కోసుకోవడానికి చేతులు జాచడంవంటిది! నదిమీద వంతెన పడిపోయింది. ఈభగ్న హృదయాన్ని బల్లకట్టు చేసుకొందామను కొన్నాను. ఇది ఏం చేరుతుందా వొడ్డుకి! నా చేతికర్ర...పాతికేళ్ళనుంచీవున్న చేతికర్ర... నడు...ఎధు...అవతలకు నడు' అని తాత అరి చాడు.

చిరంజీవి మెల్లగా లోపలికి వెళ్ళి పోయాడు— తల్లి అతనివెంట వెళ్ళింది. సుందరమ్మ శూన్య దృక్కులతో అక్కడే నిలబడింది. విరిగిపోయిన కర్రముక్కలు— తెగిపోయిన ఆశా శకలాల్లాగా అక్కడ పడి వున్నాయి.

ఆ తర్వాత చాలా సేపటికి ఎప్పుడో తాగాలనుకొన్న మంచినీళ్ళు త్రాగి మంచం మీద నుంచి లేచాడు మాధవయ్య. చెప్పులు తొడుక్కొని మాగాణివైపు నడిచి వెళ్ళాడు. సాయంత్రం ఫలహారానికి రొట్టె ముక్క కాల్చి తెచ్చిన సుందరమ్మ సావిట్లో భర్త కనిపించక పోవడంవల్ల పళ్ళెం మీద మూత పెట్టి, వాకిట్లోకి వెళ్ళి చూచింది. కనపడ లేదు. తలుపుచాటున పాదరక్షలున్నయేమో అని చూచింది. లేవు. 'బయటికివెళ్ళారన్నే వుంది. ఫలహారమన్నా చెయ్యలేదు. ఎప్పుడూ రానికోసం వచ్చిందివ్వాళ. ఇల్లాలినిగా వలామణి అవుతున్నానన్నమాటేగాని, కోపం వస్తే శాంతింప చెయ్యడం చేతకాని మనిషిని' అనుకొంది. లోపలికివెళ్ళి చిరంజీవి ఏడీ? అని కోడల్ని అడిగింది, గేదెకోసం

తాతయ్య చేతికర్ర

చిట్టులో తెలగపిండి ముక్కలుకొట్టిపోస్తున్న పద్మ 'ఎలాగో వెళ్ళాడు. నాతో చెప్పలేదు' అంది.

మునిమాపు వేళయింది. పొలంనుంచి రైతులందరూ ఇళ్ళకు వస్తూన్నారు. కర్ర లేకపోవడంవల్ల ఖాళీగావున్న కుడిచేతిని ఎడమ భుజంమీద వేసుకొని యింటికి వచ్చాడు మాధవయ్య. కాళ్ళు కడుక్కొని వాకిట్లో బల్లమీద కూర్చున్నాడు. సుందరమ్మ రొట్టెముక్కా, మంచినీళ్ళా తెచ్చి దగ్గిర పెట్టింది. 'చిరంజీవి ఏడీ?' అన్నాడు మాధవయ్య.

'ఎక్కడికో వెళ్ళాడు'

'ఎంతసేపైంది?'

'చాలాసేపైంది?'

'రొట్టెముక్క తిన్నాడా?'

'లేదు. చెయ్యకముందే వెళ్ళాడు'

'వాళ్ళ అమ్మతో చెప్పాడేమో అడుగు'

'అడిగా! తెలియదంది'

'మరి ఎక్కడికి వెళ్ళాడే! నే కోప్పడ్డానని మనస్సు బాధపెట్టుకొన్నాడేమో! తాతకు రాతగని రౌద్రం వచ్చిందివ్వాళ. తండ్రిలేని పిల్లాడు...వాణ్ణి ఏమీ అనకూడదని ఎన్ని సార్లో అనుకొంటాను...ఎన్నిసార్లో పెట్టు కొంటాను. కర్ర విరిగిందన్న కోపంతో 'దూరంగా ఫో' అన్నాను. వాడికి రోషం వచ్చిందేమో! ఛీ—ఎంత తప్పుచేశాను? ఎక్క డున్నాడో, వెళ్ళి బ్రతిమాలుకొంటాను' అని లేచి చెప్పులు తొడుక్కొన్నాడు మాధవయ్య.

'ఎక్కడో ఆడుకొంటూ వుంటాడు. రొట్టె కాస్త నోట్లో వేసుకోండి...మళ్ళీ ఎక్కడ తిరుగుతారు' అంది ధైర్యంచేసి సుందరమ్మ.

'రొట్టెముక్క వాడు కనపడందే నోటి కెట్లా ఎక్కుతుందే! పాపిష్టిరోజు...ముసలి వాళ్ళు జీవించకూడదు. మతితప్పి ప్రవ ర్తిస్తూ వుంటారు. బాధల్ని మనసులో దాచుకొనే శక్తిలేక కక్కేస్తూ వుంటారు. అవి ఎవరు సహిస్తారు? ఎవరు గ్రహి స్తారు?' అంటూ బైటికి వెళ్ళిపోయాడు.

మామూలుగా చిరంజీవివెళ్ళే చోట్లన్ని టికీ వెళ్ళాడు. అతని స్నేహితులందర్నీ అడిగాడు, జాడ తెలియలేదు. దుఃఖం ముంచుకు వస్తోంది. కళ్ళు వదేస తే తుడుచుకొంటున్నాడు. ఉత్తరీయం చివర ఉండలాగా చేసి నోట్లో పెట్టుకొన్నాడు. కనిపించిన వాళ్ళనల్లా మనుమని విషయం అడుగుతున్నాడు. వాళ్ళు కనిపించలేదంటే గావురుమంటున్నాడు. వాణ్ణి కోప్పడి నందుకు కుమిలిపోతున్నాడు. మధ్య మధ్య కొడుకు జ్ఞాపకం వచ్చి మరింత రోదిస్తున్నాడు.

ఊరంతా తిరిగిన తర్వాత ఒకవేళ యింటికి వచ్చాడేమోనన్న ఆశతో ఒక కుర్రవాణ్ణి పంపాడు. తిరిగివచ్చి రాలేదని చెప్పాడు. నీధి మధ్యగా చతికిలపడిపోయాడు మాధవయ్య. ఒక ముసలిరైతువచ్చి లేవ దీశాడు. 'కాలువవైపు ఆడుకోవడానికి వెళ్ళాడేమో! విచారపడకండి! వస్తాడు' అని ఓదార్చాడు. కాలవ అనగానే మాధవయ్య కాళ్ళీడ్చుకొంటూ అటువైపు నడిచాడు.

సందె చీకటి ఆవరించింది. ఇరువైపులా వున్న చెట్ల నీడలమధ్య కాలువ వడిగా ప్రవహిస్తోంది. మాధవయ్య 'బాబూ! బాబూ!' అని కేకలుపెట్టాడు. ఎవరూ పలకలేదు. వెళ్ళినేరేడుచెట్టు నీడను కూర్చున్నాడు. ఒక్కపెట్టున దుఃఖం పొంగివచ్చింది. నా చిరంజీవి చిరంజీవిగా వర్ధిల్లాలనుకున్నాడు. తలవంచుకొని దైవాన్ని ప్రార్థిస్తున్నాడు.

ఇంతలో నీళ్ళల్లో ఎవరో దూకిన చప్పుడైంది. మాధవయ్య పెద్ద కేకపెట్టి లేచాడు. పరుగు పరుగునవెళ్ళి నీళ్ళలో దూకాడు. 'బాబూ'అనే కేక వినిపిస్తోంది బయటకు. ఇంతలో కాలువగట్టు వెంట వస్తున్న చిరంజీకి ఆకేకలు వినిపించాయి. 'తాతయ్యా! తాతయ్యా' అని వొడ్డునుంచి అరుస్తున్నాడు. దగ్గిరగావున్న ఊరునుంచి వస్తున్న జలతారు గిన్నెలవర్తకుడు అక్క డికి వచ్చాడు. 'మా తాతయ్య! కాలవలో ఉరికాడు' అన్నాడు చిరంజీవి.

ఆ వర్తకుడు కావడి దింపి గభాలుని కాలువలోకి ఉరికాడు. విసురుగావెళ్ళి తాతను పట్టుకొన్నాడు. తాత ఒక కుర్రవాణ్ణి పట్టు కొన్నాడు. వర్తకుడు ఇద్దర్నీ వొడ్డుకు లాక్కువచ్చాడు. చిరంజీవి 'తాతయ్యా! ఇదేమిటి?' అని దుఃఖిస్తున్నాడు చిరంజీవి. తను రక్షించి తీసుకువచ్చిన కుర్రవాణ్ణి తాత ఆనవాలు పట్టలేదు. మనుమడే అను

కొన్నాడు. కళ్ళు తెరిచాక తాత 'నాకొడుకా! బాబూ! నామీద కోపంతో కాలువలో ఉరికావా? నన్ను క్షమించు బాబూ' అంటు న్నాడు. చిరంజీవి 'నేను ఉరకలేదు తాతయ్యా ఈ అబ్బాయి ఎవరో' అన్నాడు. వ్యాపార స్థుడు కావడిలో వున్న అగ్గిపెట్టె తీసి వెలి గించాడు. ఆ వెలుతురులో చిరంజీవి ఆ కుర్రవాణ్ణి గుర్తు పట్టాడు. అతడు రామ నాథంగారి అబ్బాయి...కుమార్!...

కొంచెం సేపటికి కుమార్ కళ్ళు తెరి చాడు. తాతా మనుమడూ ఐలకారు వ్యాపా రస్థునికి కృతజ్ఞత తెలిపారు.

'తడిబట్టలతో ఏం వెడతావు? ఊళ్ళోకి తెమ్మన్నాడు.' 'ఫర్వాలేదు. మా ఊరు దగ్గరే—మీరు యింటికి వెళ్ళండి బాబూ'—

అని అతడు బయలుదేరాడు. కుమార్‌ను తీసుకొని మాధవయ్యా, చిరంజీవి బయలు దేరారు. కుమార్ రానని కొంతసేపు గొడవ చేశాడు. ఇంతలో ఇద్దరు రైతులు వచ్చారు. కుమార్ సంగతి విని అతణ్ణి వెంటపెట్టుకొని ఊళ్ళోకి బయలుదేరారు.

మాధవయ్య అప్పుడు మనుమణ్ణి అడి గాడు— 'మధ్యాహ్నం నుంచి ఎక్కడికి వెళ్ళావు బాబూ' అని చిరంజీవి అక్కడ వున్న చేతికర్ర తీసి 'నీకోసం ఇది తెద్దా మని పట్నం వెళ్ళాను. రావడం ఆలస్య మైంది' అన్నాడు.

'చేతికర్ర కోసం వెళ్ళావా! చెప్పకుండా వెళ్ళావేం?' అని మనుమణ్ణి కౌగిలించు కొన్నాడు తాత ఆ తడి వంటితోనే.

* * *

ప్రొద్దుపోయిన తర్వాత మాధవయ్యను అభినందించడానికి వచ్చాడు రామనాథం. తమ వంశం నిలబెట్టినందుకు ఎన్నివిధాలో క్షమించాడు. కుమార్ సెప్టెంబరు పరీక్ష తప్పినందుకు తను కేకలు వేశానని — అందువల్ల అతడు వెళ్ళి చెప్పకుండా కాలు వలో పడ్డాడని రామనాథం చెప్పాడు.

చిరంజీవి రామనాథంగారిని గేటుదాకా పంపించి 'మా తాతయ్యగారి చేతికర్ర కోసం చెప్పకుండా బస్తీకి వెళ్ళాను. నాలుగు మైళ్ళేగదా నడుగెత్తుకు వద్దామనుకొన్నాను. ఆదివారం మాట మరచి పోయాను. బజారు మూసి వుంది. ఒకచోట ఎలాగో కర్ర సంపాదించాను. అందువల్ల రావడం ఆలస్య మైంది' అన్నాడు.

'[illegible] గా [illegible] అన్నాడు రామనాథం. ఈ వేళ మరువలేను' అన్నాడు రామనాథం.

'రేపుదయం మా తాతయ్యను కుర్చీలో కూర్చో పెట్టి చేతి కర్ర చేతికిచ్చి దణ్ణం పెడతాను. నీకున్నా కొనుక్కొమ్మని అప్పుడప్పుడూ తాతయ్య యిచ్చిన డబ్బులు దాచాను. అవి ఇందుకు ఉపయోగపడ్డాయి. అంతకంటె నా దగ్గర...' అని అతడు ఆపివేశాడు.

'చిరంజీవి! చేతికర్ర బహూకరణ రేపు సాయంత్రందాకా ఆపు... నేనూ, కుమార్ కూడా వస్తాం' అని చెప్పి రామనాథం వెళ్ళిపోయాడు.

అనుకొన్న ప్రకారం మర్నాడు సాయం త్రం తాతయ్యను కుర్చీలో కూర్చోబెట్టి [illegible] 'సేవ చేస్తాను' అని చిరంజీవి నమస్కరించ బోతు. రామనాథం చేతిలో వున్న [illegible] పొట్లాం విప్పి జాక్కెటు [illegible] తీసి కుమార్‌చేత మాధవయ్య [illegible] 'మీ కిది చిన్న సన్మానం. మా వంశాన్ని నిలబెట్టిన మహనీయులు మీరు' అని పాదా లకు నమస్కరించాడు.

తాత సంతోషంతో [illegible] ఆ ఇద్దరు పిల్లల్ని దగ్గరకు తీసుకొని— 'కష్టాలు జయించి, భారతీయ ఆత్మ గర్వంతో జీవించండి! మీరు [illegible] నారు జాతికి [illegible]. భగవంతుడు మిమ్మల్ని కాపాడుతాడు' అని దీవించాడు. ఆయన కన్నీటి ముత్యాలు వాళ్ళ తలలపై సేసలుగా కురిశాయి.



బెర్క్‌షైర్‌లో మాజిస్ట్రేట్‌గా నియమితురాలైన మొట్టమొదటి భారతీయ మహిళ శ్రీమతి శ్రీలాఫ్లాథర్. ఈమె లండన్‌లో కౌన్సిలర్‌గా అయ్యారు. ఈమె భర్త శ్రీ గే ఫ్లాథర్ కూడా బారిష్టరే. వీరికి యిద్దరు పిల్లలు ఉన్నారు. [బ్రి. స. ?]

వారఫలం

30-4-1971 శుక్రవారం మొదలు 6-5-1971 గురువారం వరకు

మేషం : అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

వృషభం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

మిథునం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

కర్కాటకం : వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. కావలసిన డబ్బు సమయానికి అందగలదు. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

సింహం : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. మీ [illegible] వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధు మిత్రులను కలుసుకొంటారు.

కన్య : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది [illegible] వారికి పెళ్ళి సంతోషాలు లభిస్తాయి.

తుల : వృత్తిలో ప్రతిభాశాలురని పేరు పొందగలరు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

ధనుస్సు : కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. వారం ఆఖరులో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. కావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం : అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కుంభం : కావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన ఇబ్బంది కలుగుతుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మీనం : వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— నూతన విషయాలను తెలుసుకొంటారు. అధిక వ్యయం జరుగుతుంది.

—మహేష్

ఎన్నికలు!!



నానా! ఇవాళ ఎన్ని ఓట్లు ముష్టిస్తున్నావ్?
ఈ గుళికలు మింగితే నీకు సిగ్గూ అభిమానం పోతాయ్ - ప్రజలు ఎన్నెన్ని తిట్టినా నీకే బాధా అనిపించదు.
మహా ప్రసాదం స్వామీ!
ఎన్నికల ప్రచారానికెళ్లేటప్పుడు వజ్రపుటుంగరాలు దేనికండీ?
మేకప్ సరిగా చేసుకోండి!
మొగుడు గారూ! ఇదే పందెం కాసుకోండి - మీరు గనక ఎన్నికల్లో గెలిస్తే జీవితాంతం మీకు సేవ చేస్తాను!
మీరు గనక కుటుంబ నియంత్రణ పాటించి వుంటే నాకిలాంటి ఓట్లు
ప్రజలు మాత్రం గెలిపించింది అక్షరాలా చేస్తా గండేయ్ - ఎన్నికల్లో నిలబడితే నా కాళ్ళు విరక్కొట్టి వస్తారు, నిజం!

పెద్ద కథ

వదినగారిచెల్లెలు

కిరణ్మయి



[గతసంచిక తరువాయి]

రాజా పిలుపు వినబడగానే జడ అల్లుకుంటున్న సుమిత్ర సంభ్రమంగా వచ్చింది.

'వదినా! బొంబాయినుండి రెక్కలు కట్టుకొని మీ దగ్గరకు వచ్చేసాను. ఇహ మీరు పొమ్మన్నా, ఆరునెల్లవరకూ పోను. ఈ ఆరునెల్లు నా భారమంతా మీదే!' ముందుగానే అప్పగింతలు పెడుతూ వదిన గారు తనకు చెయ్యాల్సిన పరిచర్యల్ని నుచ్చటగా గుర్తు చేశాడు. మరది భావాన్ని గ్రహించి, సుమిత్ర నవ్వేసింది.

'వయసు పెరుగుతున్నకొద్దీ, నీలో చిలిపితనం ఎక్కువవుతోంది రాజా! ముందు లోపలికి పద. కాఫీతాగి స్నానం చేద్దువుగాని' సుమిత్ర వంటగదిలోకి దారితీసింది. రెండు సూట్‌కేసులు, గోడప్రక్కగా పెట్టాడు. చెక్కిట చేయిచేర్చి బొమ్మలా కుర్చీకానుకొని నిలబడ్డ సంధ్యవైపోసారి చూశాడు. రాజా చూపుని తప్పించుకుంటూ, మాల చేతిలోకి తీసుకుంది సంధ్య.

'ఈ అమ్మాయెవరు? వదిన పరిచయం చెయ్యడం మర్చిపోయినట్లుంది.' అనుకున్నాడు. రాజా లోపలికి వెళ్ళగానే, అటువైపే వోక్షణం చూసి దీర్ఘంగా నిట్టూర్చింది సంధ్య.

'ఇతడేనా సుమిత్రక్క ముద్దులమరది! అతడికళ్ళు తనకళ్ళు కలుసుకోగానే తన గుండె ఝల్లుమన్నట్లయింది. ఎందుకు? అతడి నీడకూడా తనమీద పడితే భరించలేదనుకున్న తను, అతడి చూపులకే కరిగిపోతున్నదే!' జవాబు వెతుక్కోవడానికి ఆరాటపడింది సంధ్య మనసు.

'సంధ్యా! కొంచెం కాఫీకప్పులు తెచ్చిపెట్టమ్మా!'

సుమిత్ర పిలుపుకి ఉలిక్కిపడి, తన ఆలోచన్లు కట్టిపెట్టి, లోపలికి నడిచింది. కాఫీ కప్పులో పోస్తూ అంది సుమిత్ర. 'తను, మా పిన్ని కూతురు సంధ్య, ఇదివరకు, రెండు మూడు సార్లు చెప్పాను. గుర్తుందా?' రాజా గుర్తుందని తలాడించాడు. 'అబ్బ! పెద్ద తనగురించి చెప్పడాని కేముందో? ఏం చెప్పివుంటుంది, యీ మహానుభావుడికి?' సంధ్య మనసులో కుతూహలం కెరటంలా లేచిపడింది. 'తన' అనేప్పటికి ప్రతివాళ్లకీ ఎంత ఆసక్తిగా అన్పిస్తుంది.! ఇద్దరికీ చెరో కప్పు అందిస్తూ, 'మా సంధ్య బి. యస్,

ఓం నమః శివాయ

కం॥ పదవి ముఖ్యము ప్రతి జీవికి
పదవి ప్రముఖతకే ప్రధాన పుడమిన్
పదవి నా కొద్దు ప్రభో
పదవి పనికిమాలిన ప్రభావమే ప్రజ్ఞాన॥

కం॥ పరుల తూలనాడన్
పరోపకారిని, ప్రతి ఫలాపేక్షనా
పక్ష పాతిని గాదన్న
పల్కుదు ప్రతిధ్వనింప ప్రతిజ్ఞ పరిపాలింతు నన్న

కం॥ పసిపాపను కాదంటిన్
పతితి నని ప్రతిఘటించి పరాభింతువేమో
పరిస్థితు లెట్లుండు నన్న
పరిశీలించి, కరుణించి, చిందించుము చిదంబరా॥

కం॥ పరస్పరాను రాగిణి
పరాఙ్ముఖమేల, దాచనేడాలస్యమేల
పరమ ప్రీతి నాకు
పరితాపాగ్నిలో పడవైచి వేధించితినన్॥

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

'శివభక్తురాలు, అనామధేయి' పేర్లతో రాసినవారు రాష్ట్రపతి శ్రీ గిరిగారి సతీమణి శ్రీమతి సరస్వతీ గిరిగారు. ఈ సంగతి పాఠకులకి తెలియచెయ్యవచ్చునని వారే అన్నారు కాబట్టి, ఇక్కడ ఈ 'ఓం నమః శివాయ' శీర్షిక కింద ప్రచురణ అయ్యే పద్యాలతోబాటు వారి పేరు కూడా వేస్తాము. —సం॥

సి. ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది రాజా! ఎంత చక్కగా కబుర్లు చెప్తుందో, వినేవాళ్ళకి విసుగు పుట్టకుండాలేగాని. నీలాగే అల్లరి ఎక్కువ.' సుమిత్ర మాటలకి సంధ్య మొహం సిగ్గుతో ఎర్రబడి, తల మరింత క్రిందకి వాలిపోవడం రాజా గమనించాడు. మొదటి చూపులోనే, సౌజన్యం, ముగ్ధత్వం మూర్తీభవించినట్లున్న సంధ్య రాజా మనసులో ముద్రవేసింది. సంధ్యకేసి ప్రశంసా పూర్వకంగా చూస్తూ అన్నాడు.

'మరి ఫర్‌దర్‌స్టడీస్‌కి వెళ్లలేదే?'

'చదివింది చాలు బాబు; అసలే కొంచెం బలం తక్కువ. మరీ సన్నితం. ఇంట్లో కూర్చుని రెస్ట్ తీసుకోబట్టి యీమాత్రం ఉంది.' సంధ్యవైపు చూసిన సుమిత్ర నేత్రాలనుండి వాత్సల్యం వర్షించింది. తెల్లటి ఛాయలో, సన్నగా, పొడవుగా, అతి సుకుమారంగా ఉన్న సంధ్యని చూస్తూ 'నిజమే' అనుకున్నాడు రాజా. సుమిత్ర మాటలు రాజా చూపులు, సంధ్యకి ఇబ్బందిగా అన్పించాయి.

'వదిన పెళ్ళికి మీరు రాలేదనుకుంటాను.'

మొదటిసారిగా సంధ్య నుద్దేశించి మాట్లాడాడు. సంధ్య తడబడింది. 'పరీక్షలు జరుగుతున్నాయి, అప్పుడు.' నెమ్మదిగా గొణిగింది. సంధ్యకి, అక్కడ వాతావరణం ఉక్కిరిబిక్కిరిగా అన్పించి, ఎప్పుడెప్పుడు, అక్కణ్ణుంచి పోదామా, అని ఆరాటపడసాగింది. గ్లాసుమీద అన్నం వారుస్తున్న సుమిత్ర గేటు చప్పుడవడంతో 'బావగారు వచ్చినట్లున్నారు, చూడు సంధ్యా' అంది. సంధ్య ఒక్క ఉదుటున ముందు గదిలోకి వెళ్ళింది. అప్పుడు కాని ప్రాణం కొంచెం తెరిపిన పడినట్లనిపించలేదు. రాజా ఆశ్చర్యంగా, సంధ్య వెళ్ళినవైపు చూశాడు. 'సంధ్య ఎందుకో, అన్‌ఈజీగా ఫీలవుతున్నది. క్రొత్తవాళ్ళ దగ్గర ఆ అమ్మాయికి అలా అన్పిస్తుందేమో! కాని వదిన యిదివరకోసారి సంధ్యకి క్రొత్త, పాత అంతేమీ అందరితో, చాలా సోషల్‌గా ఉంటుందని చెప్పినట్లు గుర్తు. మరి, అలాంటమ్మాయి, తన మాటలకి సరిగ్గా రెస్పాన్స్ కూడా యివ్వలేదే?!' పెద్ద ప్రశ్నార్థకం తేలు కొండిలా రాజా బుర్రలో నిలబడింది.

'రాజా వచ్చాడా?' ఆదుర్దాగా అడుగుతున్న సారథి స్వరం విన్పించడంతో, టవల్ భుజాన వేసుకుంటూ ముందు గదిలోకి వెళ్లాడు రాజా!

'రాజా!' సంవత్సరం తర్వాత తమ్ముడ్ని చూసిన ఆనందాతిశయంతో, సారథి ఆలింగనం చేసుకున్నాడు. సారథెప్పుడూ అంత త్వరగా బయటపడడు. తన ఎమోషన్స్‌ని, తన కంట్రోల్‌లోనే వుంచుకొంటాడు. కాని సంవత్సరం తర్వాత చూసేప్పటికి తన ప్రేమను దాచుకోలేకపోయాడు. అన్నయ్య అనురాగ మాధుర్యాన్ని నింపుకొని తనివి చెందిన రాజా మనసు పొంగిపోయింది. 'తనెంత అదృష్టవంతుడు! కంటికి రెప్పలాగా ఎంతో జాగ్రత్తగా, తన మనసు నొప్పించకుండా మెలిగే తల్లితండ్రులు; ఆత్మీయతను, ఆపేక్షను తనపట్ల నింపుకొన్న సీతారాముల్లాంటి వదినా, అన్న, ఇంత కన్నా ఇంకేం కావాలి?' సంధ్య కన్పడింది ఎదురుగా రేడియోని ట్యూన్ చేస్తూ.

'ముందు తొందరగా స్నానం కానివ్వరా రాజా! మీ వదిన వంట చాలారోజుల తర్వాత, రుచి చూద్దువుగాని!' సారథి రాజాని తొందరపెట్టేశాడు.

'అంతదూరం నుండి ప్రయాణం చేసి వచ్చిన రాజాకన్నా, మీకు తొందరగా ఉందే భోజనానికి.' సుమిత్ర వెక్కిరించింది. రాజా వస్తాడు, తొందరగా యింటికి వస్తే స్టేషన్‌కు వెళ్లచ్చని చెప్పింది సుమిత్ర. ఆఫీసు పనిలో, రివాజా ప్రకారం ఆలస్యంగా వచ్చాడు. అదీ కోపం సుమిత్రకని సారథికి తెలుస్తూనే వుంది.

'హతోస్మి! మీ ముద్దుల మరిది వచ్చాడని, నన్ను వెలేస్తున్నావల్లే ఉంది. ఇహ, సంధ్యా మనిద్దరి పని ఆఖరు. సీతాదేవి చాపేగతి...' విరసంగా కుర్చీలో కూలబడ

సారథిని చూసి; సుమిత్ర, సంధ్య ఫక్కున నవ్వారు. సుమిత్ర నవ్వడం చూసిన తర్వాత గాని సారథి మనసు కుదుటపడలేదు. 'బతుకు జీవుడా' అనుకుంటూ కుర్చీలోంచి లేచాడు.

'అన్నయ్యా! అమ్మా, నాన్న ఎప్పుడొస్తారంట?' తల దువ్వుకుంటూ అడిగాడు రాజా. 'అప్పుడే ఎక్కడ రాజా! దేశంలో వున్న పుణ్యక్షేత్రాలన్నిటిని దర్శించుకొని తిరిగి వచ్చేప్పటికి రెణ్ణెల్లు పడుతుంది. నాన్న శ్రీశైలం నుంచి మొన్ననే ఉత్తరం వ్రాశారు.' సారథి టవల్‌తో తడిముఖం తుడుచుకుంటూ జవాబిచ్చాడు. రాజా పరధ్యానంగా దువ్విన తలనే దువ్వడం మొదలెట్టాడు. 'అమ్మావాళ్లనిచూసి, ఎన్నిరోజులయింది! తనకి హైదరాబాద్ ట్రాన్స్‌ఫరయిందని తెలియకముందే, వాళ్లు తీర్థయాత్రలకు వెళ్లిపోయారు. బొంబాయికి, తనను చూడటానికి వెళ్తామని అన్నయ్యతో చెప్పారట. అమ్మ ఎలా ఉందో? తనంటే యెంత ప్రాణం అమ్మకి! 'వెర్రి నాన్నా! మరి అంత మెత్తగా ఉండకురా! మంచికి రోజులు కావు' అని తన గురించి ఆదుర్దా పడేది. తనను చూడాలని ఎన్ని ఉత్తరాలు వ్రాసింది! తీరా వచ్చేప్పటికి వెళ్లిపోయారు.' నిరుత్సాహంగా అన్పించింది ఒక్కక్షణం రాజాకి.

'ఏమయ్యా! ఇంకా అవలేదా? కొత్త పెళ్లికొడుకులాగా, అద్దముందుమంచి ఇంకా కదలవే!' వంటగది గడపదగ్గరనిల్చొని, రాజా గదిలోకి తొంగిచూస్తూ అంది. రాజా కొంచెం సిగ్గుపడ్డాడు. 'అమ్మని గురించి ఆలోచిస్తున్నా వదినా!' సంజాయిషీ చెప్పుకొంటున్నట్టు అన్నాడు.

నలుగురూ, భోజనం టేబుల్‌ముందు కూర్చున్నారు.

'ఇదిగో విన్నారా! మన రాజా అమ్మ మీద బెంగపెట్టుకొన్నాడు.' సుమిత్ర అంది.

'ఇంకా యేమిట్రా చిన్నపిల్లాడిలా. అమ్మ కొంగు మానేసి, రాబోయేవాళ్ల కొంగు పట్టుకోవడం నేర్చుకో. నేను చూడు, అస్తమానం మీ వదిన కొంగు పట్టుకుని తిరగబట్టే, ఈమాత్రం చూస్తోంది.' సంధ్య నవ్వుని పెదాల వెనుకే దాచుకొంది. సుమిత్ర, అతికష్టంమీద నవ్వాపుకుంటూ, 'ఇహ చాల్లెండి మీ అబద్ధాలు. రాజా

వదినగారి చెల్లెలు

నిజమేనని నమ్మగలడు' అంది. రాజా పెదాలమీద నవ్వు చిందు లేసింది.

'ఇదిగో బాబూ! ఈసారి అత్తయ్యగారు యాత్రలనుండి రాగానే, నీ పెళ్లిచెయ్యడం ఖాయమని చెప్పారు. ఎవరినన్నా ప్రేమించావంటావేమో! ముందుగా మాతోచెప్తే, మీ నాన్నగారికి రికమెండ్ చేస్తాం. ఇపుడు చెప్పకుండా, ఆ తర్వాత విచారించి లాభం లేదు. అంతే కదండీ!' సారథి సపోర్ట్‌కోసం అడిగింది సుమిత్ర. సారథి ఏం మాట్లాడ లేదుకాని, ప్రశ్నార్థకంగా తమ్ముడివంక చూశాడు. రాజా యిబ్బందిగా నవ్వాడు. 'అలాంటిదేం లేదు.' సారథి మనసు కొంచెం శాంతించింది. 'ఐతే తనుకున్నట్లే జరుగుతుంది. రాజాకి తన మాటంటే చాలా గౌరవం' అనుకున్నాడు.

భోజనాలయిపోయాయి. సంధ్య నోరెత్త లేదు కాని, సారథి నవ్వులతో, రాజా జోక్సుతో సుమిత్ర పరిహాసాలతో; వాతావరణం చైతన్యవంతమైంది. పసిపిల్లల అమాయకతను నింపుకొన్న రాజా స్వచ్ఛమైన నవ్వు, నిష్కపటమైన అతడి ముఖకవళికలు, గమనించినకొద్దీ, సంధ్యకి, తను రాజాని గురించి విన్నది అబద్ధమేమో అన్న అనుమానం పీడించసాగింది. చెయ్యి కడుక్కోవటానికి లేస్తూ రాజా అడిగాడు 'వదినా! మంచిపిల్ల' గన్నేది వడ్డిస్తున్న సుమిత్ర సంధ్యకోసం చూసింది. రాజా అంటుండగానే అక్కయ్య తన్నెక్కడ యిమ్మంటుందో అనే భయంకొద్దీ సంధ్య అక్కణ్ణుంచి అప్పుడే జారుకుంది, రాజామాటలు వినపడనట్టు నటిస్తూ. అతడి సామీప్యమే మహాకష్టంగా ఉన్నప్పుడు, అతడికోసం, ఎంత చిన్న పనైనా సరే చేయడానికి సంధ్య మనసు వ్యతిరేకిస్తోంది. కనీసం, అలా అని ఆ క్షణంలో సంధ్య అనుకుంది. 'తనడిగింది సంధ్యకి తప్పకుండా వినపడే వుండాలి. మరి అలా నిర్లక్ష్యంగా, పట్టి నట్లు వెళ్లిపోతుందే!' అర్థంకాక రాజా కనుబొమలు ముడిపడ్డాయి.

'సంధ్య ఏం చేస్తుందీ?' సుమిత్ర చేతిలో తమలపాకు చిలకల్ని, వంగి అందుకుంటూ అడిగాడు సారథి.

'తల నొప్పిగా వుందని పడుకొంది' ఆకులకి సున్నం రాస్తూ సమాధానమిచ్చింది. ఐద్ధకంగా సోఫాలో వాలిన రాజా మనసులోనే అనుకున్నాడు.

'ఇందాకంతా బాగానే ఉందిగా! ఇంత హఠాత్తుగా ఎలా వచ్చిందో? మేలుకునుంటే ఇక్కడ కూర్చోవలసి వస్తుందని భయమేమో!' పాపం, రాజా తనకి తెలికుండానే సరిగ్గా ఊహించగల్గాడు. రాజాకి కల్గిన సందేహమే సారథికి కల్గింది.

'ఇంతాకంతా బాగానే ఉందిగా! రోజా భోజనాలదగ్గర, తెంపు లేకుండా కబుర్లు చెప్పేది ఇవాళసలు పెదవి కదిపినట్లు లేదే' ఆశ్చర్యంగా అన్నాడు. ప్రక్కగదిలో పడుకున్న సంధ్యకీ సంభాషణంతా వినబడుతూనే ఉంది.

'అబ్బబ్బ! ప్రతిదానికీ మీ కనుమానమే ఇందాక రాకపోతే, యిప్పుడు రాకూడదని రూలా?. విసుక్కుంటూ అన్నా, సుమిత్రకి సంధ్య ప్రవర్తనకి కారణం తెలుసు. అంతరాంతరాల్లో సుమిత్రకి, సంధ్య ప్రవర్తన సమంజసంగానే తోచింది.

'అవును, సంధ్య పద్దతే మంచిది. తర్వాత ఎలాంటి సమస్యలు ఎదురవ్వవు. తను జోక్యం చేసుకోకుండా, సంధ్యని, తన మార్గానికే వదిలేస్తాను.' సుమిత్ర మొదటిసారి గట్టిగా అనుకుంది.

* * *

ఉదయకిరణాలు వెచ్చగా, గిలిగింతలు పెట్టడంలో, రాజా నిద్రమత్తు వదిలింది. బద్ధకంగా లేచి, బ్రష్‌మీద పేస్టు వేసుకుంటూ, కిటికీ కేసి యథాలాపంగా చూశాడు. తోటలో సంధ్య కన్పించింది. నిర్మలంగా ఉన్న సంధ్య ప్రశాంతవదనాన్ని చూడగానే రాజాకి 'ఉషాకన్యలా...మంచులో తడిసిన మెత్తటి విరిబాలలా...' అన్పించింది. ఉదయం లేవగానే సంధ్యా దర్శనం అయినందుకు ఎందుకో ఉల్లాసంగా, తృప్తిగా అన్పించి, ముఖం కడుక్కోటానికి 'వాష్ బేసిన్' దగ్గరకు వెళ్లాడు.


తోటలో, అన్యమనస్కంగా పచార్లు చేస్తున్న సంధ్య మనసులో, ఎంత వద్దనుకున్నా, రాజా గురించిన ఆలోచన్లు అల్లుకుంటున్నాయి. ఎర్రటి దేహఛాయలో, పొడవుకు తగ్గ లావుతో, చిన్నవైనా చురుగ్గా చూసే కళ్లతో, చెరగని చిరునగవుతో, మన్నితంగా, సౌమ్యంగా మాట్లాడే రాజాని

ఈమె జానకి

ఇద్దరు పిల్లల తల్లి • ఎప్పుడూ ఏదో పని చేస్తూనే వుంటుంది



"అదే, అసలైనదే నాకు కావాలి!"



అదే, అసలైనదే 'హార్లిక్స్'

తలచుకొన్న కొలదీ, సంధ్య హృదయంలో వలె తంలో అసహనం తప్పసాగింది.

సభ్యతా, సంస్కారాలు మూర్తీభవించి నట్లున్న అతడిని చూస్తే ఎవరైనా ఆక ర్షించబడతారు. మరి తను పిన్నదానికి స్వయంగా చూస్తున్నదానికి పోలికే లేదే?' మధనపడసాగింది. ఏదో అర్థం కాని అశాంతి అసంతృప్తి తీవ్రంగా కల్గాయి. మరో సారి శాంతి మాటలు, మనసులో మార్మోగాయి.

తిరపతి కాలేజీలో క్రొత్తగా ఫైనల్‌లో చేరిన శాంతికి, సంధ్యకి మంచి స్నేహం ఏర్పడింది.

ఏదో మాటల సందర్భంలో, అంతకు ముందు తను చదివినకాలేజి కబుర్లుచెప్తూ, రాజా, మంజుల ప్రేమాయణాన్ని గురించి చెప్పింది.

'ఆ రాజానిచూస్తే అలాంటి వాడని ఎవరూ అనుకోరు సంధ్యా! పాపం, మంజుల ఎంత కృంగిపోయిందో తెలుసా! తన అందంతో వాక్చాతుర్యంతో ఆడపిల్లల్ని, అద్భుతంగా వశపరచుకుంటాడని ఉట్టికపటి, స్వార్థపరుడని, అతడి ఆకర్షణ మహా ప్రమాదకరమైనదని, నాముందు వాపోయేది. ఐనా, పెళ్లి చేసుకోకుండా తప్పించుకోవడం నాకూ చాలా అన్యాయంగా అన్పించింది. మంజులకూడా అలా తొందరపడి తిరి గుండాల్సింది కాదనుకో. అమ్మాయికే లేని భయం, అబ్బాయికి మాత్రమెందు కుంటుంది? కాని ఒకటి మాత్రం ఒప్పుకో వాలి సంధ్యా! మంజులకి తను చాలా అందంగా ఉంటానని గర్వం. అదే నాకు నచ్చేది కాదు. సౌందర్యానికి సౌమ్యత తోడయి నపుడే రాణిస్తుంది.' శాంతి పెద్ద లెక్చర్ దంచింది. సంధ్య పెద్ద పెద్ద కళ్లలో కుతూహలం ప్రతిఫలించింది. 'మరి మంజుల పెళ్లయిందా? రాజా ఏమయ్యాడు?' 'ఎవర్నో డాక్టర్ని చేసుకుందంట. రాజా సంగతి తెలీదుకాని, రాజాఫ్రెండ్ రౌడీ రామకృష్ణ అని చెప్తానే, అతగాడు మాత్రం, కెమిస్ట్రీలో ఢంకీకొట్టాడు అబ్బ! ఆ రామకృష్ణని చూస్తే నాకెంత భయం వేసేదనుకున్నావ్. పాపం, నన్నెప్పుడూ ఏమీ అనేవాడు కాదనుకో' శాంతిమాటలు, సంధ్య మన సులో, రాజా రామకృష్ణల్ని ఆడపిల్ల అపాలిటీ రాక్షసుల్లా చిత్రించాయి. అదే భావన యిప్పటిదాకా చెరగలేదు.

తీరా, రాజా సుమిత్రక్క మరది అని తెలిసినపుడు చాలా ఆశ్చర్యం కల్గింది. ఒక సారి అతడిని చూడాలనే కుతూహలం, తీవ్రమైనకోర్కె కలిగాయి. సుమిత్రక్క, తమక్కడకు వచ్చినప్పుడల్లా రాజాగురించి చాలా కబుర్లు చెప్పేది. ఎంతో ఆసక్తిగా వినేది సంధ్య. కాని తను చిత్రించుకొన్న రాజాకి, సుమిత్ర మాటల్లో ప్రత్యక్షమయ్యే రాజాకి, హస్తిమశకాంతరం కన్పించి తికమక పడేది. రెండిటికీ సమన్వయం కుదిరేది కాదు. కెమిస్ట్రీ ప్రాబ్లమ్స్ చిటి కెలో సాల్వ్‌చేసే సంధ్యకి, ఈరాజా స్వభావం మాత్రం, మిస్టరీగానే మిగిలిపోయింది. ఇపుడు రాజాని చూసినతర్వాత ఇంకా చిక్కు పడింది. సుమిత్రక్క, ఇదివరలో ఒక్కసారి, రాజా, మంజుల కలిసి తిరిగేవారని, ఆ విష యం మాత్రం, తనకు నచ్చేదికాదని మాత్రం అంది. మళ్లీ ఎప్పుడూ, ఆసంగతి ఎత్తలేదు.

* * *

సారధి, రాజా ఆఫీసుకి వెళ్లారు. మధ్యాహ్నం భోజనాలు ముగించి తిరిగ్గా సుమిత్ర దిండు గలేబుమీద ఎంబ్రాయిడరీ చేస్తోంది. సంధ్యకేం తోచలేదు. మెల్లిగా సుమిత్ర దగ్గరకుచేరి, తన కాలేజి కబుర్లు చెప్పమని వేధించింది. అసలుబాధ రాజాగురించి ఏమన్నా క్రొత్తవిషయాలు తెలుస్తాయని. సుమిత్ర కబుర్లుచెప్తూ, మధ్యలో రాజావిషయంవచ్చి యధాలాపంగా అన్నట్టుంది. 'రాజా సౌంద ర్యాన్ని ఆరాధిస్తాడు. ఎటొచ్చీ, ఆ ఆరాధన, అందమైన ఆడపిల్లలపట్ల అభిమానంగా రూపొందడందగ్గరే వస్తుంది చిక్కు. అతడి స్వభావం పాదరసంలాంటిది. దేన్నీ స్థిరంగా అంటిపెట్టుకోలేడు. చైతన్య ప్రవంతిలా గలగలసాగే, అతడి ఆకర్షణా వాహినికి ఎదురు నిలబడ దలచుకున్నవారు, అందులో కొట్టుకు పోవాల్సిందేకాని, నిరో ధించలేరు. తమాషా ఏంటంటే, అతడ్ని మాత్రం, ఎవరిఆకర్షణా ఎక్కువకాలం బంధించలేదు.' బహుశా, సుమిత్రక్కయ్య మంజుల విషయం మనసులో పెట్టుకొనే అలా అనివుంటుందని సంధ్య గ్రహించింది. 'తామరాకుమీద నీటిబొట్టు మనస్తత్వమా?' విందుకో. అలా జరాజు తనకే. తృప్తి కల్గించలేదు.

'రాజా యిలాంటివాడా!' సంధ్య అంత రాంతరాల్లో ఎక్కడో గుచ్చుకున్నట్లన్పిం చింది. రాజా సామీప్యంలో అర్ద్రమై, మంచులా కరుగుతున్న మనసు, శాంతి మాటల పునఃస్మరణలో, సుమిత్ర అభి ప్రాయంతో ఘనీభవించి కఠినంగా మారింది. 'దీపంచుట్టూ తిరిగే పురుగుల్లా, తన చుట్టూ ఆడపిల్లలు తిరుగుతారని భ్రమ పడుతున్నాడేమో! తనలాంటిది కాదని నిరూపించి, అతడి అహంకారాన్ని దెబ్బ తియ్యాలి!' దృఢంగా అనుకొంది.

పాపం, సంధ్య! తనమనసు నావరించు కొన్న నీలినీడల్ని భేదించే ప్రయత్నంలో, తన మనసుని తన అధీనంలో వుంచుకోవా లనే తాపత్రయంలో, రాజాని ద్వేషిస్తు న్నట్టు పొరబడింది. నిజం కాకూడదని మనసు బలంగా కోరుకున్నప్పుడు, అదే వచ్చి నిజంగా ఋజువయ్యేప్పటికీ ఆ అఘాతాన్ని తట్టుకోలేక మనుష్యులందరూ, అలానే ప్రవ ర్తిస్తారేమో!

* * *

'హల్లో రాజా!' ఎవరో అమాంతంగా పేవ్‌మెంట్‌మీదే తన్ని కౌగలించుకున్నంత పని చేసేసరికి, రాజా ఉక్కిరిబిక్కిరయ్యాడు. రామకృష్ణ ఎదురుగా నిల్చొని నవ్వు తున్నాడు. రాజాకి ఆశ్చర్యంతో, ఆనందాతి శయంలో నోట్నించి చప్పున మాట ఊడి పడలేదు.

'ఏరా, ఆఫీసరు వయ్యేప్పటికి, యీ గుమస్తాగాడు, నీకంటికి కానట్లేదా!' దబాయించాడు, కోపం నటిస్తూ.

'రామకృష్ణా!' చప్పున భుజంమీద చేతులేస్తూ, రాజా ఎదురుగా ఉన్న 'తాజ్' లోకి లాక్కుపోయాడు, రామకృష్ణకి, యింకోమాట మాట్లాడే అవకాశ మివ్వ కుండా.

'ఊ! ఇప్పుడు చెప్పు. ఇన్నాళ్లూ ఏం చేస్తున్నావు? ఇప్పుడెక్కడ ఉద్యోగం.' పెసరట్టు తింటూ అడిగాడు రాజా.

'కెమిస్ట్రీ పరీక్షలో మూడుసార్లు డుంకీ కొట్టాను. కాలేజీకి గుడ్‌బై కొట్టాను. ఇప్పుడు ఆంధ్రాబాంక్‌లో క్లర్కుగా ఉద్యోగం చేస్తున్నాను.' సీరియస్‌గా, ఆఫీసర్ ఉద్యోగం చేస్తున్నంత ఠీవిగానూ అంటూ, 'ఇప్పు

డిద్దారు సిల్కులు. భార్యా రత్నం యస్. యస్. ఎల్. సి. తప్పింది.' ఓరగా రాజాని చూస్తూ అన్నాడు. చివరిమాటలకి మొదట రాజా త్రుళ్ళిపడి రామకృష్ణకేసి చూశాడు. మహాగంభీరంగా ఉంది. గట్టిగా నవ్వేసి, భుజంమీద చరుస్తూ, 'రాస్కెల్! నాకు తెలీకుండా పెళ్ళి చేసుకుంటే ఒప్పుకు అన్నను.' అన్నాడు. రామకృష్ణ కూడా నవ్వేశాడు.

ఇద్దరూ బస్‌స్టాప్ వైపు నడుస్తున్నారు. 'పెళ్ళి, గిళ్ళి ఏంలేదా?' రాజా నవ్వుతూ అడిగాడు. 'ముందు ప్రేమా, గీమా పూర్తి చెయ్యనియ్యి.' సిగరెట్ వెలిగిస్తూ జవాబిచ్చాడు. 'ఏమిటి కథ' రాజా కళ్ళెగరేశాడు. రామకృష్ణ స్వరం గంభీరంగా, ఆదరకమైన మార్దవాన్ని నింపుకుంటూ పలికింది. 'తెగిన గాలిపటంలా ఎటు పడితే అటు తిరిగే, నన్ను ఒక క్రమపద్ధతిలో, మనిషిగా తీర్చింది పరిమళ. తను మా ఆఫీస్‌లో, నా కొలీగ్. ప్రేమకి పవిత్రమైన నిర్వచనాన్ని యిచ్చిందిరా తను.' పరిమళ నామస్మరణతో రామకృష్ణ ముఖం ప్రకాశవంతమయింది. రాజా విస్మయంగా చూశాడు 'ఎంత మారిపోయాడు రామకృష్ణ! ఇదివరకులా వివాహం తన స్వేచ్ఛకాటంకమవుతుందనే బాధ మచ్చుకైనా కన్పించడం లేదు. పైపెచ్చు, కొన్ని నియమాలకు, కట్టుబాట్లకు మనస్ఫూర్తిగా కట్టుబడ్డ ఆత్మ తృప్తి ముఖంలో ప్రతిబింబిస్తున్నది.' పైకిమాత్రం అన్నాడు 'ఒరేయ్! నువ్వు నిజంగా అలా ఫీలవుతున్నావా?'

'ఏమోరా! ఈసారి అనుభూతి క్రొత్తగా, హృదయం ఆదరకంగా స్పందిస్తున్నట్లనిపిస్తోంది.' అమాయకంగా ముఖం పెట్టి సగం చిలిపిగా అన్నా, నిజాయితీ ధ్వనించింది. ఇద్దరూ, ఒకరిముఖాలొకరు చూసుకొని-ఫక్కున నవ్వేశారు. ఎదురుగా వస్తున్న వయ్యారి చిడిముడి పాటులో, తీక్షణ వీక్షణాలతో 'ఆడపిల్ల కన్పడితే చాలు, బుద్ధి వక్రిస్తుందెందుకో?' గట్టిగానే అనేసి రయ్‌మంటూ దూసుకుపోయింది. ఇద్దరికీ, ఒక నిమిషం తర్వాత కాని అర్థం కాలేదు. 'ఈ అమ్మాయెవరో మంజులకు నకలులాగా ఉందిరా, రాజా! ఏం ఆడపిల్లరా భగవంతుడా, రోడ్డుమీద కళ్ళెత్తి చూడటానికీ, హాయిగా నవ్వుకోటానికూడా స్వతంత్రం లేదా!' రామకృష్ణ వాపోయాడు.

* * *

'వదినా వాళ్ళు లేరా?'

నవలలో లీనమైపోయిన సంధ్య తలెత్తి చూసింది. ఎదురుగా రాజా ప్రక్కన ఎవరో క్రొత్త వ్యక్తి, చప్పున పుస్తకం మూసి లేచి నిలబడుతూ జవాబిచ్చింది. 'లక్ష్మణరావుగారింట్లో డిన్నర్‌కి వెళ్ళారు.' రాజాకేంచెయ్యాలో తోచలేదు. సంధ్యతో తనెప్పుడూ మాట్లాడలేదు, యింతవరకూ పరిచయం చేస్తే ఏమనుకుంటుందో? చెయ్యకపోతే అసభ్యతనెంచుకుంటుంది. 'నా ఫ్రెండ్ రామకృష్ణ ఆంధ్రాబాంక్‌లో వర్క్‌చేస్తున్నాడు.' కొంచెం భయంగానే పరిచయం చేశాడు. సంధ్య ముఖంలోని ప్రశాంతతను చూసాక, కొంచెం కుదుటపడి, 'తను, మా వదినగారి చెల్లెలు అదే...కజిన్...బి. యస్. సి. ఫస్ట్‌క్లాస్. పేరు సంధ్య.' రామకృష్ణకేసి తిరిగి అన్నాడు. రామకృష్ణ! పేరు ఎక్కడో విన్నట్లుంది. మనసులో ఏదో జ్ఞాపకం, గజిబిజిగా మెదిలింది. చటుక్కున గుర్తొచ్చింది. మనిషిని చూడబోతే, మాంచి అందంగా, గంభీరంగా వున్నాడు. 'విగ్రహపుష్టి, నైవేద్యనష్టి' మనసులోనే గొణుక్కుంది. ముగ్గురూ బొమ్మల్లా కూర్చున్నారు కాసేపు. కులాసాగా, హాయిగా ఉన్న రాజాని చూస్తుంటే సంధ్యకి, రాజా మనసు నొప్పించి చూసి ఆనందించాలనీ కోర్కె కల్గింది మనసులో ఏ మూలో. రామకృష్ణతో తను చనువుగా మెలిగితే, రాజా ఎలా రియాక్టవుతాడో చూడాలన్న కుతూహలం లేకపోలేదు.

కాఫీ, టిఫిన్ అమరుస్తూ అంది సంధ్య 'మీరు పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌కి వెళ్ళలేదా?' ఏడిపించ బుద్ధేసింది సంధ్యకి. రామకృష్ణ గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది.

'కె...కెమిస్ట్రీ పోయింది.' నెమ్మదిగా గొణిగాడు.

'అయ్యో! నాకు తెలీకడిగాను' నొచ్చుకుంటున్నట్లంది.

'మీకు నవలలు చదవడం యిష్టమేనా?' మరో పిడుగు పడింది.

పుస్తకాల్ని చూస్తూనే తలనొప్పి తెచ్చుకునే రామకృష్ణ రాజాకేసి దిగులుగా చూశాడు. 'ఏం చెప్పను' అన్నట్లు. రాజాకి సంధ్యవాలకం ఆశ్చర్యంగా ఉంది. అసలు 'రాజా' అనే శాల్తీ అక్కడున్న సంగతే గుర్తులేనట్లు ప్రవర్తిస్తోంది. ఇద్దర్నీ చూస్తూ నవ్వుకొంది సంధ్య. వాతావరణానికి యిహ మార్పు అవసరమని అప్పుడు నిర్ణయించుకొంది.

'అబ్బ! ఎవరు చూసినా క్రికెట్ గేమ్ గురించే మాట్లాడుతుంటారు. నాకైతే, ఎలా ఆడతారో కూడా సరిగ్గా తెలీదు. మీకు తెలుసనుకుంటాను. చెప్తారా?' అమాయకత ఉట్టిపడేట్లు అడిగింది. తన



ఫేవరెట్ ఫీల్డు రావడంతో రామకృష్ణ ఉత్సాహం పుంజుకొని వివరించడం మొదలు పెట్టాడు. అంతే, కబుర్లు, ఏకధాటిగా యిద్దరిమధ్యా దొర్లిపోయాయి; పటౌడీ దగ్గరనుంచి దేవానంద్‌దాకా—రాజా ఫలనం లేనివాడిలా . కూర్చుండిపోయాడు. రామకృష్ణకి గంటలు నిమిషాల్లా పరిగెత్తితే, రాజాకి నిమిషాలు, యుగాల్లాగా అనిపించాయి. సంధ్యకి...? రామకృష్ణ, కెమిస్ట్రీ లెక్చరర్ లీలలు ఏకరవుతోసహా వర్ణిస్తూ, 'ఇంతలో మా కాలేజి బ్యూటీ మంజులలేచి నిల్చుని...' అంటూ గతుక్కుమన్నవాడిలా నాలిక్కొరుక్కొన్నాడు. సంధ్య చటుక్కున రాజావైపు చూసింది.

రాజా బలవంతంగా పెదాలమీద నవ్వు తెచ్చుకున్నాడు. ఒక్క క్షణం, మంజుల ప్రసక్తితో, ఆ చిరునవ్వుచాటున మాలిన్యపు ఛాయలు, రాజా వదనంలో తారాడటం, సంధ్య గమనించకపోలేదు. మనస్సు చివుక్కుమనిపించి, ఆ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలీక చింతించసాగింది. ఇంతలో, సారథి, సుమిత్ర, లోపలికి రావడంతో ముగ్గురూ రక్షింపబడ్డారు. రామకృష్ణ బ్రతికిపోయాననుకున్నాడు.

ఆ రాత్రి సంధ్యకి సరిగ్గా నిద్రపట్టలేదు. వెలవెలపోతున్న రాజా మొహం, పదే పదే కళ్లల్లో మెదిలి వ్యథ చెందింది. అతడి తలపుల్లో మనసు ఆర్ద్రమయింది. కానీ, ఓ పక్క మంజుల, మనసులో ముల్లులా పొడుస్తూ, మెత్తపడుతున్న మనసుని గదమాయిస్తోంది.

* * *

'సుమీ! ఇంద్రమహల్‌లో మంచి స్పెషల్ పిక్చర్ ఆడుతుందంట. వెంకట్ ఫోన్‌చేసి చెప్పాడు. వాడి మిసెస్ కూడా వస్తున్నారంట. త్వరగా తయారవ్వాలి. టైమ్ ఎక్కువలేదు.' లోపలికి వస్తూనే హడావుడి పెట్టేశాడు సారథి. 'రాజా యింకా రాలేదా?' కోటు సుమిత్ర చేతికందిస్తూ ప్రశ్నార్థకంగా చూశాడు. 'ఇందాకే వచ్చాడు. తను, రామకృష్ణ పిక్చర్ ప్రోగ్రాం వేసుకున్నారు. వచ్చేప్పటికి చాలా ఆలస్యమవుతుందేమో. ఎదురు చూడద్దని చెప్పి వెళ్లాడు.' కోటు హేంగర్‌కి తగిలిస్తూ అంది. 'అవునూ! సంధ్య ఏది? ఓ మరదలు పిల్లా! ఎక్కడున్నావ్? అద్దం ముందు [illegible]

మనం అందుకునేది సెకండ్‌షోకే. తొందరగా తయారయితే రక్షించిన దానివవుతావ్.' గట్టిగా అన్నాడు సారథి. తన గదిలో, రాధాకృష్ణుల చిత్రాన్ని ఇండియన్ యింక్‌తో దిద్దుతున్న సంధ్య విసురుగా వచ్చి ఉక్రోషంగా అంది.

'ఇదిగోండి బావగారు! మీరుచేసే పన్లు చేస్తూ, నన్నంటే ఊరుకోను. బయటికి వెళ్తున్నప్పుడల్లా 'సుమీ! షర్ట్‌కి కొంచెం మరకయినట్లుందే! అబ్బ! యీ క్రాఫ్ సరిగ్గా కుదరట్లేదు, కొంచెం దువ్వి పెడుదూ! ముఖంమీద పౌడర్ కన్పిస్తుందా. సరిగ్గా చూడు.' అని అక్కయ్య ప్రాణం తీసి, అనుకున్నదానికి అరగంట ఆలస్యం చేస్తారు. పైగా నన్నంటారే!' గుక్క తిప్పుకోకుండా అనేసింది.

'అమ్మా! తల్లీ! సంధ్యాదేవీ! శాంతించు. ఇంతకీ తమరు దయచేస్తున్నట్లేనా?' చేతులు జోడించాడు. సంధ్య కొంచెం తగ్గింది.

'ఊహూ! నాకివాళ రావాలని లేదు. బొమ్మ పూర్తి చేయాలి.' నసుగుతూ అంది. చీర కట్టుకొని అప్పుడే అక్కడికి వచ్చిన సుమిత్రకి కోపం వచ్చింది.

'ఇంట్లో ఒక్కదానివి ఎలా వుంటావ్? సర్లే, నేనూ మానేస్తాను.' సంధ్య చప్పున సుమిత్ర దగ్గరకు వచ్చి, మెడ చుట్టూ చేతులు వేసి, ముద్దుగా అంది. 'ప్రక్కన రాణీవాళ్లున్నారుగా! భయమనిపిస్తే తోడు తెచ్చుకుంటాలే. అసలు బావగారికి తీరిక దొరకడమే తక్కువ. అలాంటిది, ఎప్పుడో ఒకసారి తీసికెళ్ళేదానికి మానేస్తాననటా వేమిటి? నాకు బయటికి యివాళ వెళ్లాలని లేదక్కా. ప్లీజ్' ప్రతిమాలుతున్నట్లంది. సుమిత్ర మెత్తబడింది.

ఇద్దరూ వెళ్లిపోయిన తర్వాత సంధ్య కాస్సేపు తోటలో తిరిగింది. ఇంట్లో ఉన్నది తను ఒక్కతే అన్న భావన రాగానే ఏవేవో, వూహలు అల్లరి చేశాయి సంధ్యలో. మనసులోని మమతల మల్లెలవి, మాలలుగా కట్టి, ఈ ఏకాంతంలో ఎంతటి మాధుర్యం ఉంది!

భోజనం పూర్తిచేసి, పడక కుర్చీలో [illegible]

పదిమిది దాటింది. 'అక్కయ్యా వాళ్ళు వచ్చేటప్పటికి ఇంకో రెండు గంటలు పడుతుంది. రాజా ఎప్పుడొస్తాడో?' కళ్లు మూసుకొంది. ఊహల్లో స్వేచ్ఛగా విహరిస్తున్న సంధ్య మనసు, తలుపు చప్పుడవడంతో వాస్తవంలోకి దిగింది. పరధ్యానంగా తలవంచుకొని లోపలికి వస్తున్న రాజాని అలాగే కళ్ళప్పచెప్పి చూడసాగింది.

'రామకృష్ణ రూమ్‌కి తాళంవేసుంది. ఎదురుగా ఉన్న కిళ్లీకొట్టతను, తను రూమ్ దగ్గర నిలబడ్డం చూసి పిలిచి చెప్పాడు. ఎవరో అమ్మాయివస్తే యిద్దరూ కలిసి వెళ్లారంట. బహుశా పరిమళ వచ్చి వుంటుంది.' ఆలోచనల్లో మునిగిపోయిన రాజా మొదట సంధ్యని గమనించలేదు. కుర్చీలో అలసటగా వాలబోతున్నవాడల్లా సంధ్యని చూసి ఉల్లిపడ్డాడు. ఏ వ్యక్తి ఊహల్లో మునిగి, పరిసరాల్ని విస్మరించిందో, ఆ వ్యక్తి అనుకోకుండా ఎదురుగా ప్రత్యక్షమయ్యేప్పటికి, సంధ్య, పట్టుబడిన దొంగలా అనుభూతి చెందింది. ముఖంలోని భావాల్ని దాచుకోవడానికన్నట్లు, చటుక్కున లేచి, కిటికీదగ్గర నిల్చొని బయటికి దీక్షగా చూడసాగింది. రాజా మొహంలో కన్పిస్తున్న అలసటని, చిరాకుని సంధ్య కళ్లు పసిగట్టాయి.

'అన్నయ్యా వాళ్లేరి?' రాజా అప్రయత్నంగా అడిగాడు. 'సినిమాకు వెళ్ళారు.' తల తిప్పకుండానే సమాధానమిచ్చింది. 'మరి నువ్వెందుకు వెళ్లలేదు?' నాలిక చివరిదాకా వచ్చిన ప్రశ్నని బలవంతంగా వెనక్కి తోసేశాడు. సంధ్య వాలకం చూస్తుంటే, 'ఇహ ఏ దారిని నువ్వు దయచేయి బాబూ' అన్నట్లుంది. సంధ్య నిర్లక్ష్యం చురుక్కుమనిపిస్తోంది. వచ్చినప్పటి నుంచీ చూస్తూనే ఉన్నాడు. తనని చూస్తేనే, మొహం మీద కొట్టినట్లు అక్కణ్ణించి లేచి వెళ్లిపోతుంది. సమయానికి వదిన కన్పడకపోతే, సంధ్యని అడగబోతే, ముందే ఏది కట్టేసినదానిలా అక్కణ్ణుంచి జారుకుంటుంది. ఒకవేళ అడిగినా, మహాకష్టంగా ముఖం పెట్టి, బలవంతంమీద అన్నట్లు చేస్తుంది. ఒక్క భోజనాల సమయంలో తప్పిస్తే, తనింట్లో ఉన్నప్పుడు ఆ ఛాయలకే రాదు. కాని తనకెందుకో, ఎంత ప్రయత్నించినా సంధ్యమీద కోపం రావటంలేదు. పైగా,

అభిమానమే పెరుగుతోంది. తనప్రవర్తనలో ఏం లోపం ఉందని, ఆ అమ్మాయి అలా దులపరించుకుంటుంది?' మృదు స్వభావు డైన రాజాకి సంధ్యప్రవర్తన నొప్పి కల్గించగా, ఆత్మవిమర్శ చేసుకున్నాడు. 'ఒకవేళ మంజులసంగతి తెలిసి అలా ప్రవర్తించడం లేదు కదా?' భయంకర మైన అనుమానం మెరపులా మెరిసింది. 'ఎలా తెలిసి ఉంటుంది? వదినేమన్నా చెప్పిందా? అందుకే సంధ్య తనని ద్వేషి స్తున్నదేమో!' ఒక్కక్షణం ఈ భావంతో రాజామనసు తల్లడిల్లి పోయినట్లయింది. మరుక్షణంలోనే, విరక్తిగా నవ్వుకున్నాడు. 'తెలిస్తే నష్టమేముంది? పోనియ్! ఎలా అర్థం చేసుకున్నా తనేం పట్టించుకోడు' బూట్లు టేబుల్ క్రిందకు తోసి లోపలికి వెళ్ళిపోయాడు. సంధ్య తనపట్ల బలంగా ఆకర్షించబడిందని, తనకు తెలియకుండానే, అతనిపట్ల ఆరాధనని పెంచుకొందని, అది బయటపడ్డం యిష్టంలేక, తెచ్చుకొన్న కఠినత్వాన్ని ప్రదర్శిస్తున్నదని, రాజాకి యేమాత్రం తట్టినా, అతడి మనసుకి ఉపశమనం కలిగి ఉండేది.

సంధ్య నెమ్మదిగావచ్చి టీపాయ్ ప్రక్క ఉన్న సోఫాలో వాలింది. 'రాజానిమాస్తుంటే ఒంట్లో ఏం బాగోలేదని తెలుస్తూనేఉంది. లోపల ఏం చేస్తున్నాడు? శబ్దమేమీ విన పట్టంలేదు పాపం! భోజనంకూడా చేసినట్లు లేదు. ఇంత తొందరగా ఎందుకు వచ్చేసాడు?' ప్రశ్నలతో సంధ్య మనసు వేగిపోయింది, 'పోనియ్! తన కెందుకు.' అని పట్టనట్లు కూర్చోవడానికి, మనసు సుతరామూ ఒప్పుకోవడల్లేదు. అలా అని వెళ్ళి అడగటానికి అంతకన్నా ధైర్యం చాలడంలేదు. నెమ్మదిగాలేచి, శబ్దం చేయ కుండా రాజా గది దగ్గరకు వెళ్ళి కిటికీలో నుంచి తొంగి చూసింది. అటువైపు తిరిగి, ఒకచెయ్యి తలకింద, యింకోచెయ్యి కళ్ళ మీద పెట్టుకొని పడుకున్నాడు. బట్టలన్నా మార్చలేదు. 'భోజనానికి లెమ్మని' అడుగుదా మని ఎంత ప్రయత్నించినా, సంధ్య నోరు పెగల్లేదు. రాజా గదిదాకా మూడుసార్లు వచ్చినా అడగలేక పోయింది. నిస్పృహగా వచ్చి పడక కుర్చీలో పడుకుంది, లైటా ర్పేసి మగతగా. అలా ఎంతసేపు పడుకు ఉందో సంధ్యకి తెలియలేదు. దగ్గరగా అడుగుల చప్పుడు వినబడటంతో, మత్తుగా కళ్ళు సగంతెరచి చూసింది, అంతే! సంధ్య గుండె ఒక్కక్షణం కొట్టుకోవడం మానే సింది. బెడ్‌లైట్ వెల్తురులో రాజా తనకేసి వస్తూ కన్పడ్డాడు. శాంతి మాటలు చప్పున బుర్రలో తిరిగాయి. జరగబోయే దాన్ని ఎదుర్కోవడానికన్నట్లు, శరీరంలో శక్తినంతా కూడదీసుకుంది. రాజా సంధ్య దగ్గరగా వచ్చి, వంగి, టీపాయ్ మీదున్న 'అమృతాంజనం' తీసుకొని నిశ్శబ్దంగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. దగ్గరగా రావడంతో కళ్ళుమూసుకొని, ఊపిరి బిగ పట్టింది. అంతా నిశ్శబ్దం. ఏమీకాలేదు. కళ్ళుతెరచి అయోమయంగా చూసిన సంధ్యకి రాజా కన్పడలేదు. దేనికి వచ్చి నట్లు? ప్రక్కన ఖాళీటీపాయ్ కన్పించింది వెక్కిరిస్తూ. అంతకుముందు, తను రాసు కొని, అక్కడ పెట్టిన అమృతాంజనం సీసాలేదు.

కాని, రాజా వెళ్ళిన పది నిమిషాలవరకూ సంధ్య గుండెలో దడ, కాళ్ళల్లో వణుకు తగ్గలేదు. అనుమానం అర్థరహితంగానే మిగిలిపోయినందుకు, బరువు తీరినట్లు దీర్ఘంగా నిశ్వసించింది మొదటిసారిగా సంధ్య శాంతి మాటల్లోని నిజం శంకించింది. 'నిష్కల్మషంగా ఉండే రాజా అలాంటివాడై ఉండడు.' సంధ్య హృదయం నిజం చెప్పింది.

(మిగింపు పైవారం



సత్యం మా యింటిపేరు
సత్యపురి మా వూరు.

అయినా సత్యం విలువను
అవగాహన చేసుకోలేదు.

సత్యమంటే నగ్న మైందని
తాండవ నృత్యంకంటే ఉద్విగ్న
మైందని

ఇన్నాళ్లూ అనుకునే వాణ్ణి
ఏవేవో కంచెలు పెంచుకునే వాణ్ణి.

ఇప్పుడు తెలిసింది
సత్యానికీ అందముందని,
చక్రటాయిలోనూ హృదయ స్పంద
నుందని.

కాకుంటే

కాకులుదూరని కారడివిలో
చీమలుదూరని చిట్టడివిలో

ఒక అజంతా ఎలా పుట్టేది?
ఒక ఎల్లోరా ఎలా రూపుకట్టేది?

శ్రమజీవి చెమట బిందువులో
ఆణిముత్యమూ వుంది
అగ్నిగోళమూ వుంది.

పీడితుని వేడి నిట్టూర్పులో
పావురాయి మూలుగూ వుంది
చెకుముకిరాయి మిణుగురూ వుంది.

బ్రతుకంటే నిప్పులు కక్కడమూకాదు
తప్పితల్లి కడుగుడ్లలో కుక్కడమూ
కాదు.

జుట్టు పీక్కోవడమూ కాదు
చుట్టుచుట్టుకుని పడుకోవడమూకాదు.

బ్రతుకంటే ఉద్విగ్న చైతన్యం
జలవిద్యుత్తులో దాని బాంధవ్యం.

బ్రతుకంటే వర్షామేఘం
బీళ్లతో ఏళ్లతో దాని అనుబంధం.



ఆమె నడచిపోతూంది. పుస్తకాలదొంతర ఎడమచేతొత్తి గుండెల కదుముకుంటూ నడుస్తూంది. మామూలుగా కాదు, హంస లాగ మత్త మదగజంలాగ త్రాచులా మెలి కలు తిరుగుతూంది.

కన్నార్పకుండా ఆమెవైపే చూస్తూ నడుస్తున్నాడతను — అమ్మాయిలను చూచి వంకర్లు తిరిగిపొయ్యే చాలామంది అబ్బా యిల్లా అతనూ వంకర్లు తిరిగిపొయ్యేడు. ఆమె నడకలోని నాజూకు అతనిచేత 'వహ్వా' అనిపించింది. హుషారుగా కూనిరాగంతీస్తూ ఆమెవెనకే నడుస్తున్నాడు.

'చిన్నెమ్మా చిన్నెమ్మా చూడవమ్మా నన్ను... తివునన్నా కాదన్నావిడ...' ఉన్న ట్టుండి కూనిరాగం కాస్త మధ్యలోనే ఆగి పోయింది. ముందుకువేసిన కుడికాలు నో అరటి తొక్కపైపడి బారెడుదూరం పోయి చటుక్కున ఆగిపోయింది. అతని తల టక్కున భూమిని ముద్దెట్టుకొని విలిచి పోయింది. చేతిలోని పుస్తకాలు చెల్లా చెద రుగా పడ్డాయి. అతనుమాత్రం వో రెండు క్షణాలు రోడ్డు కడ్డంగా ఉండిపోయాడు.

జోగారావు భారంగా కళ్ళెత్తి చూశాడు. కళ్ళు బైర్లుకమ్మి వో క్షణం ప్రపంచం పచ్చగా కన్పించింది. మరుక్షణం బాధగా మోకాలు పట్టుకొని లేచి నిల్చున్నాడు. ఎవరైనా చూస్తున్నారేమోనని వెనక్కుతిరిగి చూచి, ఎవరూ లేనందుకు సంతోషించాడు. క్రిందవున్న పుస్తకాలు తీసుకుంటూ ముందుకు చూచాడు.

ముందు నడుస్తున్న ఆ రెండుజడ లమ్మాయి అతనివైపుచూచి నవ్వుతూంది. 'తగినశాస్తి జరిగింది కదూ?' అన్నట్టుం దామె నవ్వు.

అతని ఒళ్ళంతా తేళ్ళు జెర్రులు ప్రాకి నట్లైంది. హృదయం భాస్వరంలా ఒక్క సారిగా భగ్గుమంది. అవమానంతో ముఖం ముడుచుకుపోయింది.

ఛ! ఛ! ఎంత అవమానం. తనికిం డే ఎందుకు పడాలి? ఆ అరటి తొక్క ఆన కాలిక్రిందనే పడాల్నా తన ఖర్మ కాకుంటే! అయినా తిన్నవాడెవడో ప్రక్కన వేయ కూడదూ, నడిరోడ్లో వేయకపోతే! ఇడి యట్! కల్చర్‌లెస్ బ్రూట్! అరటి తొక్క వేసినవాణ్ణి కసితీరా తిట్టుకుంటూ ముందుకి చూచాడు.

ఆ అమ్మాయి వెళ్ళిపోతూంది. కాలేజీ లోపలికెళ్ళి కనుమరుగైంది. కాని ఆమె ఆకారం అతని కళ్ళముందు కన్పిస్తూంది. ఆమె నవ్వు చెవుల్లో ప్రతిధ్వనిస్తూంది.

ఆనాడు స్వయంవరంలో విల్లెక్కు పెట్ట లేక పడిపోయిన రావణుని చూచి సీత నవ్విన నవ్వు. మయసభలో కాలుజారిన దుర్యోధనుని అవమానపరచిన ద్రౌపది నవ్వు — ప్రస్తుతం తన్ను చూచి ఆ అమ్మాయి నవ్విన నవ్వు—

'భారత రామాయణాలలో యుద్ధాలకి

కారణం నవ్వే!' ఎక్కడో చదివిన వాక్యాలు గుర్తొచ్చాయి గోపికి. కాని తనేం చెయ్యగలడు. ఏమని ప్రతీకారం తీర్చుకోవాలి? హాఁ...ఎలాగో ప్రతీకారం చెయ్యాలి. ఎలాగా? ఆలోచిస్తూనే వెనక్కు తిరిగాడు. కాలేజీ కెళ్ళటం మానుకుని రూం వైపు నడిచాడు.

'ఏరా జోగీ! ప్రైవేట్ క్లాసని ఏడు గంటలకే వెళ్ళి ఇప్పుడే వచ్చావేం? కాలేజీ కెళ్ళలేదూ?' అన్నాడు గోపీ అతని వైపు ఆశ్చర్యంగా చూస్తూ.

'ఆఁ! ఏదో ఎంగేజిమెంటు గుర్తొచ్చి తిరిగొచ్చుంటాడు.' ఇంకో ఫ్రెండు అందుకున్నాడు.

జోగారా వివేవీ పట్టించుకునే స్థితిలో లేడు. మౌనంగా వెళ్ళి వో ఈజీచైర్‌లో కూర్చుని ఆలోచిస్తున్నాడు. ఎప్పుడూ ఏదో వెకిలిగా నవ్వుతూ గలభా చేస్తుండే వాడల్లా ఒక్కసారి మౌనవ్రతం పాటించటం చూసి అక్కడున్న వాళ్లంతా ఆశ్చర్య పోయారు. వాడిపోయిన వంకాయలా ముడుచుకుపోయిన అతని ముఖాన్ని చూస్తే గోపీకి జాలేసింది. ఏదో సమ్‌తింగ్ జరిగుంటుందన్న ఉద్దేశ్యంతో వాడి దగ్గరగా వెళ్ళి 'ఒరేయ్! ఏం జరిగిందో చెప్పరా! స్నేహితుడ్ని నాకు చెప్పటాని కెందుకురా జంకుతావ్?' అన్నాడు గొప్ప సానుభూతి చూపుతున్న వాడిలాగ.

ఆ మాటతో పాపం జో గా రా వు కరిగిపోయాడు. కరిగి నీరై వో మాదిరి ఏడుపు ముఖం పెట్టి 'ఒరేయ్! నా కవమానం జరిగిందిరా' అన్నాడు.

'ఏమిటీ? నీ కవమానమా? ఎన్ని గుండెలు. ఎవడా దురాత్ముడు? చెప్పు! వాడ్నిప్పుడే...' అన్నాడు గోపీ సినిమా డైలాగ్స్‌లా.

'వాడు' కాదురా 'ఆమె' అంటూ జరిగినదంతా తు. చ. తప్పకుండా చెప్పాడు. ప్రతీకారానికో మార్గం చెప్పమన్నాడు కూడా వాళ్ళని.

కథంతా విని వాళ్ళ గొల్లున నవ్వేసరికి జోగారావుకు ఒళ్ళు మండిపోయింది.

'ఒరేయ్! ఏమిటీటా వెధవల్లారా, ఎందుకురా అలా నవ్వుతారు? ముందు నే నడిగింది చెప్పండి. ప్రతీకారం ఏం చెయ్యమంటారో చెప్పండి. ఆ తర్వాత నవ్వదాళా చూపిద్దా గాని' అన్నాడు ఆవేశంగా. అతనేం మాట్లాడుతున్నాడో అతనికే తెలీటం లేదు.

'హోరేయ్ జోగీ! అయితే ఏదో ఒకటి చెయ్యాల్సిందేనంటావా?' అన్నాడు గోపీ దని అతనికి దగ్గరగా వెళ్తూ!

'తప్పకుండా చెయ్యాల్సిందే'

'అయితే నే చెప్పినట్లు చేస్తావా?'

'వో. యస్. త్వరగా చెప్పు' ఆతృతగా అడిగాడు.

'అయితే నువ్వా అమ్మాయిని వెంటనే ప్రేమించెయ్!' అన్నాడు గోపీ సీరియస్‌గా.

'ఏమిటీ?' తెల్లబోయాడు జోగారావు.

'అవున్రా! ప్రేమించడమంటే ఏమను కున్నావ్? ఆ అమ్మాయిని బుట్టలో వేసు కోటం అన్నమాట. నీ ప్రేమ సక్సెస్ అయిందా ఆ అమ్మాయి నీకు లొంగి పోయినట్టే. అప్పుడు పర్మనెంట్‌గా ఆమె మెళ్ళో తాళి గట్టి, లైఫ్‌లాంగ్ ఆమె జీవితాన్ని నీ చెప్పుచేతల్లో ఉంచుకోవచ్చు. దిస్ ఈజ్ ఇన్‌డైరెక్టు ప్రతీకారం. శకుని మామ చూపిన మార్గంరా యిది.'

'అయితే ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తుందంటావా?' గోపీ ముఖంలోకి చూస్తూ అనుమానంగా అడిగాడు.

'ప్రే మి స్తుం దం టా వా ఏమిటి, ప్రేమించి తీరుతుంది. ఎందుకంటావా, నువ్వు పడినప్పుడు నీ అవస్థ చూచి ఆమె నవ్వినా మనస్సులో జాలిపడి వుండాలి. ఒక వేళ అలా జాలి కలిగుంటే పిట్ట వలలో పడ్డట్లే! 'జాలి ప్రేమకి మొదటిమెట్టు' అన్నారందుకే. మరి అసలింతకూ ఆ అమ్మాయి ఎవర్రా?'

'ఎవరో ఏమిటి ఫస్ట్ ఇయర్‌లో ఉండే శ్యామల. సన్నగా, ఎర్రగా ముఖానికో అంగుళం మందం రోజ్ పౌడర్ పులుము కొస్తుందే, ఆవిడ. అందరూ 'పోర్షియా' అంటుంటారు చూడు, ఆ అమ్మాయేరా' చెప్పడం ముగించి ఉన్నట్టుండి లేచి నిల్చున్నాడు జోగారావు. 'ఇప్పుడే వస్తా' అంటూ ఒక్క ఉదుటున బైటకు నడిచాడు.

'బ్రైయువర్‌బెస్ట్ విష్ యు గుడ్ లక్' నవ్వుతూ అన్నాడు గోపీ.

'ఒరేయ్! ఒళ్ళు జాగ్రత్తరోయ్!' యింకో ఫ్రెండు అరిచాడు.

గదికప్పు లేచిపోయేట్లు నవ్వుతున్నారంతా. కాని జోగారావు అప్పటికే గది దాటి చాలదూరం, వాళ్ళ నవ్వులు వినిపించ నంత దూరం వెళ్ళిపోయాడు.

జోగారావు ప్రతీకారానికి ప్రారంభించిన ప్రేమ, కొద్దిరోజులకు అలవాటుగా తయారైంది. ఒక్కరోజామె కన్పించకుంటే అతని హృదయం విలవిల్లాడి పొయ్యేది. అప్పుడప్పుడతని కలలో కన్పించటం ప్రారంభించిందామె. ఇవన్నీ చూచి తను నిజంగా ఆమెను ప్రేమిస్తున్నట్టు నిశ్చయించు కున్నాడు—

అదిమొదలు జోగారావు ఆ అమ్మాయికి జీతంలేని బాడీగార్డు, ప్రమోషన్‌లేని సీ. ఐ. డి. ఆమె ఇల్లెక్కడో కనుక్కున్నాడు. ఆ అమ్మాయి తమ్ముడ్ని పరిచయం చేసుకుని, కాఫీహోటళ్ల చుట్టూ తిప్పి, రెండు సిని మాలు చూపించి కాకాపట్టాడు. అతని ద్వారా వాళ్ళింటి విషయాలన్నీ సేకరించాడు. ఆ అమ్మాయి ఎప్పుడెక్కడి కెళ్లేది ముందు గానే తెలుసు కుంటున్నాడు. ఆవిడ సినీ ప్రోగ్రాంలు అతనికి కరతలామలకం. ఆఖరకా అమ్మాయికి ఎన్నిరంగుల్లో ఎన్నిబట్ట లున్నాయోకూడా కంఠతా పేశాడు. ఎంత చేసినా అతని శ్రమంతా వృథా అయి పోతూంది. ఒక్కసారైనా ఆమె అతనితో మాట్లాడిందిలేదు. ఎన్నోసార్లు పలకరించా లని ప్రయత్నించాడు. కాని ధైర్యం చాలటంలేదు.

ఒకరోజు...

సాయంకాలం కాలేజీ వదలగానే ఆమె వెనక న డ క సా గిం చా డు. నడుస్తూనే ఆ మె తో ఏం మా ట్లా డా లో ఆ లో చిం చా డు. రూం లో బైహార్ట్ చేసి, రిహార్సల్ వేసిన డైలాగ్స్ ఒక్కసారి నెమరు వేసుకున్నాడు. గట్టిగా ఊపిరి పీల్చి, గుండె మీద చెయ్యివేసుకుని ఆమెను సమీపించాడు. ప్రక్కనే నడుస్తూ ఆమె వైపు తిరిగి 'ఏవండీ!' అన్నాడు.

కాని శబ్దం బయటికి రాలేదు. కంఠం లోనే ఆగిపోయింది. మరల ప్రయత్నపూర్వకంగా పిలిచాడు.

ఆమె తిరిగి చూచింది.

ఎవరైనా వస్తున్నారేమోనని నాలుగు వైపులా చూశాడు. ఎవరూ రావటం లేదు. ఒక్కసారి గొంతు సవరించుకుని 'మీతో కొంచెం మాట్లాడాలి' అన్నాడు మెల్లగా తడబడుతూ.

ప్రేమొద్దు బాబోయ్

'ఆఁ! ఏమిటి?' అందామె రోడ్డు ప్రక్కగా నిల్చొని ప్రశ్నార్థకంగా అతని వైపు చూస్తూ.

ఆమె ఫీలింగ్స్ చూస్తే ఏ మూడ్‌లో ఉందో అర్థం కాలేతనికి. ముఖంలో ఏ భావాలూ చదవలేక పోతున్నాడు. ఏమీ తోచక ఆమె శరీరం వైపు 'ఎక్స్—రే' కళ్ళతో చూస్తూ నిల్చున్నాడు.

చక్కని కోలముఖంలో యువకుల్ని ఉత్తెక్కించే రెండందమైన కళ్ళు. సంపెంగ పూవులాంటి నాశిక. గులాబి రంగు చెక్కిళ్ళు. ఎర్రని పెదాలు. మాట్లాడి నపుడు మిలమిలా మెరిసే తెల్లని పలువరస. మెడలో సింపుల్‌గా వో డాలర్ చైన్. ఓహ్! అజంతా శిల్పాలకు తీసిపోని అందం ఆమెది. సాయింకాలపు నీరెండలో పసిడి బొమ్మలా మెరిసిపోతూంది. ఆమెనంత దగ్గరగా చూడటం అదే మొదటిసారి కావటం వలన ముగ్ధుడై, ఆశగా చూస్తున్నాడామె వైపు —పసిపిల్లవాడు మిఠాయి పొట్లం వంక చూస్తాడే, అట్లా!

'ఏమిటో త్వరగా చెప్పండి. నేవెళ్ళాలి' ఆమె ముఖంలో చిరుకోపం కన్పిస్తూంది.

మైమరచి అలాగే చూస్తున్నవాడల్లా ఉలిక్కిపడ్డాడు. ఏదో చెప్పాలనుకున్నాడు. ఒక్కమాటలో చెప్పాలనుకున్నాడు కానీ ఏమీ చెప్పలేకపోతున్నాడు. రూంలోచేసిన రిహార్స లంతా వేస్టయింది. ఒక్క డైలాగూ జ్ఞాపకం రావటం లేదు. అతనికి ముచ్చెమటలు పోశాయి. క్రొత్తగా ఉద్యోగంలో చేరి మొదటిసారిగా క్లాసులో అడుగు పెట్టిన లెక్చరర్‌లా ఉందతని పరిస్థితి.

'ఏమిటలా తెల్లబోయి చూస్తున్నారు' అందామె పక పకా నవ్వుతూ. నవ్వుతూంటె ఆమె చెవుల రింగులు తమాషాగా కదులుతున్నాయ్!

జోగారావు బుర్ర గోక్కుంటూ ఆమె వైపు చూచి పళ్ళికిలించాడు, పేక ముక్క లోని జోకర్ బొమ్మలా.

'అయితే ఆలోచించుకోండి. తర్వాత చెబుదురుగాని' ఆమె వెళ్ళిపోతూంది.

'అది కాదండీ' అన్నాడు మెల్లగా. కాని ఆమె అప్పటికే ఆ మాట విన్పించనంత దూరం వెళ్ళిపోయింది.

వచ్చిన అవకాశాన్ని వదలుకున్నందుకు తన్ను తనే తిట్టుకున్నాడు. ఛ! వెధవనోరు ఒక్క మాటయినా పెగల్లేదు. అయినా' గుండెలెంత వేగంగా కొట్టుకున్నాయెందుకు? ఔను మరి. ఆ పరిస్థితి అలాంటిది. మౌనంగా సరిపెట్టుకున్నాడు. ఏది ఏమయినా ఆమె నవ్వుతూ మాట్లాడి నందుకు సంతోషించాడు. ముందు ముందు తన విజయానికి ఆనవ్వు నాందీగా ఊహించుకుని మురిసిపోయాడు. వెంటనే రూంకెళ్ళి 'పిట్ట వలకు దగ్గరగా వచ్చిందనీ, తప్పక పడుతుందని బల్లగుద్ది చెప్పేశాడు రూం మేట్సుకు.

ఆరాత్రి అతనికో అందమైన టెక్నీ కలర్ కల వచ్చింది. శ్యామల హీరోయిన్ అయినట్లు, అతడు హీరో అయినట్లు రెండు డ్యూయెట్లు కూడా పాడేశాడు కలలో. మొత్తం మీద ఆరాత్రి హాయిగా నిద్రపోయాడు—

...రెండునెలలు గడిచాయి...

ఈరెండు నెలలూ మనవాడి దినచర్య మూమూలే. ఏం మారలేదు. పరీక్షలు దగ్గరకొస్తున్నా లెక్కచెయ్యక ఊహల్ని ఆమెచుట్టూ త్రిప్పుతూ గడిపేస్తున్నాడు. ఆశతో జీవిస్తున్నాడు.

ఆరోజు ఆదివారం—

సాయంకాలం సరదాగా రోడ్డమ్మట నడుస్తున్నవాడల్లా ప్రక్కనున్న పార్కులోని కప్పుడేవెళ్ళిన వో అమ్మాయిని చూచి చటుక్కున ఆగాడు. 'ఎవరుచెప్మా! శ్యామలలా ఉందే!' అనుకుంటూ పార్కువైపు నడిచాడు.

అవును నిస్సందేహంగా ఆమే! ఆమె ప్రక్కనే యింకో నవదేళ్ళ కుర్రాడున్నాడు. వాళ్ళిద్దరూ పార్కు వో మూలగా వెళ్ళి, గుబురుగా ఉన్న క్రోటన్స్ మధ్య పచ్చికపై కూర్చున్నారు.

ఆమెను చూస్తూనే జోగారావుకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. ధైర్యం చేసి దగ్గరకెళ్ళి 'హలో! మీరిక్కడున్నారా? కులాసానా?' అన్నాడు పాత పరిచయస్తుడు మల్లే.

ఆమె మౌనంగా ఒక్కసారి అతనివైపు చూచి, ప్రక్కనున్న కుర్రాడితో ఏదో చెబుతోంది.

అది చూచేప్పటికి జోగారావు బుర్రకు వో ఐడియా వెయ్యి కిలోమీటర్ల వేగంతో వచ్చి తాకింది.

శ్యామల ప్రక్కనున్న కుర్రాడి వైపు చూస్తూ 'ఇలారా బాబూ' అన్నాడు ముద్దుగా. వాడు తటపటాయిస్తూ శ్యామల వైపు చూచేసరికి 'పర్వాలేదు. రా బాబూ! మాట చెబుతాగా' అన్నాడు ఆప్యాయంగా.

ఆ అబ్బాయి బెదురుతూనే అతనికి దగ్గరగా వచ్చాడు.

వెంటనే జోగారావు రెండు చేతులతో కుర్రాడ్ని చుట్టేశాడు. నవ్వుతూ వాడి ముఖంలోకి చూచి, ఆమె చూడకుండా జేబులోంచి వోపావలా తీసి వాడి చేతిలో పెట్టి 'గేటువద్ద వేయించిన వేరుశెనగపప్పు లున్నాయి కొనుక్కోపో బాబూ!' అన్నాడు మెల్లగా వాడ్ని విడిపిస్తూ.

సంతోషంతో పరుగెడుతున్న కుర్రాడికి శ్యామల పిలవటం కూడా విన్పించలేదు.


'చాకు'లా పనిచేసిన మెదడును మెచ్చుకుంటూ, హుషారుగా కొంచెం ముందుకెళ్ళి ఆమెకు దగ్గరగా వో చిన్న పోజిచ్చి నిల్చున్నాడు.

ఉపోద్ఘాతం ఎలా ప్రారంభించాలా అని కాస్త తికమకపడి, చివరకు 'ఏమండీ! చాల రోజుల్నుండీ మీతో కొంచెం మాట్లాడాలనుకుంటున్నాను— అహా ... మాట్లాడటం కాదులెండి, మీతో వో విషయం చెప్పాలి. విషయమేమిటి నాతలకాయ్ — మీ మనసు తెలుసుకుని...'

ఆమె మధ్యలోనే అందుకుని 'మీరు చెప్పబోయేదేమిటో నాకు బాగా తెలుసు. ఎందుకు వృధాగా శ్రమపడతారు. వెళ్ళండి' అంది మామూలుగా.

ఆమె మూడ్ చూస్తే అతనికెక్కడలేని ఉత్సాహం వచ్చింది.

'అయితే, మీకంతా తెలుసన్నమాట. యిహ వినండి. నాపేరు ఎ. జె. రావు. అంటె అవనిగడ్డ జోగారావు. అమ్మా నాన్న ముద్దుగా 'జగ్గూ' అంటారు. చనువున్న స్నేహితులు మాత్రం 'జోగీ' అంటారు. చదువుతున్నది ఫైనలియర్. స్వగ్రామం నెల్లూరు. చాలరోజుల్నుంచి మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మామూలుగా కాదు. గాఢంగా! నా ప్రేమ కాన్సెంట్రేటెడ్ యాసిడ్ లాంటిది. కాగితాలు, గోడలు ఖరాబు చేసే పద్యాలుగు వ్రాసేట్లు ప్రేమకాదు నాది. అసలు సిసలైననన్నె బంగారంలాంటిది. అందుకే మీతో ముఖాముఖీ చెబుతున్నాను.'



కంశలా పెట్టేన వాడత్నే ఒక్కో వాక్యాన్ని నిడగిడా చెప్పేస్తున్నాను.

'ఎక్స్‌క్యూజ్ మీ రావుగారూ! మీరొక్కరు ప్రేమిస్తే సరా? నేను ప్రేమించక్కర్లే?' కో మాదిరి వ్యంగ్యంగా అందామె.

'అయితే మీరూ ప్రేమించండి. కొంచెం నిదానంగా ప్రేమించినా ఫర్వేదులెండి' అన్నం అక్కినేని ఫోజులో చూశాడామెను.

'అబ్బబ్బ! ఏమిటీగోల! ముందు మీరిక్కడ్నుంచి వెళ్లండి!' చిరాగ్గా అందామె—

ఆమె చిరాకు చూసి కాస్త జంకినా, ఆమె ముఖం చూస్తే హుషారొచ్చిందతనికి—

'శ్యామా! నువ్వే అలాగంటే ఎలాచెప్పు? నువ్వులేకుండా నేను...' డైలాగ్ మధ్యలోనే 'కట్' అయింది—

'యూ ఫూల్, షటప్! ఏమిటా చనువు? మర్యాద తెలీదూ? ముందిక్కడ్నుంచి వెళ్తావా లేక నలుగుర్ని...' ఖస్సుమంటూ లేచి నిల్చుందామె. నాగులా బుసకొడుతూంది.

ఆమె కళ్లల్లో మెరుపు చూడలేక తల వంచుకున్నాడతను. షడన్ వేంజికి అదిరి పోయాడు. 'అవును ఆడవాళ్లెప్పుడూ మొదట్లో యింతే. ముందు 'హీరో'ని 'హీరోయిన్' నానా అగచాట్లూ పెట్టి, దండాలంగా తిట్టేసి, ఆఖరికి హీరో కౌగిట్లో కరిగిపోవటం తనెన్ని సినిమాలలో చూళ్లేదూ?' ఈ ఆలోచన రాగానే ఓ నిశ్చయానికొచ్చాడు.

ప్రేమొద్దు బాబోయ్

'సారీ. శ్యామలాదేవిగారూ! త్వరపడ్డాను.' అన్నాడు కంఠాన్ని వీలైనంత తియ్యగా మారుస్తూ.

'సారీ' అట 'సారీ'—పీడ గోరి!' మనసులోనే గొణుక్కుందామె. అటూ ఇటూ చూస్తూ కుర్రాడ్ని వెతుకుతూంది.

'మీరు సరేనంటే మ్యారేజి చేసుకుందాం' ఆశ చంపుకో లేక ఆఖరిసారిగా అన్నాడు.

'అలాగా?' అందామె వ్యంగ్యంగా అతని వైపోసారి చూసి చిన్నగా నవ్వి.

ఆ నవ్వుతో మనవాడు పూర్తిగా 'ఐస్' పోయాడు. ఆమె మూడ్ క్షణ క్షణానికి మారుతున్నందుకు ఆశ్చర్య పోయాడు.

'నిజం శ్యామా! ఇప్పుడే రిజిష్టరు మ్యారేజి చేసుకుందాం పద!' ఆమె వైపోక 'రొమాంటిక్ స్మైల్' విసిరి హుందాగావెళ్లి ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

'అంతకన్నానా!' అందామె మెల్లగా చెయ్యి విడిపించుకొని వెనక్కు జరుగుతూ.

మిస్టర్ ఎ. జె. రావ్ ఎగిరి గంతేశాడు. కోరిక తీరినందుకు మనసులోనే దేముళ్లకు దణ్ణం పెట్టాడు. తన్మయత్వంతో ఓ క్షణం కళ్లుమూసుకున్నాడు. అంతే...

స్పుట్నిక్ వేగంతో ఏదో వస్తువతని చెంపను తాకింది. బిత్తరపోయి కళ్లు తెరిచాడు.

ఆమె చరచరా నడిచిపోతూంది.

'ఇదే నీకు నా ప్రేమ కానుక. మంచిగా చెపితే వింటావనుకున్నాను. లేకుంటె మొదట్నే ఈపని చేసేదాన్ని. ఇంకెప్పుడైనా యిలాంటి పిచ్చివేషాలు వేశావా... జాగ్రత్త! మా నాన్నతోచెప్పి నీ ఒళ్ళు...' ఉరుములా ఘర్జిస్తూంది. ఒక్కసారి చురుగ్గా వెనక్కు చూచి, అప్పుడే వచ్చిన కుర్రాడ్ని వెంటతీసుకుని, లక్ష్మణునిచే పరాభవించబడ్డ శూర్పణఖలా విసురుగా వెళ్లిపోతూందామె—

ఆమె వెళ్లిపోతుంటే గుడ్లప్పగించి చూస్తూ నిల్చున్నాడు జోగారావు— ఏం చెయ్యాలో తోచక పిచ్చిగా జుట్టు పీక్కున్నాడు —

'ఇడియట్! ప్రేమట—ప్రేమ. పనిలేని ప్రతివాడికీ ప్రేమించటం ఓ ఫ్యాషనయింది' ఆమె మాటలు విన్పించీ విన్పించనట్లుగా గాలిలో ప్రతిధ్వనిస్తున్నాయ్! ఇక వినలేక చెవులు గట్టిగా మూసుకున్నాడు. నిలువునా సల్ఫ్యూరిక్ యాసిడ్‌లో ముంచి నట్లుందతని స్థితి.

రూంకెళ్లి జరిగిందంతా చెప్పాడు గోపీకి. అంతా విని 'ఏమో బాబూ, ఆ అమ్మాయేమో నీకు దక్కేట్లులేదు. నువ్వా అమ్మాయిని మర్చిపోవటం మేలనిపిస్తూంది. అందులో వాళ్ల నాన్న అట్టే మంచివాడు కాదట' అన్నాడు గోపీ నిరాశగా నిట్టూరుస్తూ.


గోపీ మాటలతో జోగారావు పెట్రోలియం తీగలా మండిపడ్డాడు.

'ఛీ! ఛీ! అంతా వెధవలు— అసలీ ప్రపంచంలో ఎవరినీ నమ్మకూడదు — ఫ్రెండ్స్ నసలే నమ్మకూడదు. ముందేమో 'దిగు—దిగు' అంటూ రంగంలోకి దింపుతారు. వ్యవహారం ఏమైనా బెడిసికొట్టిందా, అంతే! చచ్చుకబుర్లు చెప్తూ తలోదారిన మెల్లగా జారుకుంటారు. ఒరేయ్! గోపీ! నేను సక్సెస్ అయ్యుంటే 'ఒరేయ్ జోగీ నేను ఇచ్చిన సలహా కద్రటా?' అంటూ నువ్వో కాలరెత్తేవాడివి కదూ?'

ఆవేశంగా మాట్లాడుతున్న జోగారావు వైపు గుడ్లప్పగించి చూస్తుండిపోయాడు గోపీ—

* * *

పరీక్షలయిపోయాయి. సుమారుగా



ప్రాణమున్న తృప్తితోనే సెలవులకు ఇంటికి వెళ్ళాడు జోగారావు.

ఒకరోజు శుభముహూర్తాన వాళ్ళ నాన్న జోగారావును దగ్గరకు పిల్చి 'ఒరేయ్ జగ్గూ! మీ అమ్మ నీకు పెళ్ళిచేయాలని తొందరపడుతోందిరా' అన్నాడు.

ఆ మాటతోకూడ జోగారావు సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు. సూటిగా తండ్రి వైపు చూడలేక మౌనంగా తలవంచుకున్నాడు.

'మొన్న ఒక సంబంధం వచ్చింది. ఆనందరావుగారని పెద్ద వకీలు. బాగా డబ్బున్నవాడు. అమ్మాయి కూడా చాల బాగుంటుంది. అన్నీ మాట్లాడుకోవటం కూడా పూర్తయింది. ఇక నీవు అమ్మాయిని చూచి సరేనంటే ముహూర్తం పెట్టేస్తాం. పెళ్ళిచూపులకు ఈరోజే బయల్దేరి వస్తున్నామని నిన్న వాళ్ళకు టెలిగ్రాం కూడా యిచ్చాను.'

'అప్పుడే నా పెళ్ళికేం తొందరొచ్చింది నాన్నా! రిజల్టు వచ్చింతర్వాత...' ఇంకా ఏదో చెప్పబోయాడు జోగారావు.

'ఛీ! వెధవ రిజల్ట్సు — వస్తేమాత్రం మార్చేమన్నా పాసయి ఏడుస్తావా ఏమ నాన్నా? అందుకేరా రిజల్ట్సు రాకముందే అన్నీ ఫిక్సయిపోవాలి' గీతా రహస్యం చెప్పుతున్నట్లుగా చెప్పాడు వాళ్ళ నాన్నగారు —

చాలకుంది చదువుకునేప్పుడే పెళ్ళి సంబంధాలు ఎందుకు చూస్తున్నారో పూర్తిగా అర్థమైంది జోగారావుకు. తండ్రి చెప్పిందీ ఒక పాయింట్‌గానే తోచింది. మరుక్షణం శ్యామల అతని మనస్సులో మెదిలింది. ఏదో చెప్పాలని తలెత్తి వాళ్ళనాన్నగారి వైపు చూశాడు—కాని, ఎలా చెప్పాలో అర్థం కాలేదు—

'సాయంకాలం మూడుగంటలకు ప్రయాణం. సిద్ధంగా ఉండు' జోగారావు జవాబుకు ఎదురుచూడకుండా లోపలికెళ్ళిపోయారు వాళ్ళనాన్నగారు.

'రేయ్ జగ్గూ! త్వరగా తెమిలిరా! మరలా రాహుకాలం వస్తుంది' కారులో కూర్చుంటూ కేకేశాడు వాళ్ళనాన్నగారు —

జోగారావు మెల్లగా, కొత్త పెళ్ళికూతురులా కారు దగ్గరకు వచ్చాడు. తండ్రికి ఏమేమో చెప్పాలని, ఎలాగైనా ఈ ప్రయాణం ఆపు చెయ్యాలని అతని మనస్సు ఆరాట పడుతోంది. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. చివరకు ధైర్యంచేసి 'అది_కాదు నాన్నా...' అనుగుతూ తండ్రి

ముఖంలోకి చూశాడు. అంతే! పిల్లేటి కొమ్ముల్లా వంకర్లు తిరిగిన ఆయన గుబురు మీసాలు చూసేసరికి నోట మాట రాక మెల్లగా వెళ్ళి కార్లో కూర్చున్నాడు. కారు కదిలింది—

'ఏయ్ డ్రైవర్! అక్కడే! ఆ పెద్ద మేడ దగ్గరే ఆపు'

కళ్ళు మూసుకొని కలలు కంటున్న వాడల్లా తండ్రి మాటంతో ఉలిక్కిపడ్డాడు జోగారావు. అప్పటికే కారు ఆ మేడ ముందాగింది.

యథాలాపంగా కారు దిగి, చుట్టూ వోసారి పరికించి, ఆ మేడవైపు చూశాడు జోగారావు. అతని గుండె జల్లుమంది.

'నాన్నా...' అన్నాడు జోగారావు గుడ్లు తేలేసి, వాళ్ళ నాన్న వైపు చూస్తూ.

ఏమిటన్నట్లు చూశారాయన.

'ఇక్కడెందుకు కాపారు నాన్నా? ఇది... ఇది...' మాటలు తడబడ్డాయి.

'ఏమిట్రా? ఆనందరావుగారిల్లిదే!' అంటూ ఆ మేడవైపు వోసారి పరిశీలించి చూసి, 'మేడ చాల బాగుంది కదూ?' అన్నారాయన కొడుకువైపు చూస్తూ.

జోగారావుకు ఏం చెయ్యాలో తోచలేదు. 'బాగుంది నాన్నా! మేడ చాల బాగుంది. ఇక యింటికి వెళ్దాం పదండి.'

'అదేమిట్రా? ఇల్లు చూసి పెళ్లి చేసుకుంటావా ఏం? పిల్లను చూడక్కర్లా?'

'వద్దు నాన్నా! వద్దు!' తెలిని భయ

ప్రేమెద్దు బాబోయ్

మేదో ఆవహించిం దతన్ని.

'ధైర్యాన్ని పుంజుకుని లోపలికి పద!' కొడుకు వైపు గుడ్లురిమి చూసి, ముందుకు నడిచాడు—

జోగారావుకు తండ్రిని అనుసరించక తప్పలేదు—

అనుకోకుండా జరిగిన సంఘటనకు అదిరిపోయాడు జోగారావు. వైద్యుడు చెప్పిందీ, రోగి కోరిందీ ఒకటైనందుకు తన మనసు సంతోషంతో ఉరకలు వేసింది. కాని, ఏదో అర్థం కాని భయం. తేలిపోని అనుమానాలు—

ఆ అమ్మాయి ఇప్పుడు తన్ను చూస్తే, ఏమనుకుంటుందో! తనను అసహ్యించుకుంటుందేమో! ఈ పెళ్ళికి ఒప్పుకోదేమో! అతని మెదడు ఆ తర్వాత ఆలోచించలేకపోయింది.

'ట్రే'లో కాఫీ తెచ్చి టీపాయ్ మీద ఉంచి వొయ్యారంగా నిల్చున్న శ్యామలవైపు కన్నార్పకుండా చూశాడు జోగారావు. ఇంతకీ ముందెన్నోసార్లు ఆమెను చూశాడు. కాని అప్పుడు చూడటానికీ ఇప్పుడు చూడటానికీ చాల తేడా వుంది. ఒక సామాన్య ప్రేక్షకుడుగా, ఆశతో, అందని మాని పండులాగ చూసేవాడప్పుడు...కాని...ఇప్పుడు...? గాంభీర్యంతో, ఇంటర్వ్యూలో అభ్యర్థిని సెలెక్ట్ చేయబోతున్న ఆఫీసర్ హోదాలో చూస్తున్నాడు—

ఆమె మెల్లగ తలెత్తి క్రీగంట అతని వైపు చూసింది.

ఆ చూపుతో మనవాడి గుండె కాస్త ఆగి, మరలా కొట్టుకోటం ప్రారంభించింది.

ఆమె ముఖంలోకి చూస్తూ మనసులోని భావాలు పసికట్టెయ్యాలని విశ్వప్రయత్నం చేశాడు. కాని, లాభం లేకపోయింది. ఆమె ముఖంలో ఏ భావాలూ చదవలేకపోయాడు. ఒక అపరిచిత వ్యక్తిని చూసినట్టే, అతన్ని చూసిందామె. ఇంతకు ముందెప్పుడూ చూడనట్లు క్రొత్తగా తన వైపు చూస్తున్న ఆ అమ్మాయిని చూసి నిజంగానే ఆశ్చర్యపోయాడు జోగారావు.

ఆ పెళ్లి చూపుల తంతు కాస్త అయిపోయింది.

ఆమె లోపలికెళ్ళిపోయింది. వెళ్తూ వెళ్తూ వో చిరునవ్వు పోరచూపుతో జోడించి, ఒయ్యారంలో రంగరించి, నాజూగ్గా జోగారావు ముఖాన పారేసి మరీ వెళ్లిందామె.

దాంతో మనవాడికి వెయ్యేనుగుల బలం వచ్చింది. చటుక్కున కుర్చీలోంచి లేచి ఆమె వెనుక రెండడుగులువేసి, సమయం— సందర్భం గుర్తురావటంతో మరలావచ్చి యథాస్థానంలో కూర్చున్నాడు.

చెమటలు పట్టిన ముఖాన్ని ఒక్కసారి జేబురుమాలుతో తుడుచుకున్నాడు. తన వైపే చూస్తున్న తండ్రివైపుచూసి చిన్నగా నవ్వబోయి, ఆనందం పట్టలేక పెద్దగా నవ్వేశాడు జోగారావు.

అదృష్టం కలిసొచ్చి జోగారావు కోరిక నెరవేరింది—జాక్‌పాట్ తగిలినట్లు ఫీలయ్యాడతను. వో శుభలగ్నాన శ్యామలమెళ్లో చాలా ముళ్ళు వెయ్యాలనుకుని, పురోహితుడు వారించటంతో మూడు ముళ్ళుమాత్రం గట్టిగా బిగించి మరీ వేశాడు.

ఆ రోజు రాత్రి.....శోభనపుగదిలో......

ఇష్టదైవంకోసం ప్రార్థిస్తూ కూర్చున్న భక్తునిలా ఆమెకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు—అనుకున్నక్షణం రానేవచ్చింది.



జోగారావు నోములన్నీ ఫలించాయి—ఆమె గదిలో అడుగుపెట్టింది.

మునుసిగ్గుతో కుంచించుకుపోతున్న జీవిత భాగస్వామిని సాదరంగా ఆహ్వానించి, మంచంపై కూర్చోబెట్టి, ప్రక్కనే కూర్చున్నాడు జోగారావు—

సిగ్గు బరువుతో వాలిపోతున్న ఆమె తలను మెల్లగా గడ్డం పుచ్చుకుని పైకెత్తి, ఆమె కళ్లల్లోకి చూశాడు...మొదటిరోజు రోడ్డుమీద అల్లరిచేసే కాలేజిపిల్లగా కన్పించిన చిన్నారి. పార్కులో రవుద్రాకారంతో కాళికాదేవి విశ్వరూపం చూపిన అబల. పెళ్లిచూపులలో గంభీరంగా అమాయకంగా కన్పించిన కన్నెపిల్ల, పెళ్లి మంటపంలో సిగ్గు దొంతర్లలోముడుచుపోయిఅసలైనపెళ్లికూతురులా రాణించిన ముగ్ధ. ప్రస్తుతం ఆమె సర్వస్వం తనకర్పించడానికి సిద్ధపడి, భర్త హృదయంలో తలదాచుకోటానికి ఆరాటపడే శ్యామల. ఆక్షణంలో స్త్రీ ప్రకృతంతా—అర్థమైనట్లనిపించింది జోగారావుకు. ఆప్యాయంగా రెండు చేతులూ ఆమె భుజం చుట్టూవేసి తన వైపు త్రిప్పుకుంటూ 'శ్యామ్‌' అన్నాడు మెల్లగా. వెంటనే మరలా ఆమె ముఖంలోకిచూస్తూ 'సారీ! అతి చనువుగా ప్రవర్తిస్తే మరలా నా చెంప వాచిపోతుందేమో!' అన్నాడు తమాషాగా నవ్వుతూ.


'ఛ! అవేం మాటలు' అందామె సున్నితంగా చూపుడువేలు అతని నోటికడ్డం పెడుతూ.

'ఆరోజు ఏదో ఆవేశంలో అలా చేశాను—ఆ తర్వాత చాలా బాధపడ్డాను. నా పొరపాటు క్షమించండి. అయినా, అది ప్రేమ – ఇది పెళ్లి. ఇప్పుడు మీరు నాకు...' ఆమె స్త్రీ అయిపోయింది.

'ఏమిటీ? అది ప్రేమా? ఇది పెళ్లా? అయితే వద్దు. అలాంటి ప్రేమొద్దు బాబోయ్‌!' మనసులోనే అనుకుంటూ ఆమెను హృదయానికి హత్తుకున్నాడు జోగారావు. కాదు – కాదు, ఘనవిజయం సాధించిన మన గ్రేట్ హీరో జోగారావు.

కుతపకాలం

బాపు



బులుసు వేంకటరమణయ్య : ధర్మపథం

అల్లసాని పెద్దనామాత్యుడు మనుచరిత్రలో—ప్రవరుని యింటికి కుతపకాలంలో ఒక సిద్ధుడు వచ్చినట్లు చెప్పియున్నాడు. దాన్నిబట్టే తెలుగువారు కుతపకాలాన్నిగురించి కొంత వినడం, కొంత చర్చించడం జరిగింది. పగలు 15—16 గడియలకాలం కుతపకాలమనీ, రమారమి 12 గం. నుంచి ఒంటిగంటలోపు కాలం (2 గడియలు—అంటే 48 నిమిషాలు) కుతప కాలమనీ గ్రహించాలి.

ఆ సమయంలో సూర్యుడు నడినెత్తికి రావడంవల్ల ఎండ మిక్కిలి తీక్షణంగా ఉంటుంది. అందరికీ ఎక్కువ తాపం కలుగుతుంది.

'కుంయత్రగోపతిరగ్నిభిః
కార్‌స్న్యేన తపతిక్షణే'
సకాలంః కుతపోనామ'

అని తీక్ష్ణకిరణుడైన సూర్యుడు పూర్తిగా తన కిరణములచేత భూమిని తపింపజేసే కాలం కుతపకాలమని చెప్పబడింది.

మరో విశేషం ఏమంటే—

దినానికిఉన్న 60 గడియల్లో, ముప్పయి గడియలకాలం పగలూ, ముప్పయి గడియల కాలం రాత్రిన్నీ. పగటికాలాన్ని పదిహేను భాగాలుగా విభజిస్తే ఒక్కొక్క భాగానికి రెండేసి గడియలు వస్తాయి. ఆ పదిహేను భాగాలకూ వేర్వేరు పేర్లున్నవి.

'రౌద్రః శ్వేతశ్చ మైత్రశ్చ
తథా శారభటః స్మృతః,
సావిత్రో విజయశ్చైవ
గాంధర్వః కుతపస్తథా
రౌహిణేయో విరించశ్చ
సోమోఽథ నిర్ఋతిస్తథా
మాహేంద్రో వరుణశ్చైవ
భటః పంచదశ స్మృతాః

పగటికాలం భాగాలు రౌద్ర, శ్వేత, మైత్ర శారభట, సావిత్ర, విజయ, గాంధర్వ, కుతప రౌహిణేయ, విరించ, సోమ, నిర్ఋతి, మాహేంద్ర, వరుణ, భట నామములు కలవి. ఇవి ఉదయం నుండీ రెండేసి గడియలకు వరుసగా వున్న పేర్లు. ఎనిమిదోది కుతప కాలం. 15, 16 సంఖ్య గడియాల కాలం. ఆ సమయంలో సూర్యుడు భూమిని తీవ్రంగా తపింపజేయడంవల్లనే దానికి కుతపకాలమనే పేరు వచ్చిందట!

కుతపకాలంలో ఇంటికి వచ్చిన వారికి ఆతిథ్యం ఇచ్చితీరాలి. సన్యాసులు, సిద్ధులు, యోగులు, పాంథులు మున్నగువారు కేవలం తిండికోసం ఒకరియింటికి పోరు. ప్రాత:కాలంనుంచీ ప్రయాణం సాగిస్తూ, కుతప కాలానికి చేరిన ఊళ్లో ఒక గృహస్థు ఇంటికి వెళ్లేవారు. వారేమి పెట్టినా తృప్తి పడి, కొంత విశ్రాంతి తీసుకుని తర్వాత మళ్లీ ప్రయాణం సాగించేవారు.

అట్టి సమయంలో వచ్చిన వారిని గృహస్థు ఆదరించక తప్పదు. ఏమంటే—ఆ సమయంలో మరొకవూరు వెళ్లడం సాధ్యం కాదు. ఈ విషయం గృహస్థులకు తెలియనిదికాదు.

సహజంగానే ఉత్తముడైన ప్రవరుడు అట్టి కుతపకాలంలో తన యింటికి వచ్చిన సిద్ధుణ్ణి ఎంతో గౌరవించి, ఆతిథ్యం ఇచ్చాడు! మనుచరిత్ర చదివిన వారికి ఇది బాగా తెలుస్తుంది.

మల్లెలు మరుమల్లెలు

యర్రం చంద్రశేఖరం

జరిగిన కథ

లక్ష్మయ్యగారొక మోతుబరి రైతు. శాంత ఆయనకి ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు లేని మేనల్లుడు రామాన్ని చిన్నప్పటినుంచీ తనే పెంచి పెద్ద చేశాడు. రామం చదువు హెచ్.ఎస్.సి.తో ఆపేసి వ్యవసాయపు పనులు చూసుకుంటాడు. శాంతను కాలేజి చదువుకు పంపిస్తారు. కాలేజిలో ఆమెకి శారద అనే తోటివిద్యార్థిని స్నేహితురాలవుతుంది. శారద విషాదగాథ శాంతను కదిలించి వేస్తుంది. శారదకి ప్రభాకరం పరిచయమవుతాడు. రామం మీద విసుగు చెందిన శాంత సుందరంమీద మోజుపడింది. ఇద్దరూ పెళ్ళిచేసుకోవాలనుకున్నారు. ఈ విషయం విని లక్ష్మయ్యగారు బాధపడ్డారు. రామం ఆతనికి సర్ది చెప్పవలసి వచ్చింది. శాంత ప్రవర్తనకి శారద ఎంతగానో బాధపడింది. రామం పరిస్థితికి ఆమె జాలిపడింది.

16

ఆనాటి సాయంత్రమే ప్రభాకరం వస్తున్నాడు. శ్రీపతిగారి, అన్నపూర్ణమ్మగారి హడావుడి అంతాయింతా కాదు. శారద సాయంతో ప్రభాకరానికి యిష్టమైన పిండి వంటలన్నీ సిద్ధంగాచేశారు అన్నపూర్ణమ్మ గారు.

'అమ్మా శారదా! నీవు, రామం, నీరజ మీరు ముగ్గురూ స్టేషనుకు వెళ్ళిరండి.' ఆదుర్దాతో అన్నారు శ్రీపతిగారు.

'అదేమిటి మామయ్యా? ఇంతగా ఆదుర్దా పడుతున్నావు. నీవు రాకుండా నేనా...? అంది నీరజ చిలిపిగా.

'నేను రాలేనమ్మా! మీరు వెళ్ళిరండి.'

'చూశావా అక్కా! బావ వస్తున్నాడన్న సంతోషంతో మామయ్యకు కాలు, చెయ్యి ఆడడంలేదు. ఉక్కిరిబిక్కిరౌతున్నాడు. అటువంటి దుడుకుభావంలేనే అంత ప్రేమ ఒలకపోస్తున్నాడే...! బావ మంచివాడై నచ్చితే మామయ్యను అసలు మందలించలేమేమో?'

'ఊరుకో నీరజా! పెద్దవారితో ఏమిటా ఎగతాళి' నీరజను మందలించింది శారద.

'పోనీలేఅమ్మా... అంటే అంది' తన మేనకోడలిని ఆప్యాయంగా చూస్తూ అన్నారు శ్రీపతిగారు.

'అక్కా! మరి మనం వెడదామా? మామయ్య రానంటున్నారుకదా!'' అని శ్రీపతిగారివైపు తిరిగి,

'మామయ్యా! టైమౌతూంది. మేము వెళ్ళివస్తాం' అంది నీరజ.

'అలాగే వెళ్ళిరండమ్మా' అంటూ శ్రీపతిగారు డ్రైవరును కేకవేశారు.

అరగంట లేటుగా వస్తూన్న రైలుకోసం ప్లాటుఫారంపైగల సిమెంటు బల్లపై కూర్చొని నిరీక్షిస్తున్నారు నీరజ శారద రామంలు.

'అక్కయ్యా...! రామంగారిదేవూరు?' ప్రశ్నించింది నీరజ.

జవాబు చెప్పింది శారద ఆ ఊరిపేరు విన్న నీరజ 'అలాగా!' అని రామాన్ని ఆదుర్దాగాచూస్తూ 'అయితే మీకు డాక్టరు సుందరం తెలుసా...?' ఉత్సాహంతో ప్రశ్నించింది నీరజ.

'వాడు తెలియకపోవడ మేమిటి? నా బాల్యస్నేహితుడు.' అన్నాడు రామం.

ఇంతలో రైలువస్తూన్న అలజడి ప్లాటుఫారంపై కలిగింది. కూలీల కేకలు ప్రయాణీకుల అలజడి, చాయ్‌వాళ్ళ అరుపులు అంతా గందరగోళంగా ఉంది.

రైలువచ్చి ప్లాటుఫారంపై ఆగినతర్వాత ముగ్గురూ రైలు ఆచివరి నుండి ఈచివరి వరకు రెండుసార్లు తిరిగారు. ఎక్కడా ప్రభాకరం జాడ కనుపించలేదు. నీరజ ప్రత్యేకంగా ఫస్టుక్లాసు, సెకండుక్లాసు కంపార్టుమెంట్లు వెదికింది. లాభంలేక పోయింది.

'ప్రసాద్...! నాన్నగారికి టెలిగ్రాం అందలేదా...? మాకారు డ్రైవరు కనుపించ డంలేదు' విసుగుతో కూడిన చిరుకోపం అతనిమాటలలో సూక్ష్మంగా ధ్వనించింది.

అక్కడికి దగ్గరలో ప్రభాకరానికి వెనుక ప్రక్కగా నిల్చుని అతనికోసమే వేయికళ్ళతో నిరీక్షిస్తున్న శారదకు ఆమాటలు వినిపించాయి.

అప్రయత్నంగా ఆమె నోటినుండి 'చినబాబుగారూ...!' అనేమాటలు వెలువడ్డాయి.

'ఎవరూ...?' అని వెనుతిరిగి చూసిన ప్రభాకరంకళ్ళు ఆనందంలో మెరిశాయి. 'శారద' అతని పెదవులు కదిలి ఆ పదాన్ని ఉచ్చరించాయి.

'మీరా చినబాబుగారూ...? మిమ్మలను యిందాకటి నుండి చూస్తూనే ఉన్నాను. గుర్తు పట్టలేకపోయాము. మీలో ఎంత మార్పు వచ్చింది...' ఆశ్చర్యంగా ప్రభాకరం ముఖంలోకి చూస్తూ అంది శారద.

అంతలో నీరజ, రామం శారద ఉన్న చోటికి వచ్చారు. రామానికి ప్రభాకరం కొత్తకాబట్టి నీరజ వెంట వెళ్ళాడు.

'ఏం బావా...? కాశీ నీరు బాగా ఒంటబట్టినట్టుందే... గిట్టంగా ఊరావు' అని పైకి క్రిందికి ప్రభాకరాన్ని ఎగాదిగా చూస్తూ, అచ్చమైన భారతీయ పౌరునిలా మారావు. నిన్ను రెండుమూడుసార్లు చూసి కూడా గుర్తుపట్టలేక పోయాను'

ప్రభాకరాన్ని ఆ వేషంలో చూసిన నీరజ ముసిముసి నవ్వులు నవ్వసాగింది.

ఇస్త్రీచేసిన తెల్లని ఖద్దరు ధోవతి, ఖద్దరులాల్చీ, పల్చని చెప్పులు, కళ్ళకు చలవజోడు. ఇదీ ప్రభాకరం వేషం.

'నీరజా...! నీవు కూడా వచ్చావా? వీరెవరు?' ప్రశ్నార్థకంగా రామాన్ని చూస్తూ ప్రశ్నించాడు ప్రభాకరం.

ప్రభాకరాన్ని చూసిన రామానికి, శారద వర్ణించి చెప్పిన ప్రభాకరం యితనేనా అన్న అనుమానం వచ్చింది. ఆ ప్రభాకరానికీ, ఈ ప్రభాకరానికీ ఎక్కడా పోలికలు లేవు.

'తీరికగా అన్ని విషయాలూ మాట్లాడుకుందాం. ఒక్కమాటలో నీరిని పరిచయం చేయడానికి వీలుపడదు. అసలే రైలు ఆలస్యంగా వచ్చింది. నిన్ను గుర్తుపట్టేసరికి మరి కొంత ఆలస్యం జరిగింది. ఇంటివద్ద మామయ్య నీ రాకకోసం వేయికళ్ళతో ఎదురుచూస్తూ ఉంటాడు. పద బావా త్వరగా వెడదాం' చిలిపిగా ప్రభాకరాన్ని చూస్తూ అంది నీరజ.

'మాటలు బాగా నేర్చినట్లున్నావే! పద వెడదాం!' అని ప్రసాద్‌వైపు తిరిగి 'కమాన్ ప్రసాద్' అని నీరజవైపు చూపిస్తూ 'నా మేనగోడలు నీరజ. చూస్తున్నావుగా చాలా చిలిపి. ఈమె శారద. ఈమె విషయం నీతో ఒకరోజు చెప్పాను గుర్తుందా...?' అని ప్రసాదుకు నీరజను, శారదను పరిచయంచేసి, 'ఇతను ప్రసాద్! నా స్నేహితుడు' అంటూ వారిద్దరికీ పరిచయం చేశాడు ప్రభాకరం.

ప్లాటుఫారంపై నడుస్తూనే పరస్పరం నమస్కారాలు చేసుకున్నారు. బయటికవచ్చి కారెక్కారు.

బయట కారాగిన శబ్దం వినిపించి హాలులో కూర్చున్న శ్రీపతిగారు, అక్కడే ఉన్న అన్నపూర్ణమ్మగారు గుమ్మంవైపు నాలుగడుగులు వేశారు. కారు దిగి లోపలికి వచ్చిన ప్రభాకరం శ్రీపతిగారికీ, అన్నపూర్ణమ్మగారికీ పాదాలనంటి నమస్కారం చేశాడు. ఒక్కక్షణం వారిద్దరూ ఆశ్చర్యం నుండి తేరుకోలేకపోయారు. తేరుకున్న తర్వాత కుమారుని క్షేమ సమాచారములు అడిగి తెలుసుకున్నారు. కుమారునిలోని మార్పుకు, అతను ప్రదర్శిస్తున్న వినయ విధేయతలకు ఆ దంపతుల కళ్ళల్లో ఆనందభాష్పాలు పాదరసంలా మెరుస్తూ క్రిందికి జారాయి.

'త్వరగా స్నానంచేసి లెమ్ములు నాయనా...! ఎప్పుడనగా భోంచేశావో? మరీ అంతగా చిక్కిపోయావేం బాబూ...? అక్కడ హాస్టలు భోజనం సరిగా పడలేదు కాబోలు' కుమారునిపైగల వాత్సల్యంతో అతని ముఖంలోకి ఆప్యాయంగా చూస్తూ అన్నారు అన్నపూర్ణమ్మగారు.

'నీరజ నన్ను చూడగానే బాగా ఊరానని అంది. నీవేమో చిక్కానని అంటున్నావు' నవ్వుతూ అన్నాడు ప్రభాకరం.

'అదంతేలే బావా...! నీకు దిష్టి తగులుతుందని అత్తయ్య అలా అంది' నీరజ మాటలలో చిలిపితనం నిండి ఉంది:

'ఊరుకోవే! నీవు మరీనూ!' నవ్వుతూ నీరజను మందలించారు అన్నపూర్ణమ్మగారు.

అంతా బిగ్గరగా నవ్వాడు. ప్రభాకరం, ప్రసాద్‌లు స్నానం చేయడానికి లోపలికి వెళ్ళారు. వడ్డన ప్రయత్నాలు చేయడానికి అన్నపూర్ణమ్మగారు వంటింట్లోకి వెళ్ళారు. వారికి సాయంగా శారద, నీరజలు వెళ్ళారు. హాలులో శ్రీపతిగారు, రామం మిగిలిపోయారు. శ్రీపతిగారి ముఖంలో కనుపిస్తున్న ఆనందాన్ని చూస్తూ కూర్చున్నాడు రామం.

* * *

ఒక్కరోజులోనే ప్రసాదు రామంలకు చక్కని స్నేహం కలిసింది. ఇద్దరూ కలిసి ఎటో వెళ్ళారు. ప్రభాకరం తనకు అతి



పెం ల్లైలు...

వీలుగా శారదన్న సెవరితో వారినుండి తప్పించుకున్నాడు. అతను వచ్చినప్పటినుండీ శారదతో ఏకాంతంగా మాట్లాడే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. కాని వీలు చిక్కడంలేదు. ప్రసాద్ రామంలు బయటికి వెళ్లిన కొద్ది సేపటికి శ్రీపతిగారు వారి పనిమీద వెళ్లిపోయారు. వారు వెళ్లిపోవడం గమనించిన ప్రభాకరం శారద ఏం చేస్తుందో చూడాలని ఆమె గదివైపు నడిచాడు. ఆమె తన గదిలో కూర్చుని ఏదో వ్రాసుకుంటూ ఉంది.

'శారదా...!' అని గది గుమ్మంముందు నిలబడి పిలిచాడు.

'ఎవరు?' అని గుమ్మంవైపు చూసిన శారద 'మీరా చినబాబుగారూ!' అని బయటికి వచ్చింది,

'శారదా...! నీతో ఏకాంతంగా కొన్ని విషయాలు మాట్లాడాలి. ఎక్కడైనా వెళదామా ?'

'అలాగే'

'ఎక్కడికి వెళదాం?'

'మీ యిష్టం !'.

'మన ద్రాక్షతోటకు వెళదాం. అక్కడైతే ఏకాంతంగా ఉంటుంది.'

'పదండి వెళదాం'

శారదతో తమ కారులో ద్రాక్షతోటకు బయలుదేరాడు ప్రభాకరం. సాయంత్రం నాలుగు దాటింది.

ద్రాక్షతోటలో పచ్చికపై యిద్దరూ కూర్చున్నారు. తోట కాబట్టి, బయటి వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ అక్కడ చల్లగా ఉంది; కొన్నిక్షణాలు యిద్దరూ మౌనంగా గడిపారు.

ప్రభాకరం మౌనభంగం చేస్తూ 'నీవు నన్ను క్షమించగలవా శారదా?' ఎంతో మృదువుగా ప్రశ్నించాడు.

ఆ మాటలలోని మృదుత్వానికి శారద ఎంతో ఆశ్చర్యపడింది. 'ఏమిటిది? చిన బాబుగారిలో యింత మార్పు వచిందేమిటి? మాటతీరు, కట్టుబొట్టు, వినయవిధేయతలు...పూర్తి మార్పు ... ఊహించలేనటువంటిది. అసలు వీరు ప్ర భా క ర ం గారేనా అన్న అనుమానం కలుగుతూ ఉంది.'

క. 'నీవు క్షమించలేవు. ఎలా క్షమిస్తావు? మళ్లీ పుట్టిన వారెవరూ చేయకూడని అపరాధం చేశాను. అనాథవైన నీ పట్ల కరుణ, ఆదరణ చూపవలసింది పోయి, చేయని నేరాన్ని నీ కంటగట్టి యింటినుండి తరిమేశాను. ఆ తర్వాత ఎన్ని బాధలు పడ్డావో...?'

పై మాటలవల్ల శారద ఆలోచనలకు అంతరాయం కలిగి బాహ్య స్మృతి ఏర్పడింది.

'చినబాబుగారూ! అటువంటి మాట లనకండి. మిమ్మలను క్షమించడానికి నే నెంతటిదాన్ని? ఆ భగవంతుడి దయవల్ల ఎవ్వరూ ఊహించలేని మార్పు మీలో వచ్చింది. అంతేచాలు. నా ప్రాణానికి ఇప్పుడెంతో హాయిగా ఉంది. ఎన్నోసార్లు మీరు గుర్తుకు వచ్చేవారు. అలా గుర్తుకు వచ్చినప్పుడల్లా ఎంతో బాధపడేదాన్ని. ఆ బాధ ఈనాటితో తీరిపోయింది.' చూపులు దించుకొని వణుకుతూన్న కంఠస్వరంతో ఎంతో వినయంగా అంది శారద.

'శారదా! నిన్ను నేను సరిగా అర్థం చేసుకోలేకపోయాను. నీవు నా బాగోగుల గురించి పడిన తాపత్రయం నా తలపుకు వచ్చినప్పుడల్లా నేను నీపట్ల చూపిన కాఠిన్యత కూడా గుర్తుకు వచ్చి నన్ను పిచ్చివాణ్నిగా చేస్తుంది. ఆ రోజులలో అంత మూర్ఖంగా ఎలా ప్రవర్తించానో? నా ప్రవర్తన నాన్నగారిని, అమ్మను ఎంతో బాధించింది. ముఖ్యంగా నిన్ను ఆనాడు కొట్టిన దెబ్బ స్మరణకు వచ్చినప్పుడల్లా సిగ్గుతో కుంచించుకు పోతున్నాను.' ముఖంలో ఎంతో బాధను వ్యక్తంచేస్తూ అన్నాడు ప్రభాకరం.

'బాధపడకండి. చేసిన తప్పులు తెలుసుకున్నారు. పశ్చాత్తాపపడుతున్నారు పశ్చాత్తాపం ఎటువంటి పాపాలనైనా ప్రక్షాళనం చేస్తుంది. అంతకన్న కావలసిందేముంది?'

'శారదా నీవు నన్ను క్షమించాలి. అలా అంటేనే నాకు తృప్తి.'

'అదేమిటి చినబాబుగారూ! నేను...నేను ...మిమ్మలను క్షమించడమేమిటి? అంతటి అర్హత నాకుందా?'

'అలా అనకు. నీవు క్షమించకపోతే జీవితాంతం నేను బాధ పడవలసి వస్తుంది. అలా బాధపడడం నీకిష్టమా?'

'ఎంతమాట! క్షమించాను.' అని సిగ్గుతో తల దించుకుంది శారద.

'హమ్మయ్య! నా ప్రాణం యిప్పుడు కుదుటపడింది. నిన్ను మళ్లీ చూడగలనని కలలో కూడా ఊహించలేదు. నా దురుసు ప్రవర్తనవల్ల బాధపడిన నీవు మళ్లీ మా యింటి గడప త్రొక్కుతావని ఊహించలేదు నేను. మా యింటికి మళ్లీ ఎప్పుడు వచ్చావు? మా యింటి నుండి వెళ్లిపోయిన తర్వాత ఎక్కడున్నావు? ఇప్పుడేం చేస్తున్నావు? నీకు ఎటువంటి అభ్యంతరమూ లేకపోతే ఈ విషయాలన్నీ వివరంగా చెప్పు!' శారదకళ్లలోకి ప్రేమ నిండిన చూపులతో చూస్తూ అడిగాడు ప్రభాకరం.

తను ఆరోజు శ్రీపతిగారి యిల్లు వదిలి వెళ్లిన తర్వాత జరిగిన విషయాలన్నీ ఒక్కటొక్కటే నెమ్మదిగా, వినయంగా వివరించింది శారద. ఓపికతో అంతా విన్నాడు ప్రభాకరం.

'శారదా! నిన్ను నేను పొగుడుతున్నానని మాత్రం అనుకోవద్దు. నీకు అంత అవమానం జరిగిన తర్వాత కూడా మళ్లీ మా యింటికి వచ్చావు. అమ్మకు సేవలు చేశావు, నీ సంస్కార హృదయాన్ని ఎంతగా శ్లాఘించినా తక్కువే! అమ్మ జబ్బు పడినపుడు నీవు ఆమెను ఆదుకోకపోతే ఎంతో యిబ్బంది కలిగి ఉండేది. నాన్నగారు ఈ విషయాలేవీ నాకు తెలుపలేదు. తెలిపితే నేను ఎక్కడ చదువు వదిలిపెట్టి వస్తానో నన్న భయం.' శారదను కృతజ్ఞత నిండిన చూపులతో చూస్తూ అన్నాడు ప్రభాకరం.

'నన్ను అనవసరంగా ఆకాశానికి ఎత్తుతున్నారు. నేను మీ యింటి నుండి వెళ్లిపోవడానికి గల కారణాన్ని మీరు ఊహించే ఉంటారు ఈపాటికి. నేను ఉండి మిమ్మలను దోషిగా నిరూపించడం నాకు యిష్టం లేక పోయింది. దోషిగా నిరూపింపబడి, తిన్న యింటి వాసాలు లెక్కబెట్టే ద్రోహిగా చలామణి అవుతూ మీ యింట్లో ఉండడం సాధ్యపడదని తేలిపోయింది. మీ యింట్లోనే ఉంటూ మీ కుటుంబంలో కలతలు కల్పించడం యిష్టం లేక అలా వెళ్లిపోయాను. మీరలా చేశారని మీపై కోపాన్ని ద్వేషాన్నిగాని ఎప్పుడూ పెంచుకోలేదు. అహర్నిశయూ మీలో దాగిన మార్పు ఆ భగవంతుడి దయవల్ల కలగా


కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్® వల్ల ఆరోగ్యము కలుగును
ఫోస్‌ఫోమిన్
• శక్తిని పెంపొందించును
• ఆకలిని అధికము చేయును
• నిపాన శక్తిని పెంపొందించును
• శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.
SQUIBB
Phosfomin
VITAMIN ELIXIR
There's health in Phosfomin for all the family
SQUIBB
SARABHAI CHEMICALS
ఫోస్‌ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్

అతి వినయంగా వెళబోసింది. ఆ తరువాత పలికించింది. మీలో మార్పు కలిగింది. నాకు అంతే చాలు' నిర్మలంగా ఉన్న ప్రభాకరం ముఖంలోకి అపేక్షగా చూస్తూ అంది శారద.


'శారూ...నీవు మనిషికావు. దేవతవు. ఇంతకాలం నిన్ను సరిగా అర్థం చేసుకోలేక నీకు దూరమయ్యాను. ఇక నిన్ను దూరం చేసుకోను.' తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా శారదకు తెలియజేస్తూ, తను ఆ మాటలు అంటున్నప్పుడు ఆమెలో వస్తున్న మార్పులను ఆదుర్దాగా గమనించసాగాడు.

కలవరపాటు వల్ల వణుకుతూన్న పెదిమలు, వాటిని అదుపులో పెట్టుకోవడానికి ఆమె పడుతూన్న వ్యర్థ ప్రయాస, సిగ్గు వల్ల కెంపులతో పోటీపడుతూన్న బుగ్గలు, హృదయారాటాన్ని అదుపులో పెట్టుకోలేక పోవడం చేత వేగంగా వెలువడుతూన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసల బెదురువల్ల సీతాకోకచిలుకల్లా చలిస్తూన్న ఆ కాటుక కళ్లు ప్రభాకరాన్ని పిచ్చివాణ్ణిగా చేశాయి. ఆ సిగ్గు వల్ల వచ్చిన ఆమె ముఖంలోని మెరుపును కొన్ని నిముషాలు మాత్రమే చూడగలిగాడు ప్రభాకరం. విచ్చిన గులాబీలా ఉన్న ఆమె ముఖం మరు క్షణంలో అకస్మాత్తుగా వాడి క్రింద రాలిన మందారంలా మారింది. అందుకు కారణం ఊహించుకోలేక తికమక పడ్డాడు ప్రభాకరం.

మల్లెలు...

'చినబాబుగారూ మీ ఉద్దేశం నా కర్థమైంది. మీరు నాకు ఆరాధ్య దైవం. మిమ్మల్ని ఎంతకాలం నుండో ప్రేమిస్తున్నాను. కాని ఆ ప్రేమ అజ్ఞాతంగా ఉండవలసి వచ్చింది. అందుకు మొదటి కారణం మీరు నన్ను ఆ రోజుల్లో అసహ్యించుకోవడం. రెండవది నేను పేదరాలినవడం. మూడవది పేదరాలినైనా నా తండ్రెవరో తెలియని దౌర్భాగ్య స్థితిలో ఉండడం. ఈ కారణాలవల్ల నా ప్రేమ యింతకాలంగా నాలోనే అజ్ఞాతవాసం చేసింది. ఒక్క శాంతకు తప్ప ఈ విషయం మరెవ్వరికీ తెలియదు. ఈ మధ్య నీరజ వూహించింది. ఇంతకాలానికి నా ఆశయం ఫలించి మీరు నన్ను ప్రేమిస్తున్నారు. మొదటి సమస్య మాత్రం తీరింది. మిగతా రెండు సమస్యలూ బలీయమైనవి. మీ యింటి కోడలిగా మసలగలిగే అర్హత నాకు లేదు. మీది గొప్ప వంశము. నాన్నగారు బాగా పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నవారు. నా కారణంగా మీ కుటుంబానికి ఎటువంటి మచ్చా రాకూడదు.'

'ఆదేమిటి శారదా...! నీవు నన్ను ద్వేషిస్తున్నావని యింతకాలం ఉపేక్ష చేశాను. అసలు నా ముఖం చూడడానికి యిష్టపడతావో లేదోనని భయపడ్డాను. తీరా నేను నా నిర్ణయాన్ని తెలిపేసరికి అలా లేనిపోని అనుమానాలు సృష్టించుకొని బాధపడు



తున్నావా...?' శారదలోని మంచితనానికి హృదయపూర్వకంగా తన మనసులో అభినందిస్తూ అన్నాడు ప్రభాకరం.

'మీకు తెలియదు చినబాబుగారూ! మీరు ఉత్త అమాయకులు. ఈ పేదరాలి కోరికలు అంత తేలికగా నెరవేరవు. తండ్రెవరో తెలియని నన్ను చేసుకొని మీరు జీవితాంతం అపహాస్యాలపాలు కాకూడదు. ఆవేశంతో త్వరపడి చేసుకోవలసిన నిర్ణయం కాదిది. పెళ్ళంటే నూరేళ్ళ పంట. మీ నాన్నగారు నన్ను ఎంత ఆపేక్షతో చూస్తున్నా ఈ విషయం మసలు దాకివరకు వెళ్ళడానికి నే నంగీకరించను. వెంటనే నన్ను అపార్థం చేసుకుంటారు.' ఆందోళన వ్యక్తంచేస్తున్న చూపులతో ప్రభాకరాన్ని చూస్తూ అంది శారద.

'శారదా! నీవు లేనిపోని వన్నీ వూహించుకొని అనవసరంగా బాధ పడుతున్నావు శారదా! నిన్ను అంతగా ప్రేమిస్తున్న నాన్నగారు తమ కోడలిగా స్వీకరించడానికి వెను కాడుతారా?'

'అందుకే మీరు ఉత్త అమాయకులని మొదటే అన్నాను. మీ నాన్నగారు ధర్మాత్ములు. జాలి గుండె కలవారు. దిక్కులేని దాననే భావంతో నన్ను చేరదీశారు. చురుకుగా చదువుతున్నానని చదివించారు. అంతవరకే! అసలు నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానన్న సంగతి వారికి సూచనప్రాయంగా కూడా తెలియదు. తెలియకూడదు. అలా తెలిసిన రోజు కనీసం మీ యింటి గడప త్రొక్కడానికైనా నేను నోచుకోను.' విచారంతో అంది శారద.

'నీ కోసం ఎంత కాలమైనా నిరీక్షిస్తాను. తీవ్రంగా ప్రయత్నిస్తాను. నీలాంటి నిష్కల్మష, అమృతహృదయుల విషయంలో పుట్టు పూర్వోత్తరాలను విచారించవలసిన పని లేదు. నిన్ను యథాతథంగా స్వీకరిస్తాను. అలా జరగనినాడు జీవితాంతం బ్రహ్మచారిగా గడుపుతాను.' దృఢంగా అన్నాడు ప్రభాకరం.

'ధన్యురాలను చినబాబుగారూ! ఈ మాటలే చాలు' ఆరమోడ్పు కనులతో తన్మయత్వంతో అంది శారద.

'అంటే నీ ఉద్దేశ్యం...?' ఆత్రంగా ఆమె ముఖంలోకి చూస్తూ ప్రశ్నించాడు.

'ఏముంది? మీపాద దాసిగా మిమ్మల్నొక

వరం ప్రసాదించమని వేడుకుంటున్నాను. మీరు ప్రసాదిస్తానంటే కోరుకుంటాను. ఆ తర్వాత తప్పకూడదు' తనచేతిని ముందుకు చాస్తూ 'నాకు మాటయివ్వండి' అంది శారద.

సందిగ్ధావస్థలో పడ్డాడు ప్రభాకరం. 'ఏంవరం కోరుకుంటుందబ్బా? తీరా మాటయిచ్చాక నాకు సాధ్యపడనివరం కోరుకుంటే ఎలా తీర్చగలను?' అని ఆలోచిస్తూ ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా 'కొన్ని షరతులు. మొదటిది. ఆవరం నాకు సాధ్యమయ్యేదిగా ఉండాలి. రెండవది మనిద్దరికీ ఎడబాటు కలిగించకూడనిదిగా ఉండాలి. ఆవరం ప్రసాదించిన తర్వాత నే చెప్పినట్లు వినాలి.' చిరునవ్వుతో అన్నాడు ప్రభాకరం.

'మీరు ప్రసాదించబోయే ఒక్కవరానికి ఇన్ని ఆంక్షలైతే ఎలా? నేను వీటన్నింటికీ ఒప్పుకోను. మీ మొదటి ఆంక్ష మాత్రం పాటిస్తూ మీకు సాధ్యపడేవరాన్ని మాత్రం కోరుకుంటాను' చిలిపిగా ప్రభాకరాన్ని చూస్తూ అంది శారద.

ఆ చూపులకు ముగ్ధుడయ్యాడు ప్రభాకరం —

'అలా వీల్లేదు' మొండికేశాడు.

'అవుతే నాకూ ఏవరమూ అక్కరలేదు' మూతి ముడుచుకుంది శారద.

'సరే! కానివ్వు ఎంతైనా ఆడవాళ్ళు చాలా గడుసువాళ్ళు. తమ పంతాన్నే నెగ్గించుకుంటారు. కోరుకో శారదా! నాకు సాధ్యమయ్యేదైతే తప్పకుండా తీరుస్తాను.'

'మాటివ్వండి' చేయి ముందుకు చాచింది శారద.

ఆమెచేతిలో తనచేతిని కలుపుతూ మృదువుగా నొక్కాడు—

ఇద్దరి శరీరాలు జలదరించాయి విద్యుత్తు ప్రవహించడంవల్ల. సిగ్గుతో మొగ్గైంది శారద. మెల్లిగా ప్రభాకరం చేతినుండి తన చేతిని విడతీసుకొని తలవంచుకొని కూర్చుంది.

'ఇప్పుడైనా మమ్మల్ని కరుణించి వరం కోరుకుంటారా?' అర్ధనిమీలిత నేత్రాలతో శారదను చూస్తూ అన్నాడు ప్రభాకరం.

'దేవరవారిదే ఆలస్యం, వరం తీర్చే విషయంలో' అని మృదువుగా సన్నగా నవ్వింది శారద. ఆ నవ్వులో శ్రుతికలిపాడు ప్రభాకరం—

'నవ్వులాట కాదు చినబాబుగారూ! మీరు కలవారింటి అమ్మాయిని వివాహం చేసుకొని మీ సంసారాన్ని మూడుపువ్వులూ ఆరుకాయలుగా తీర్చి దిద్దుకోవాలి. కలవారి అమ్మాయి కట్నకానుకలతో ఘనమైన సారెతో మీయింటికి వస్తుంది. బంధువుల రాకపోకలు ఆడంబరాలు వీటి నన్నింటినీ ఈపేదరాలికోసం వదులుకోవద్దు. ఆవిధంగా నాకు మాటయివ్వండి. ఇదే నాకు ప్రసాదించవలసిన వరం' ముఖాన్ని గంభీరంగా మార్చుకొని సీరియస్‌గా అంది శారద.

'శారూ! ఎంతమాటన్నావ్? అదిమాత్రం సాధ్యపడదు' ప్రభాకరంకూడా సీరియస్‌గానే అన్నాడు.

అపెండిసైటిస్ - కొన్ని నిజాలు

కడుపు నొప్పంటూ రాని ఏవ్యక్తీ వుండడు. ఒక్కోసారి కొందరిలో విపరీతంగా చాల బాధాకరంగా మొత్తం మనిషినే మెలికలు త్రిప్పి వేసేంతటి 'కడుపునొప్పి'ని 'అపెండిసైటిస్' అంటూ పిలుస్తూంటారు డాక్టర్లు. సాధారణంగా స్త్రీలలోకన్నా పురుషుల్లోనే అధికంగా వ్యక్తమవుతూ, రెండు పదుల వయస్సుదాటిన మానవజనాభాలో వ్యక్తమయ్యే ఈ వ్యాధి కారణం మన శరీరంలో సుమారు 7.5 సె. మీ. పొడవుండే ఎపెండిక్స్ అన్న నిర్మాణం.

నిజానికి ఎపెండిక్స్ మన జీర్ణమండలంలో పెద్ద ప్రేగు మొదటి భాగమయిన సీకం నుండి బయలుదేరి సన్నగా, పొడుగ్గా పొడుచుకొని వచ్చిన అవయవం. దీని ఆకార ప్రమాణాలు క్షీరదాల్లో వయస్సు, జాతులనుబట్టి వుంటాయి. జీర్ణనాళంలోపలి గోడలను చుట్టి వుండే రీతిగనే మ్యూకస్ పొర ఈ ఎపెండిక్స్‌లో కూడా వుంటుంది. వ్యత్యాసం ఏమీ వుండదు.

స్తన్య జీవుల్లో ఎలుకల్లోను, మిగిలిన శాకాహారుల్లోను ఈ నిర్మాణం ఇంకా పొడుగ్గా వుంటుంది. దీని వల్ల ఉపయోగం ఏమయినా వుందా? అంటే నిర్ధారణగా తెలియదనొచ్చు. కాని గడ్డితినే జంతువుల్లో ఆకులపైగల 'సెల్యులోజ్' పదార్థం జీర్ణమయ్యే క్రియయందు ఈ ఎపెండిక్స్‌లో నివాసం వుండే బాక్టీరియములు సహాయపడుతాయి(ట) కానీ పచనం చేసికొని ఆహారాన్ని భుజించే మానవుడిలో ఈఅవశ్యకత లేనందున జీవపరిణామంలో ఈ భాగం (నిరుపయోగమవటంవల్ల) కాల క్రమేణ సన్నమై పోయుండొచ్చని శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు. (నిజమేమరి! ఎందుకంటే మనం గడ్డి తినంకదూ!)

ఇలా మనలో క్షీణావస్థలోనున్న ఈ ఎపెండిక్స్ వల్ల ప్రత్యేకంగా లాభాలేవీ లేకపోయినా పైపెచ్చు హానిమాత్రం చాలా వుంది. జీర్ణనాళంలో పయనిస్తూ దీనిలోనికి కూడా ప్రవహించిన పదార్థాలు వెనుకకు రావటంలో అవరోధం ఏమయినా ఎపెండిక్స్‌లో సంభవిస్తే అపెండిసైటిస్ వస్తుందని ఒ. హెచ్. వాన్‌జెన్ అన్న ఆయన ఈ శతాబ్దపు తొలిదినాల్లో తెల్పాడు. ముఖ్యంగా చిన్న గొట్టం లాంటి దీనిలోపలి భాగంలో ఏమైనా అనవసర (మల) పదార్థాలు కూడు కొంటే ఇది ఉబ్బుతుంది. తత్ఫలితంగా రక్తనాళాల మీదా, లోపలి గోడలమీదా పీడనం అధికమై దాని లోని బాక్టీరియములు జీర్ణనాళపుగోడలపై దాడి చేసే ప్రమాదం వుంది. దీనివల్ల ఆయా భాగాలు క్షీణించి అన్ననాళానికి రంధ్రాలు పడొచ్చు. లోపలే ఒక్కోసారి కురుపులు కూడా రావచ్చు. ఇవన్నీ గాక విపరీతమయిన కడుపునొప్పొకటి. ఈ బాధ ప్రారంభమయిన తొలిదశల్లో వాసియూ మరియు వాంతులు వచ్చే అవకాశాలున్నాయి. రక్తంలో ల్యూకొసైట్ల ప్రమాణం దాదాపు ఇరవై వేలవరకు పెరుగుతుంది.

ఈ వ్యాధిగల రోగులు అతిగా తినటంగానీ తరుచుగ బేదిమందులు వాడకమూ తగ్గించాలి. బేదిమందుల ప్రభావంగా అన్ననాళపు కండరాల కదలికలవల్ల 'బాధ' ఎక్కువయ్యే అవకాశం వుంది. సాధారణంగా గంట కాలం పైబడి కడుపు నొప్పి వస్తే అపెండిసైటిస్‌వుండేమోనని మంచి వైద్యుడిని సంప్రదించాలి. ఈ వ్యాధి వుందని నిర్ధారణగ తెలిస్తే వెంటనే అనుభవజ్ఞుడయిన సర్జన్‌తో శస్త్రచికిత్స పొందాలి. ఎందుకంటే నిర్లక్ష్యం చేసిన విపరీత పరిస్థితుల్లో ఇది పగిలి రోగుల్లో పెరిటొనైటిస్‌కు దారితీయవచ్చు. తత్ఫలితంగా బ్లడ్ ప్రెషరు, పల్స్ బీట్ చాల తగ్గిపోవటమూ, కాళ్ళు, చేతులు ఎప్పుడూ చెమ్మగిల్లటమూ సంభవిస్తాయి. ఈ పరిస్థితే గమనిస్తే ఇంట్రావీనస్ సెలైన్, డెక్స్ట్రోస్ ప్లాస్మా, యాంటిబయొటిక్స్ ఇత్యాదులతో కూడిన 'తెరపీ' శరణ్యమవుతుంది.

అపెండిసైటిస్ రావటానికి గల సరయిన కారణం సరిగ తెలియక పోయినా మలబద్ధకం వల్లా వేళ మీరి భోజనం చేయటం వల్లా ఈ వ్యాధి కలుగవచ్చని కొందరు వైద్యుల అభిప్రాయం.

—పి. రమేష్ నారాయణ

'మీరు నాకు మాట యిచ్చారు. మాట యిచ్చి తప్పుతారా?' నీరు నిండిన కళ్లతో ప్రభాకరాన్ని దైన్యంగా చూస్తూ అడిగింది.

'శారూ! నన్ను నీ మాటంతో వేధించకు. నా హృదయంలో నీకు తప్ప మరెవ్వరికీ స్థానం లేదు. పెళ్లంటూ చేసుకుంటే నిన్నే చేసుకుంటాను. లేకపోతే జీవితాం...' ప్రభాకరం తన మాటలు పూర్తి చేయకుండా శారద తన మునివేళ్లతో అతని నోటిని సున్నితంగా మూసింది.

'అంతమాటనకండి! మీ కోరిక చెల్లిస్తే మీ నాన్నగారిపట్ల కృతఘ్నత చూపినదాన్నవుతాను. చెల్లించకపోతే మీరు జీవితాంతం బాధపడతానంటున్నారు. నన్నేం చేయమంటారు? నేను ఆలోచించుకోవాలి. నాకు కాస్త టైమివ్వండి' అంది శారద.

'అలాగే తొందరేమీ లేదు. నా అభిప్రాయం మాత్రం మారదు. ఆ విషయం మనసులో పెట్టుకొని ఎంతకాలమైనా ఆలోచించు. అంతకన్నా నేను ఏమీ చెప్పలేను.' పట్టుదలతో అన్నాడు ప్రభాకరం.

'చినబాబుగారూ! అదిలో నన్ను ఎంత అసహ్యించుకున్నారో యిప్పుడు నన్ను అంత కన్న రెట్టింపుగా ప్రేమిస్తున్నారు. ఈ జన్మకు యిప్పుడు మీతో గడిపిన ఈ మధురక్షణాలు చాలు. వీటిని పదిలంగా గుండెల్లో దాచుకుంటూ జీవితాంతం గడిపేస్తాను.' మత్తుగా కళ్లు మూసుకుంటూ అంది శారద.

మలైలం...

'పిచ్చిదానా— నీకు అలా గడిపివేయగల నిబ్బరముండవచ్చు. కాని నేను అందుకు సిద్ధంగా లేను. నిన్ను వదిలి ఉండలేనేమో? అలా ఉండాలని బలవంతంగా ప్రయత్నిస్తే నేనేమౌతానో నాకే తెలియదు. మళ్లీ నా పాత అలవాట్లన్నీ ముందుకు వచ్చి నన్ను తమకు బానిసలుగా మార్చుకుంటే మాత్రం అందుకు నేను ఏమాత్రం బాధ్యుణ్ణి కాను.'

ప్రభాకరం మాటలకు శారద నిలువెల్లా కంపించిపోయింది. భయంతో వణుకుతూ 'చినబాబుగారూ! మీరు మాత్రం అటువంటి మాటలనకండి. నన్ను నేను ఏనాడో మీకు భగవంతుని కర్పించే పూజాపుష్పంలా అర్పించుకున్నాను. కాని మిమ్మల్ని జీవిత భాగస్వాములుగా చేసుకొనే విషయంలో ధైర్యం చాలడంలేదు. ఆ అర్హత నాకు లేదేమోనన్న - భయం కలుగుతూ ఉంది. అయినా నిష్కర్షగా కాదని అనలేదు కదా! ఆలోచించుకోవడానికి అవకాశమివ్వాలసిందిగా వేడుకుంటున్నాను. నా కారణంగా మీరు పాత అలవాట్లకు బానిస కాకూడదు. ఆ విధంగా జరిగితే నేను జీవించలేను కూడా' నాభి నుండి ఉబికి వస్తున్న దుఃఖాన్ని వెక్కిళ్ల మధ్య ఆపివేయడానికి విఫల ప్రయత్నం చేస్తూ అంది శారద.

'బాధపడకు శారదా! నాపై అంత గాఢానురాగాన్ని నింపుకున్న నీ హృదయం నన్ను విడిచి ఎలా మనగలుగుతుంది? పోనీ, నీ హృదయానికైనా నీవు సమాధానం చెప్పుకోవాలి గదా!' శారదను అనునయిస్తూ అన్నాడు.

'మీ క్షేమంకోసం. మీ సుఖ సంతోషాల కోసం నా హృదయాన్నే కాదు చినబాబుగారూ...జీవితాన్నే త్యజిస్తాను.' ఆవేశంతో అంది శారద.

'ఆమాట నీదే నిలబడు. నీవులేని నాకు జీవితంలేదు. సుఖంలేదు. సంతోషం లేదు. అటువంటప్పుడు నీవు నన్ను వివాహమాడడానికి నిరాకరించడంలో అర్థమేమిటి?' నీవే వాడిపోయావు అన్నట్లుగా ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు ప్రభాకరం.

నిరుత్తరురాలైంది శారద—

కొద్దిసేపు యిద్దరూ మౌనంగా గడిపారు—

'చినబాబుగారూ! మీరు మాటలు బాగా నేర్చారు. పూర్తిగా మారిపోయారు. ఈ మార్పుకు కారణాలు తెలుసుకోవచ్చా?' మాటలు తప్పించే ప్రయత్నం చేసింది శారద.

'మాటలు తప్పించాలని చూస్తున్నావు. దొంగా...!' అని చిరునవ్వు నవ్వి 'శారూ... నిజం చెప్పాలంటే 'జ్యోత్స్న' రచనలు నన్ను పూర్తిగా మార్చాయి. ప్రసాద్ స్నేహం నన్ను తీర్చి దిద్దింది. ముఖ్యంగా 'జ్యోత్స్న' రచనలే నాలో నవచైతన్యాన్ని కలిగించాయి.' జ్యోత్స్నపై తనకు గల అభిమానాన్ని వ్యక్తం చేస్తూ అన్నాడు ప్రభాకరం.


'ఆ రచయిత్రి ధన్యురాలు. ఆమెకు ఈ విషయం తెలుస్తే సంతోషంతో ఎంతో పొంగిపోతుంది?.' ఆనందంతో అంది శారద.

'అలాగా! ఆమె నీకు తెలుసా?' అని ప్రశ్నించి తన చేతి గడియారాన్ని చూసుకుంటూ 'చాలా ప్రొద్దుపోయింది. ఇక వెడదాం.' అన్నాడు లేస్తూ.

'అబ్బే! తెలియదు.' అంటూ తనూ లేచింది.

ఇద్దరూ లేచి మెల్లిగా కారువైపు నడిచారు—.

(ఇంకా ఉంది)



జీవిత భాగస్వామిని వెతికారా కోరవు

చీపురూ చేటా దగ్గరకి వచ్చేవరికి ఎలా ఉంటుంది? అన్న డిబేటు తలెత్తింది. 'ఇంటిపని దగ్గిర కొచ్చేసరికి కొంచెం యిబ్బందే' అని ముఖం చిట్లించాడొక పెద్ద మనిషి. 'ఏం చేస్తాం? యుద్ధరంగంలో వీరోచితంగా పోరాడిన అందరి యోధులకీ నెపోలియన్‌కి వచ్చినంత పేరొస్తుందా చెప్పండి. అలాగే వివాహ జీవితపు ఇరుసులలో పడి గణుతికెక్కని మహానుభావులెందరో ఉంటారు. ఉదాహరణకి నన్నే తీసుకోండి' అన్నాడు ఒక అయ్యరుగారు! చాలా మంది మగవాళ్లు ఇంట్లో ఆ పనీ ఈ పనీ చెయ్యడానికేమంత బాధ పడుతున్నట్టు తోచదు. అయితే — 'దానికో లిమిటుంది' అంటారు. 'మేం యిద్దరం పనులు చేస్తున్నాం. అంచేత ఆయనగారు సహాయం చేయక తప్పదు.' అందొక ఆధునిక యువతి. 'మా వారు ఇంట్లో ఏ పనైనా చేస్తారు. సణగరు' అంది గర్వంగా ఒక స్వామి. కాని కొందరికి ఇంటిపని చేయడం అంటే తప్పు అని కాదుగాని, ఇష్టం ఉండదు. 'పిల్లాణ్ణి కాస్సేపు ఎత్తుకు తిప్పడం, ఆవిడగారికి కావలిస్తే ఇదీ అదీ అందించడం చేయడానికి నాకేం అభ్యంతరం లేదుగాని, పిల్లాడికి బట్టలు మార్చడం పాలుపట్టడం—ఇవి నా తరం కాదు' అన్నాడో ఉద్యోగి. 'హో గమ్మత్తు. ఇతర స్త్రీలు చూస్తుండగా ఇంటిపని చేయడం భర్తలకి నామోషి. అటువంటి సమయాల్లో భార్య ఏదైనా చెప్పినా— మండిపడతారు. వినిపించుకోకుండా వెళ్లిపోతారు! ఎప్పుడేనా గమనించారో లేదో' అందొక చిలిపి కన్నెపిల్ల. వాళ్ల బావగారంతేట.

ఇక ఇంటిపని పంచుకోవడంలోనే ఇంతింత మాత్రం అయితే సంపాదన ఖర్చుచేయడం ఎలా జరుగుతోందన్నది—తేల్చి చెప్పడం చాలా కష్టం. ఇద్దరూ చెలాకీగా కబుర్లు చెప్పుకుంటూ బస్సుకి వెళ్లడం కథల్లోలాగా సినిమాల్లోలాగా ఉంటుందనుకోండి. కాని సాయంత్రం తిరిగి వచ్చినప్పుడే చెలాకీతనం సంగతి దేవుడెరుగు — కనీసం ముఖం మాడ్చుకోకుండా ఉంటే అదే చాలు' అందొక ఉద్యోగిని. చాలామంది మగవాళ్లకి సంపాదించే భార్య ఒక వరం, ఒక శాపం కూడా. తన సంపాదనకి ఆవిడ

సగం, సగం! నిజం, నిజం!




ఆయనగారు

కె. రామలక్ష్మి

గారి సంపాదన కలిస్తే జాలీగానే ఉంటుంది. గాని తనకంటే ఆవిడగారు లేటుగావస్తే — రడీగా కాఫీ కూడా ఉండకపోతే— విసుగే.

'ఉద్యోగం చేసే అమ్మాయి అయితే కట్నం వద్దులెండి' అంటున్నారట— ఈ మధ్య. 'భార్య ఉద్యోగం చేస్తే గర్వంగానే ఉంటుంది. కాని ఆయనగారి సంపాదన కంటె కొంచెం ఎక్కువ జీతం అయితేనే— వస్తుంది చిక్కు!' అందొక మంచి ఉద్యోగిని జన్మ గ్రహాల వివ్వసాహోద అన్నా ఈ మాటలో చాలా నిజం వుంది మమండీ. మరీ తడిబట్టలాగా ఊపిరి సలపనివ్వని రకంగా కాకుండా, కొంచెం తన కాళ్లపై తను నిలబడగలదన్న స్త్రీ అంటే కొంచెం భయం కొంచెం గౌరవం కూడా ఉంటుంది మగవాడికి.

ఏది ఏమైనా ఉద్యోగమంటే పడిచచ్చే ఆడదంటే అంత సుముఖంగా ఉండరు మగవాళ్లు. 'సరదాకి సహాయంగా ఉండడానికి ఉద్యోగం చెయొచ్చు గాని — మరీ ఇల్లూ వాకిలీ పట్టకుండా ఉద్యోగమో అంటూ పాకులాడితే యిబ్బందే' అన్నాడో పెద్ద మనిషి. 'పని ఉండొచ్చు. అయినా' అంటారు అపేమిటో. 'ఉద్యోగిని అయిన స్త్రీకి పెళ్లి అయితే రెండుద్యోగాలు చేస్తున్నట్టే మాట' అంది ఒకావిడ. 'చచ్చేలా పనిచేసి వచ్చి, చిరునవ్వు నవ్వుతూ వంటా వార్పూ చేసి ఆయనగారిని ఖుషామత్ చేయడం కష్టమే.' అంది సప్పురూపే. 'ఆయన అంటిపెట్టి మనం నిలిగిపోకూడదు. మరి మనం అంటే రాదా?' అందొక గడుగ్గాయి. 'ఏం ఉద్యోగం చెయ్యరూ, సంపాదిస్తే, [illegible] ఖర్చు చేసుకునే స్వేచ్ఛ ఉందనుకున్నా? పెళ్లికి ముందు నాన్నకిచ్చేదాన్ని. ఇప్పుడు వారికిస్తున్నాను. నో చీర కావాలన్నా, కాఫీకి డబ్బు కావాలన్నా అడక్క తప్పదు' 'అని వాపోయిందొక సంపాదించే అస్వతంత్రురాలు!





దొంగలున్నారు-జాగ్రత్త!

జొడిగుంట రామచంద్రావు

పట్టణం నడిమధ్యలో ఉంది ఆ సినిమా హాలు. క్రొత్త సినిమా విడుదల అయింది కాబోలు— సాయంత్రం నాలుగు గంటలకే ఫస్ట్ షో టిక్కెట్లకోసం జనం విరగతొక్కేసు కొంటున్నారు. నేల, బెంచి క్యూలు రోడ్డుమీదకుకూడా వ్యాపించిపోయి, ట్రాఫిక్ బంద్ అయ్యే పరిస్థితి ఏర్పడటంతో, 'క్యూ'లకు కాపలా ఉన్న కానిస్టేబుల్స్ జనాన్ని సర్దుబాటు చేయలేక సతమతమయి పోతున్నారు. ప్రతి ఒక్కడి కళ్లలోనూ ఏదో ఆత్రుత — టిక్కెట్ దొరుకుతుందా లేదా?—అని కాబోలు.

రిజర్వుడ్ క్లాస్ కౌంటరు దగ్గర కూడా క్యూ మూడు మడతలు పడి వుంది. అసలే వేసవి కాలమాయె. ఎండ కాల్చేస్తోంది. చెమటలు కారిపోతున్నా సరే! టిక్కెట్ అందుకోవాలనే తాపత్రయం ప్రతిఒక్కడి ముఖంలోనూ ద్యోతకమవుతోంది.

'అబ్బ! ఏమి క్యూ బాబూ! నేనీ మధ్య ఏ సినిమాకూ ఇంతపెద్ద 'క్యూ'లు చూడలేదు. ఈ వరస చూస్తే పిక్చరు బాగా లాగేట్టే ఉంది.' అన్నాడు లాస్ట్ అవరు ఎగకొట్టి రిజర్వుడు క్లాస్ క్యూలో నిలబడ్డ కాలేజీ స్టూడెంటు.

'అబ్బే ఏమి సుఖమండీ ఇలా మొదటిరోజు పిక్చరుకొచ్చి అవస్థపడటం?—ఇబ్బిబ్బే!—ఎరక్కపోయి రావడం అయింది అనుకోండి. ఏదో మా ఊళ్లో సినిమాలు ఎలాగూ లేవు! పనిమీద వచ్చాం కాబట్టే పనిలో పని చూసిపోతేపోలా అని వచ్చాముకానీ—ఇంత రష్ ఉంటుందని ముందే తెలిసుంటే ఈ పాటికి మా ఊరెళ్లే బస్సులో ఉండేవాణ్ణి కానూ!—' వాపోయాడు బిజినెస్ వ్యవహారంమీద ఆ ఊరొచ్చిన వ్యాపారి.

'ఏంతమాటన్నారూ? కాస్త కష్టపడితే మాత్రం ఏమండీ? మొదటిరోజే సినిమా చూడటంలో ఉన్న 'థ్రిల్' వేరు. ఒక విషయం చెప్తున్నా వినండి. ఈ ఊరు వచ్చి పదేళ్లయింది. ఒక్కసారి కూడా మొదటిరోజు పిక్చర్ చూడటం మిస్ అవలేదు—తెలుసా? మొదటిరోజు చూడటం అలవాటు చేసుకున్నవాణ్ణి ఆ అలవాటు మానుకోవడం ఇంపాజిబుల్, డియర్!—' కాలేజీ స్టూడెంటు కళ్లలో గర్వం తొణికిసలాడింది.

'ఈ తెలివితేటలు చదువులో ఉంటే సంతోషించేవాళ్లం కదా!' అని అనుకొని పెద్దమనుషులు కూడా అక్కడక్కడ లేక పోలేదు క్యూలో.

'ఎలాగైనా మునుపటి పిక్చర్ల స్టాండర్డు ఇప్పటి వాటికెక్కడుందండీ? నక్కెక్కడ, నాగలోకమెక్కడ అని!—అసలు ఆకాలం నాటి సినిమాలాంటిది మళ్లీ ఈమధ్యన చూసెరుగుదుమా! ఆ కథ; మ్యూజిక్కూ, ఏక్షన్నూ! అబ్బ! తలచుకొంటూంటేనే కడుపు నిండి పోతుంది. ఇప్పుడూ వస్తున్నాయి చూడండి వెధవవి కుక్కగొడుగుల లాగ. వారానికి రెండు, మూడు వచ్చి పడుతున్నాయి. తలా, తోకా ఉండదు ఒక్క దానికీ! అరువు తెచ్చుకొన్న కథలతో, కాపీ సంగీతంతో—ఏమి పిక్చర్లండీ నా మొహం పిక్చర్లు! ఏదో అలనాటువాళ్లం కనుక రావడంకానీ—' ఆవేశపడిపోయాడు ఒక నడివయస్కుడు.

ప్రక్కనే ఉన్న బెంచీ క్యూలోంచి ఉన్నట్టుండి ఏదో గొడవ బయలుదేరింది. క్యూ అంతా చెల్లాచెదరైపోయింది ఒక్కప్రక్క. పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తీసికొని రాలేక హడావుడి పడిపోతున్నారు. ఏవరికీ ఏంజరిగిందో అర్థం కావడంలేదు.

'ఏమండీ! కానిస్టేబుల్‌గారూ! ఏం జరిగిందసలు అక్కడ?' ఆత్రుతగా అడిగాడు రిజర్వుడు క్యూలోని వ్యాపారి ప్రక్కనుంచి దూసుకొని పోతున్న కానిస్టేబుల్ని.

'ఆ ఏ ఉందీ? దొంగెధవ ఎవడో జేబు కొట్టేసాట్ట. లబలబ లాడుతున్నాడు

పెద్దమనిషి ఇప్పుడు—ముందే ఉండాల ఆ జాగ్రత్త—' విసుగుతో కూడిన జవాబు గాలిలో దూసుకు వచ్చింది.

'అరరే పాపం! ఎంతపోయిందో ఏమో!...అయినా అట్లా ఎట్లా పోయిందట? జనంలో ఉన్నప్పుడు కాస్త ఒళ్లు దగ్గరెట్టుకోవద్దా? డబ్బుతో వ్యవహారమయ్యె! కాసే పోతే మళ్లీ సంపాయించుకో గలమా—ఏమన్నానా? రోజులట్లా తగలడి పోతున్నాయ్. ఎవర్నీ నమ్మడానికి లేదు ఈ రోజుల్లో!—' వ్యాసాపతిగారి ఉపన్యాసం ఆరంభమయింది.

'మొన్నా ఇలాగే అయిందండి మినర్వా టాకీసు దగ్గర. పాపం అతనెవరో! వెయ్యి రూపాయలు ఉన్నాయట జేబులో. ఎవరో సేఠ్ దగ్గర అప్పు తెచ్చాడట, విశాఖపట్నంలో చదువుతున్న తమ్ముడికి పంపటానికి. ఏముంది? ఎవడో దొంగవెధవ ఒడుపుగా జేబు కట్‌చేసి ఆ వెయ్యి లాగేసాట్ట. పాపం—ఎంత జాలేసిందో అతన్ని చూస్తే! ఎవరుమాత్రం ఏం చేయగలం చెప్పండి జాలిపడటం మినహా!' అన్నాడెవరో క్యూలోనుండి.

'ఆఁ! కండకావరం! లేకపోతే ఏమిటండీ? వెయ్యి రూపాయలు జేబులో పెట్టుకొన్నాట్ట! ఎవడో జేబు కత్తిరిస్తుంటే స్పృహ లేకుండా ఉన్నాట్ట—ఎవడన్నా వింటే నవ్వుతాడు, డబ్బులో ఎంత జాగ్రత్తగా ఉండాలి? అంతడబ్బు జేబులో పెట్టుకొని ఒళ్లు పై తెలీకుండా ఉండటమేనా? కాస్త వెనకాముందూ చూసుకొంటూ ఉండక్కర్లే?—' మండిపడ్డాడు వ్యాసాపతి.

'దాన్దేముందిలెండి! పోవాల్సినయోగం ఉంది—పోయింది. అతనుమాత్రం ఏం చేస్తాడు?' సానుభూతి చూపించాడు ప్రక్కనున్న నడివయస్కుడు.

'ఆ! సింగినాదం; జీలకర్రానూ! అట్లాంటి మాటలు చెప్పకండి నా దగ్గర. పోవాల్సినయోగం ఉంటం ఏమిటి? పోవడం ఏమిటి? జాగ్రత్తలేని మనుషుల కట్లాంటి ప్రాయశ్చిత్తం జరగాల్సిందే! ఏం? అందరికీ పోతున్నాయా డబ్బులు? ఉదాహరణకు నన్ను తీసికోండి లక్షలకు లక్షలమీద వ్యాపారం చేస్తున్నా. ఎప్పుడైనా ఒక్క పైసా పోయిందా?— పెద్దవాణ్ని; చిన్నవాణ్ని ఒకమాట చెప్తున్నా వినండి డబ్బుతో వెళ్లేటప్పుడు అతిజాగ్రత్తగా మసలుకోవడం నేర్చుకోవాలి. ఆ తెలివితేటలు లేనప్పుడు డబ్బును జేబులో పెట్టుకొని తిరగడం పూర్తిగా మానుకోవాలి. అంతేకాని వేలకు వేలు జేబులో పెట్టుకొని సినిమా హా[illegible]డిలో దానిసంగతే మర్చిపోతే ఎట్లా? సినిమా ఇవాళ కాకపోతే రేపు చూస్తా

నెం. 81: 16 క్లూలు (తెలుగు తర్జుమా)

1. అక్రమ ఆర్జన / విఫలత యొక్క ఏ భావమైనా నిశ్చయంగా ఆక్రమణ శీలతా భావమును హెచ్చించుతుంది మరియు దానిని వ్యక్తిగత సంఘర్షణము అనుసరించుతుంది.

2. మనము ఇతిహాసమందలి అత్యంత భగ్గున మండే ప్రేలెడు యుగం / స్థితిలో జీవించుచున్నాము.

3. కళయొక్క ఏ కృతికైనా ప్రశంస దాని గుణ దోషముల అంచనయై వున్నది. మరియు అది సభ్యత / వివేచకం యొక్క గుణదోషముల పరిమాణము కూడా అయివున్నది.

4. చట్టములు / సిద్ధాంతములు ఆవశ్యకములే కాని అవి అసంతుష్టి కరములు, మూలతః వర్ణనాతీతమైన వాటిని నిస్సార శబ్దములలో ప్రకటింపసంకించుట సర్వదా అసంపూర్ణ యత్నం అయివున్నది.

5. మనుష్యుడు ఆధ్యాత్మిక జీవనంకోసం అంతర్గత పిలుపుగా భావించునప్పుడు నిర్బంధము / సంతృప్తి తనకే స్వయంగతం అని అతడు గుర్తెరును.

6. దృఢ నిశ్చయములు / ధైర్యము లేని సంపాదకునికి గౌరవం అత్యల్పం.

7. ప్రకృతి యందలి అన్నిటికి దాని దాని అంత్యము మరియు ప్రయోజనము / కార్యము వున్నది.

8. మతము / మోజు సత్యమును నిరసింపరాదు, కార్యాచరణకు ప్రత్యామ్నాయముగా కాగూడదు.

9. ప్రతి విషయమున్ను మనుష్యుని పెరుగకుండా / యోచించకుండా నిరోధించుటకు కుట్ర పన్నుచున్నది.

10. మనుష్యునియొక్క స్వయం సోమరితనం / అసహనం బాహాటమైన విశ్వమందు కేవలం ఒక మూరుమూల నివాసమే అయివుండును. తన యొక్క అంతర్గత మారు మూలయే.

11. సర్వ సామాన్య రూపంలో చూచిన యుడల క్రియలన్నియు స్వాభావికం / మరల మరల జరుగునవే అయివున్నవి.

12. క్రొత్త జ్ఞానం సామాన్యమానవుని జీవనం / యోచనలోనికి జీర్ణించుటకు సర్వదా కొంతకాలం పట్టుతుంది. మరియు దానిని అలవరించుటకు అతనికి కొద్ది సమయమే పట్టుతుంది.

13. మానవత్వము ప్రేరేపించబడగలదు అని మీరు నమ్మనంత వరకూ మీరు దానిని ప్రేరేపింప / రక్షింప జాలరు!

14. వ్యక్తిత్వాలు / సమాజాలు అన్యోన్యసన్నిహిత ఐక్యతనొంద జాలవు వాటి సారము నానావిధం.

15. మానవుని మనోరంజన / ధర్మముకు ఆవశ్యకమైనది ఎడతెగని ఆవాహనం.

16. మనము అన్నిటికంటే అధిక మహత్త్వపూర్ణమని తలంచే దానికి స్వాగతం / పూజ జరుపుదుము.

No. 81 : 16 CLUES

(1) Invariably, any feeling of unjust **Acquisition/Frustration** gives rise to a feeling of aggressiveness and there follows a clash of personalities.

(2) **We are living in a most explosive Age/Stage of history.**

(3) An appreciation of any work of art is an estimation of its qualities and defects; but it is also a measure of the qualities and defects of the **Civilization/Critic.**

(4) **Codes/Creeds** are necessary but unsatisfactory. They are always an inadequate attempt **to express in cold words** what is essentially inexpressible.

(5) When a man feels a vocation to **the** religious life, he recognises that the **Compulsion/Satisfaction** is personal to himself.

(6) An editor without **Convictions/Courage** gets little respect.

(7) Everything in nature has its **end and Explanation/Function.**

(8) **Faith/Fancy** must not disregard fact nor become a substitute for action

(9) Everything conspires to stop man from **Growing Thinking.**

(10) It is man's own **Indolence/Intolerance** that will inhabit but one corner of the open universe, a corner of himself

(11) Taken in the simplest form all activity is **Instinctive/Redetitive.**

(12) New knowledge always takes some time to filter down into the **Living Thinking** of the ordinary man. and it takes a while for him to get used to it

(13) You cannot **Move Save** humanity unless you believe that it can be moved.

(14) **Personalities/Societies** cannot absorb each other: their essence is diversity

(15) Man's need for **Recreation/Religion** is a constant Challenge.

(16) We **Welcome Worship** what we think is worth the most.

లిటరరీ క్విజ్ కొటేషను అన్నియు రచయితల రచనల నుండి గ్రహింపబడినవి. అవి నేటికి పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మారు పదములు అక్షర క్రమమున ఏర్పాటు చేయబడినవి. మొదటి మారు పదముల యొక్క అక్షర క్రమమున క్లూలన్నియు ఏర్పాటు చేయబడినవి. లిటరరీ క్విజ్ అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటింపబడును.

దొంగలున్నారు...

వెధవది! డబ్బుపోతే తిరిగి రేపు సంపాదించ గలనా?–


నేనున్నానంటే—గొప్ప చెప్తోనంటున్నానని అనుకోకండి మరి! ఎప్పుడు చూచినా వేలూ, లక్షలూ డబ్బులో మసలుతూ ఉంటాను. ఎన్నడూ దాని పోయి ఎరగను. ఏపనిలో ఉన్నాసరే ఒకకన్ను జేబుమీద తప్పకుండా ఉండి తీరుతుంది—

ఒకసారి ఇలాగే! ఏదోపనిమీద బెజవాడ వెళ్తున్నాను. ట్రైనంతా కిటకిట లాడి పోతోంది. వెధవది, ఈ కాస్త దూరానికి సెకండ్‌క్లాసు కూడా ఎందుకని థర్డ్‌క్లాసులోనే ఎక్కాను. కాస్సేపటికి ఎలాగైతేనేం ఒక సీటు సంపాయించాను. నవిరోజులు మరి మాయె మరి! అందుకని రెండు సూట్ కేసులూ, ఒకపెద్దదిగా ఒకి, ఇవి ఉన్నాయి. క్యాష్‌ఉన్న సూట్‌కేసును దగ్గిరుంచుకొని, బట్టలున్నదాన్ని పైనపెట్టాను. నాదగ్గిర ఒక సుగుణముంది చెప్పకపోవడమేం? నేనెప్పుడు ప్రయాణం చేసినా సాధారణంగా మాత్రం ఎవరిమీదా వదిలి పెస్తే లాభముండదు పోను!— అట్లాగే కూర్చొని ఉన్నాను.

రాత్రి పది అయిందేమో! కళ్ళు మూతకొని పోతున్నాయి. ఎప్పుడు ఎక్కాడో ఏమో? నేను చూడనేలేదు ఎర్రటివాడొకడు చొక్కా. అదేరంగు పంట్లాం; చింపిరి జుట్టుతో దొంగవెధవలాగ ఒకడు పైన పెట్టిన నా సూట్‌కేసును ఆదేపనిగా చూస్తూండటం నా కళ్ళపడింది. వీడివరస చూస్తే, నన్ను నిద్రపోనిచ్చి ఆ సూట్ కేసు కాస్తా కొట్టేసేట్టున్నాడని అన్పించింది. వీడిసంగతి ఏమిటో తేల్చాలి అన్నట్టు అరమోడ్పుగా కళ్ళు మూసుకొని నిద్ర పోతున్నట్టు పడుకొన్నాను. అట్లా ఒక పావుగంట గడిచిందో లేదో ట్రైను ఎక్కడో ఒకస్టేషన్లో ఆగింది. వాడు లేచి మెల్లిగా సూట్‌కేసును చేతబుచ్చుకొన్నాడు నేను నిద్రపోయాననుకదా అని!— అంతే—ఒక్క ఉదుటునలేచి గట్టిగా వాడిచేయిని పట్టుకొని వెధవను పోలీసుల కప్పగించాను.

ఇంతకూ ఇది ఎందుకు చెప్తున్నానంటే —ఎక్కడ చూస్తే అక్కడ దొంగవెధవలు అట్లా చెలరేగి పోతున్నప్పుడు మనం కొద్దిగా జాగ్రత్తగా మెలగాలని చెప్పాలని. మా అబ్బాయి అమెరికాలో ఉన్నాడుగా!

(56 వ పేజీ చూడండి)



గమనిక: 1) ఒక్కొక్క కాలంలో మీకు వద్దనే పదములు కొట్టివేయండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M.O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 81, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.


లిట్‌క్విజ్ నెం. 81 అధికార ఎంట్రీ ఫారము

మొత్తము బహుమతి రు. 60,000/— ఆఖరు ముగింపు తేదీ 12-5-71 బుధవారం

ADDRESS: LITQUIZ No 81, ALANKAR BALARAM STREET BOMBAY-7

	1	Re.1	2	Re.1	3	Re.1	4	Re.1
1	ACQUISI-	FRUSTRA-	ACQUISI-	FRUSTRA-	ACQUISI-	FRUSTRA-	ACQUISI-	FRUSTRA-
2	AGE	STAGE	AGE	STAGE	AGE	STAGE	AGE	STAGE
3	CIVILIZA-	CRITIC	CIVILIZA-	CRITIC	CIVILIZA-	CRITIC	CIVILIZA-	CRITIC
4	CODES	CREEDS	CODES	CREEDS	CODES	CREEDS	CODES	CREEDS
5	COMPUL-	SATISFAC-	COMPUL-	SATISFAC-	COMPUL-	SATISFAC-	COMPUL-	SATISFAC-
6	CONVIC-	COURAGE	CONVIC-	COURAGE	CONVIC-	COURAGE	CONVIC-	COURAGE
7	EXPLANA-	FUNCTION	EXPLANA-	FUNCTION	EXPLANA-	FUNCTION	EXPLANA-	FUNCTION
8	FAITH	FANCY	FAITH	FANCY	FAITH	FANCY	FAITH	FANCY
9	GROWING	THINKING	GROWING	THINKING	GROWING	THINKING	GROWING	THINKING
10	INDOLENCE	INTOLER-	INDOLENCE	INTOLER-	INDOLENCE	INTOLER-	INDOLENCE	INTOLER-
11	INSTINC-	REPETI-	INSTINC-	REPETI-	INSTINC-	REPETI-	INSTINC-	REPETI-
12	LIVING	THINKING	LIVING	THINKING	LIVING	THINKING	LIVING	THINKING
13	MOVE	SAVE	MOVE	SAVE	MOVE	SAVE	MOVE	SAVE
14	PERSONALI-	SOCIETIES	PERSONALI-	SOCIETIES	PERSONALI-	SOCIETIES	PERSONALI-	SOCIETIES
15	RECREA-	RELIGION	RECREA-	RELIGION	RECREA-	RELIGION	RECREA-	RELIGION
16	WELCOME	WORSHIP	WELCOME	WORSHIP	WELCOME	WORSHIP	WELCOME	WORSHIP

6



5

FREE AFTER 2 COUPONS

MINI A

ACQUISI-	FRUSTRA-
AGE	STAGE
CIVILIZA-	CRITIC
CODES	CREEDS
COMPUL-	SATISFAC-
CONVIC-	COURAGE

MINI B

INSTINC-	REPETI-
LIVING	THINKING
MOVE	SAVE
PERSONALI-	SOCIETIES
RECREA-	RELIGION
WELCOME	WORSHIP

BOTH FREE AFTER 4 COUPONS

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీ ఫారము |4 కూపనులకు| ఫీజు రు. 4/— M. O. రసీదు / I. P. O. / లిట్‌క్విజ్ క్యాష్ రశీదు / ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం. ....

నెం. 82 ఫారములు పొందుటకై దీనిని పూర్తిచేయండి

FULL NAME ....

....

ADDRESS ....

....

....

POST.......................... DIST..............

81 (ASVP)

IN ENGLISH: BLOCK LETTERS

FULL NAME ....

....

ADDRESS..............................

....

....

POST........................DIST..............

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

గమనిక: ఇవన్నియు కొటేషనులు. వీనికి రచయిత వాడిన పదములే సరియైన జవాబులు. అఫిషియల్ సొల్యూషన్ తేది 16-5-71 గల సండే స్టాండర్డ్ సిటీ ఎడిషన్ [కడపటి పేజీ] నందున్ను, బహుమతుల పట్టి లిట్‌క్విజ్ స్పెషల్ అద్వాన్సు—23-5-71 యందును. పూర్తిగా కుదింపబడి తేది 30-5-71 సండే స్టాండర్డు నందును ప్రకటింపబడును. 30 పైసలు పంపి 9 భాషలలో, అనగా తమిళము, తెలుగు, కన్నడ భాషలందు గల అర్థమాలను పొందండి.

మెరిట్ బోనస్: మిని "ఏ" మరియు మిని "బి" రెండూ గెలు పొందిన పోటీ దారు రు. 5000/— విలువగల మెరిట్ బోనసులో వాటా పొందగలరు.

బస్సుకి నిప్పంటుకుని 15 మంది మరణం

శ్రీరామ నవమి వుత్సవాలను చూసిన భక్తులను భద్రాచలం నుంచి ఎల్లండు తీసుకు వెళ్తున్న ప్రయాణీకుల బస్సుకు వున్నట్టుండి నిప్పంటుకునే సరికి 15 మంది సజీవంగా తగులబడి పోయారట. మిగిలిన వారిలో 67 మందికి బాగా గాయా లయ్యాయని, వారిలో 47 మందికి కొంచెం పెద్ద గాయాలయ్యాయని తెలియవచ్చింది.

ఆప్యాయతలోని అంతరార్థం

మద్రాసు అంబత్తూరు ప్రభుత్వ ఫ్యాక్టరీలో పని చేస్తున్న రాధాకృష్ణన్ అనే అతనికి అతనితో పని చేసే షేక్ ఫరీజ్ అనే అతను విషం కలిపిన అన్నాన్ని ఆప్యాయంగా యిచ్చాడట. అది తిన్న రాధాకృష్ణన్ అక్కడి కక్కడే చనిపోయేసరికి ఫరీజ రాధాకృష్ణన్ మెడలోని బంగారం గొలుసూ,



జేబీవాపీ వూడ లాక్కుని పారిపోయాడట— స్నేహం అంటే అదీ!!

కారులోని డబ్బుతో ఉడాయించిన డ్రైవరు

బెంగళూరుకు చెందిన యం.యల్. సి. గౌడా గారు గోపీపురం గుట్టహళ్లి వద్ద నున్న వో గుడికి భార్యాసమేతంగా వెళ్ళి, తిరిగి వచ్చేసరికి తనకారుతో పాటు డ్రయివరు కూడా అంతర్థానమై పోయారట. కారులోని తన భార్య చేతి సంచిలో రు. 1700 వున్నా యని ఆయనన్నారట.

ఆసుపత్రి ముందు హత్య

ఇరాక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జనరల్. హర్దాన్ అబ్దుల్ గఫార్ అనే ఆయన కువైట్ ఆసుపత్రిలో తనకి చేయించుకోడానికివచ్చి కారు దిగుతుండగా ఎవరో ఆయన్ని కాల్చి చంపేశారట.

*   *   *

"అన్నాయీ కోలారు వస్తావా నీవు అక్కాగా వింటికి" అని అడిగి 45 ఏళ్ళ కుప్పుస్వామి అనే ఆయన వో రజస్వలకానిపిల్లను టెంపోలోఎక్కించు కుని, బెంగుళూరు నుంచి బయలుదేరి, మధ్య మార్గంలో బండినాపి, ఆమెను బలాత్కారించి, అను భవించాడట. ఆయనామె చుట్టంట కూడాను.

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

ఆవేశంలో అయిదుగురు పిల్లల్ని హత్యచేసిన తల్లి

సేలంలో వో మాతృమూర్తికి తన భర్త మీద కోపం వచ్చి, ఆయనతో పోట్లాటలూ, రంధి పడలేక తను కన్న ఐదుగురి పిల్లలనూ హతమార్చిందట. 11 ఏళ్ళ నుంచి—18 నెలల లోపు వయస్సున్న ఐదుగురు పిల్లలనూ వో నీటి తొట్టిలో పడేసి ముంచి ముంచి చంపేసిందట ఆమె. వారు చని పోయాక, తాను ఆత్మహత్య చేసుకునేలోగా చట్టా నికి పట్టుబడిందట— ఆమెకు బ్రతుకే శిక్ష!!

వడ్డించని విశ్వస్తపై మూగవాని ఆగ్రహం

బెంగుళూరు బసవంగుడి ప్రాంతంలో వుంటున్న శారదమ్మ అనే 55 ఏళ్ళ వితంతువును ఆమె అద్దె కుంటున్న యింటివారి మూగబ్బాయి అన్నం పెట్టమని వేధించాడట. ఆమె పెట్టకపోయేసరి కతను కోపంతో ఇనప గూటం తీసుకుని ఆమె తల మీద బాది బాది వదిలాడట. శారదమ్మ కపాలం పగిలి, మెదడు యివతలకు వచ్చిందట. రక్తపు మడుగులో విలవిలా తన్నుకుని అక్కడి కక్కడే చనిపోయిందట.

*   *   *

స్టాక్‌హోమ్ (ఫారిన్)లో యుగోస్లావ్ ఎంబాసిడర్ కార్యాలయంలో 7 వ తేదీ వుదయం తుపాకులతో కొందరు జొరబడి, అక్కడి ఎంబాసిడర్ 'విడిమిర్ రాల్పాయిక్'ని తీవ్రంగా గాయ పరచారట. టెహ్రాన్‌లో ఇరాన్ మిలిటరీ ట్రిబ్యు నల్ ఛైర్మన్ అయిన జనరల్ జియోడిన్ ఫార్సియో అనే ఆయన తన చిన్నకొడుకుతో యిల్లు దాటి బయటకు రాగానే ఎవరో మరతుపాకులతో ఆయన్ని కాల్చి చంపేశారట.

చెరుకుతోటలో స్త్రీ శవం

చిత్తూరు తాలూకు పూతలపట్టుకు చెందిన పాపరాజుపల్లె అనే వూరిలో వో చెరకు తోపులో వంగా సుబ్బమ్మ అనే ఆమె శవం దొరికిందట. ఎవరో ఆమెను పీక నులిపి చంపేసి వుండుండాలన్న అనుమానం మీద జరిపిన అన్వేషణలో వంగా జయచంద్రరెడ్డి, చంగలరెడ్డి భాస్కరరెడ్డి, చిన్నకాడు మొదలైన నలుగుర్ని అనుమానం మీద అరెస్టు చేసిందట పోలీసు.

తండ్రికాలు విరగ్గొట్టిన తనయుడు

వెట్లపల్లి అనే గ్రామంలో వెంకటయ్యనాయుడు అనే అతనికి తన తండ్రి రామచంద్ర నాయుడుతో భూమి తగాదా వచ్చిందట. ఆరంధిలో ఆవేశపరుడైన వెంకటయ్యనాయుడు వో కర్ర తీసుకుని తన తండ్రి కాళ్ళ మీద బలంగా, మోదాడట. దాంతో రామచంద్రనాయుడు కాలు విరిగిపోయిందట. ఈ సందర్భంలో పోలీసులు వెంకటయ్యనాయుడును నిర్బంధంలోకి తీసు కున్నారట.

జనాభా!

1971 వ సంవత్సరం ఏప్రియల్ ఒకటవ తేదీకి భారత ప్రభుత్వం జనాభా లెక్కలు గణించి నిట్కార్చింది. దేశంలో 546,955,945 మంది మనుష్యులున్నారని, వారిల్లో 263,899,958 మంది ఆడవారని తేలిందట., 1961 జనాభా 439,072,582 అనీ. ఈ పదేళ్ళలో 107,833.363 పెరిగిందని కూడా వారు ప్రకటించారట. ఈ జనాభాలో ఆంధ్రప్రదేశ్‌లో 44,440,095 మంది వున్నారట.

*   *   *

బనారస్ విశ్వవిద్యాలయంలో ప్రవేశ పరీక్షలు జరుగుతుండగా ఆ పరీక్షలు వ్రాయడానికొచ్చిన్న విద్యార్థులు క్రమశిక్షణలో లేచి, ప్రశ్నాపత్రాలను ఉపాధ్యాయుల వద్ద నుండి లాక్కుని చింపి పారేసి, ఆన్సరు పుస్తకాలు గాలిలో ఎగరేసి కేకలు వేసుకుంటూ ప్రిన్సిపాలుగారి రూములోకి వెళ్ళి అక్కడి కుర్చీలు, బల్లలు, టెలిఫోను విరిచి పోగులు పెట్టి చక్కా పోయారట— కిమర్థం!! ప్రవేశ పరీక్షలు పెట్టి తమ నవమానించినట్లు వారు భావించి వుండి వుండచ్చునేమో.. పాసిబుల్!!



చిన్నపిల్లలకి లైంగికవిషయాల బోధన

తమ లాసేంజెలెస్ సంస్థ చిన్నపిల్లలకు లైంగిక విషయాలను గూర్చి పద్ధతిగా బోధ చేసి తీర వలసిందే తీర్మానించుకున్నట్లు లాస్ ఏంజిలిస్‌లో ప్రముఖవ్యక్తి శ్రీమతి ఒకరు అన్నారట. ఈ విద్యాబోధన చేయడానికి మూడేళ్ళ పిల్లలను కూడా తాము చేర్చుకుంటున్నట్లు ఎమర్సన్ యూనివర్సిటీకి సంబంధించిన డాక్టర్ కాఫ్‌మన్ అన్నారట. ప్రతి పదిమందిలో ఒకరిగా ఎంపికచేసి, ప్రతి

షో వుంప్ విష్ టు బి
చిల్డ్రన్ ఇన్ లాస్ ఏంజిలిస్
..........!!




ప్రత్యేకంగా ఆ సమస్యలను బోధ చేస్తారని లైంగిక విషయాలను గురించి ఎంత అడిగినా ప్రశ్నలకయినా వారు సమాధానం చెప్తారని కూడా అంటున్నారుట. హౌ ఫన్ ఇట్ బీ చిల్డ్రన్ ఇన్ లాస్ ఏంజిలిస్—అబ్బో!!

క్రైమ్ అన్:

బిజనూరుకు చెందిన ఖరబు అనే ప్రాంతీయ ఒక ఇంగ్లీషు దినపత్రిక సంపాదకుడు తన గదిలో కూర్చుని ఎవరితోనో మాట్లాడుతుండగా కొద్దిమంది వ్యక్తులు సర్రున లోపలకు వెళ్ళి, ఆయన్ని కాల్చి చంపేసి, పక్కనే ఉన్నవారిని చూస్తూ పరారయ్యారు. ప్రస్తుతం చదువుకుంటున్న గోవిందరెడ్డి అనే ఆయన్ని కాల్చి, పారిపోయారట 7 వ తేదీన మొత్తం ఇద్దరు పోలీసులు పోలీసు వారివాడు చంపబడ్డారట కలకత్తాలో. ఖర్దాలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ని ఎవరో పొడిచి చంపేశారట. దక్షిణ కలకత్తాలో ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ని కాల్చి చంపే శారెవరో. కాషంగ్ పోలీసు స్టేషనుకు చెందిన ప్రఫుల్లకుమార్ అనే పోలీసు కానిస్టేబుల్ని ఎర్రవాన ప్రాంతంలో ఎవరో కాల్చి చంపేశారట.-కలకత్తాలో 6 వ తేదీ ఉదయం కోర్టుకు వెళ్ళడానికి కారు ఎక్కుతున్న జస్టిస్ కె. ఎల్. రాయ్‌ని ఎవరో తుపాకీతో కాల్చారట. గుండు ఆయనకు కుడి కంట్లోంచి దూసుకుపోయిందట. విపరీతంగా రక్తం కారుతుండగా ఆయన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే 7 వ తేదీన చనిపోయారట.

* * *

దక్షిణ కొరియా కరువు బాధితులకు పిటమిను కింది ఆహారంగా పంపితే, అక్కడి వారు దాన్ని ఆహారంగానే గాక, ముఖానికి రాసుకునే పవుడరుగా కూడా వాడుతున్నారట. ఈ విషయం సైగాన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఎ. ఆర్. విక్కర్స్ అన్నారట. ●



వధూవరులని ఆశీర్వదిస్తున్న శ్రీమతి రాఘవమ్మ, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు. ఆనందిస్తున్న వరుని తండ్రిగారు

సినిమా

ఎన్టీఆర్ కుమారుని పెండ్లి

తెలుగుతెర అందాల నటుడు, రెండు నూరు చిత్రాల నాయకుడు అయిన నందమూరి తారక రామారావు తన కుమారుడు చిరంజీవి జయకృష్ణ కల్యాణాన్ని ఏప్రిల్ 12 వ ఉదయం గం. 8—36 ని. లకు అత్యంత వైభవంగా మదరాసులోని రాజేశ్వరి కళ్యాణ మండపంలో జరిపారు. వరుడు చి॥ జయకృష్ణకు వధువు సౌ॥ పద్మజాదేవికి (శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య చౌదరి కుమార్తె) పెద్దల సమక్షాన, మంత్రయుక్తంగా మంగళ వాయిద్యాల మేళవింపుతో రంగరంగ వైభవంగా వివాహం జరిగింది.



ఇద్దరు పతివ్రతలు—నర్మద, అనసూయలుగా శారద, జమునలు. 'సతీ అనసూయ' చిత్రంలో

ప్రముఖుల ఆగమనం

రాజకీయ నాయకులు, చిత్ర పరిశ్రమ ప్రముఖులు, గ్లామర్ తారలు, పేరున్న నటులు, పారిశ్రామిక పెద్దలు, స్టూడియో యజమానులు, పాత్రికేయులు, బంధు మిత్రులు వేల సంఖ్యలో వచ్చి, వధూవరులపై అక్షింతలు జల్లి, దంపతులకు ఆయురారోగ్య ఐశ్వర్యములు కలగాలని ఆశీర్వదించారు. నేను ఇంతమంది ప్రముఖులని ఏ పెండ్లిలోనూ చూడలేదు. పెండ్లికి వచ్చిన వారిని ఎన్టీఆర్ వాలంటీర్లు అతిథి సత్కారాలతో కళ్యాణ మండపానికి తీసుకొని వెళ్ళారు. క్రమశిక్షణ తనసొత్తు అని మరోసారి నిరూపించారు ఎన్. టి. ఆర్.

విందు, కనువిందు

వివాహం వైభవంగా జరిగింది. ఆనాటి సాయంకాలం ఆరుగంటలకు రిసెప్షన్ జరిగింది. రంగురంగుల చీరెలు ధరించి వెండితెర నాయికామణులు, అతిథులకు స్వాగతం పలికారు. 'అబాట్స్‌బరీ' భవనం దేవేంద్రుని సభా మండపమా అనిపించింది.

ప్రముఖ నాదస్వర విద్వాన్, 'మంగళ వాద్య విశారద' బిరుదాంకిత శ్రీరంగం చిన్నమౌలానా నాదస్వర కచ్చేరీ తుంబుర గానాన్ని మరపించింది. అలాగే బొంబాయికి చెందిన మనోహరదీపక్, మధుమతి, శైలశ్రీ బృందంవారి నాట్య ప్రదర్శన జగన్మోహనంగా వుంది. జాలీసిస్టర్స్ మిమిక్రీ అతిథుల ప్రత్యేక ప్రశంసలకు పాత్రమయింది. షడ్రసోపేతమయిన విందు, కన్నులకు చెవులకు ఆనందాన్ని, మానసోల్లాసాన్ని కలిగించిన కళ్యాణప్రదర్శన ఇంకా కన్నుల్లో మెదలుతూనే వుంది.

అదృష్ట జాతకుడు

'అగ్గిరాముడు', 'శభాష్ రాముడు' పాత్రలను పోషించి ప్రేక్షకుల మనోభిరాముడయిన నందమూరి తారక రామారావును 'అదృష్ట జాతకుడు' అంటే మీకేలాంటి అభ్యంతరం వుండదనుకుంటా. ఎందుకంటే ఎన్టీఆర్‌ను ఆ పేరుతో పిలిచే అవకాశాన్ని శుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ కలిగిస్తున్నారు.

'ఆడపడుచు'లో పెద్దన్నయ్యగా, ఇంటి పెద్దగా అద్భుతంగా నటించిన ఎన్టీఆర్ 'అదృష్ట జాతకుడు' చిత్రంలో ఆధారం

జీవించి నటుడిగా శ్రీ విజయ్యార్హి ప్రదర్శిస్తున్నారు. బాలమురుగన్ వ్రాసిన చక్కటి కథకు, ఆదుర్తి నరసింహమూర్తి, షూరి చక్కటి మాటలను సమకూర్చారు. కథాను గుణ్యమయిన సంగీతబాణీలను చలపతిరావు అందిస్తున్నారు. చిత్రానికి కావలసిన సెట్లను బి. ఎస్. కృష్ణ సహజంగా వేర్పిస్తున్నాడు. ఛాయాగ్రహణాన్ని శేఖర్, సింగ్ నిర్వహిస్తున్న యీ చిత్రాన్ని హేమాంబరధరరావు సర్వజన రంజకంగా వుండేట్లు చిత్రీకరిస్తున్నారు. 'అదృష్ట జాతకుడు' చిత్రంలో కనిపించే పాత్రలను ఎన్టీఆర్, వాణిశ్రీ, పద్మనాభం, సుమ, రామకృష్ణ, అల్లు రామలింగయ్య, రమాప్రభ, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్ పోషిస్తున్నారు. త్వరలో విడుదల.


శ్రీమంతుడు

'పతేరాముడు' 'పూలరంగడు' 'దసరా బుల్లోడు' పాత్రల్లో చిరస్మరణీయ మయిన నటన్ను అగుపరచి ప్రేక్షకుల అభిమాన కథానాయకుడయిన అక్కినేని విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి 'శ్రీమంతుడు' చిత్రంలో చక్కని నటన్ను ప్రదర్శించారు.

'శ్రీమంతుడు' చిత్రానికి నిండయిన కథ, మాటలను ముళ్ళపూడి కలం అందించింది. చలపతిరావు మధురమయిన సంగీతాన్ని వినిపించారు. రామకృష్ణరావు ఛాయాగ్రహణం కన్నుల పండువుగా కనిపిస్తుంది. కథాపాత్రల ఎన్నిక దగ్గర్నుండి, షాట్ డివిజన్, సాంగ్ పిక్చరైజేషన్, నన్నివేశాల చిత్రీకరణవరకు దర్శకుడు ప్రత్యగాత్మ ప్రతిభావిశేషం అడుగడుగునా ద్యోతకమవుతుంది. అలాగే నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, సూర్యకాంతం కథలో కనిపించే పాత్రల్లో లీనమై నటించడంవల్ల కథకుని ఊహలమేరకు, దర్శకుని కల్పనాశక్తికి దగ్గరకి వచ్చినట్లు మనం తెలుసుకోవచ్చు. విఖ్యాత జి. రాధాకృష్ణమూర్తి రిచ్‌గా తయారుచేసిన 'శ్రీమంతుడు' ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. ఈ చిత్రాన్ని నవయుగవారు విడుదల చేస్తారు.

భాగ్యవంతుడు

విధి బలీయ మంటారు. అది నిజమే; కాకపోతే పేదవాడు ఒక్కసారిగా ధనవంతుడు గావడం; గొప్పవాడు అనుకోకుండా బీద వాడు అయిపోవడం ఎలా జరుగుతుంది? ఎవరికి, ఎప్పుడు, ఎలా అదృష్టం తగులు తుందో చెప్పలేం; ఈ నగ్న సత్యాన్ని ఆధారంగా గొన్నచిత్రమే సాగర్ ఫిలిమ్స్‌వారి 'భాగ్యవంతుడు' ఈ కథను హిందీవాళ్లు 'బాలక్' పేరుతో విడుదలచేసి ఘనవిజయాన్ని సాధించారు. హిందీ 'బాలక్' తెలుగులో 'భాగ్యవంతుడు' అయ్యాడు. షూటింగు చాలావరకు పూర్తయింది. ఈ చిత్రానికి సముద్రాల రచన్ను, టి. వి. రాజు సంగీతాన్ని జె. సత్యనారాయణ ఛాయను, కళాధర్ శిల్పాన్ని, సహాయ దర్శకత్వాన్ని రంగస్వామి, నిర్మాణ నిర్వహణను సత్యరాజు నిర్వహిస్తున్నారు. సి. హెచ్. సీతారామరాజు నిర్మిస్తున్న యీ చిత్రానికి సి. ఎస్. రావు నిర్దేశకుడు. చిత్రంలోని ప్రధాన పాత్రలను గుమ్మడి, హరనాథ్, చంద్రమోహన్, అల్లు రామలిం



శ్రీయుతులు ఎన్. టి. రామారావు, కాసు బ్రహ్మానందరెడ్డి, జయకృష్ణ, చి. సౌ. పద్మజాదేవి.

ఎన్. టి. ఆర్. యింట్లో పెండ్లికి విచ్చేసిన ప్రముఖులు

ఏప్రిల్ 12 న ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీ ఎన్. టి. ఆర్. కుమారుడు చి॥ జయకృష్ణకు శ్రీ దగ్గుబాటి వెంకురామయ్యచౌదరి కుమార్తె సౌ॥ పద్మజాదేవికి రాజేశ్వరి కళ్యాణ మండపంలో వివాహం, ఆనాటి సాయంకాలం 6 గంటలకు 'అబట్స్‌బరీ'లో రిసెప్షన్ జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి విచ్చేసిన వి. ఐ. పి. లు:

1. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, 2. తమిళ నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి, 3. తమిళ నటులు శ్రీ ఎం. జి. ఆర్, 4. శ్రీ శివాజీ గణేశన్, నటీమణులు జయలలిత, జమున, వాణిశ్రీ, దేవిక, రాజశ్రీ, గీతాంజలి, సరోజాదేవి. రాజసులోచన, ఈశ్వరలక్ష్మి జ్యోతిలక్ష్మి, సావిత్రి, జయంతి, చంద్రకళ, విజయలలిత. శ్రీయుతులు: ఎ. ఎల్. శ్రీనివాసన్, సుందరలాల్ నహాతా, బి. నాగిరెడ్డి, నవయుగ చంద్రశేఖరరావు, చక్రపాణి, పూర్ణా వి. కామరాజు, మంత్రి శ్రీ వాసుదేవరావు, శ్రీఎన్. వి. నటరాజన్ మరియు వెండితెర ప్రముఖులు ఉదయం ముహూర్తానికి వచ్చారు; సాయంత్రం రిసెప్షన్‌కు విచ్చేసారు.

ఇటీవల నేను ఎన్నో సినిమా పెండ్లిండ్లు చూసాను. కానీ ఎన్. టి. ఆర్. యింట్లో పెండ్లిలో ఏదో స్పెషాలిటీ కనిపించింది.

—తిరుమలయ్య



విజయా గార్డెన్స్‌లో భానూ మూవీస్ 'మాతృప్రేమ' షూటింగ్‌లో చంద్రకళకి సూచనలిస్తున్న నృత్య దర్శకుడు హీరాలాల్. దర్శకుడు టి. మాధవరావు, ముఖ్యనటుడు శోభన్‌బాబులని కూడా చిత్రంలో చూడవచ్చు.

గిద్యు, త్యాగరాజు, అల్లు జనార్దనరావు, సి.హెచ్. నారాయణరావు, చంద్రకళ, విస్సరలక్ష్మి, ఛాయాదేవి, విజయశ్రీ పోషిస్తున్నారు. కృష్ణంరాజు, హేమలత అతిథి నటులు. విజయా కంబైన్స్ విడుదల.

సినిమా

కలర్‌లో సతీ అనసూయ

కలియుగంలో పాపం విలయతాండవం చేస్తూవుంది. భక్తిభావం, పూజ్యభావం పూర్తిగా నశించే అవకాశం కనిపిస్తూవుంది. ఎందరో పతివ్రతలు వెలసిన యీ భూమి నేడు పాపాల భూయిష్ఠమయింది. ఈ జగత్తును సృష్టించిన త్రిమూర్తులు ఏం చేస్తున్నారో? అలనాటి పతివ్రతల్లాంటి పుణ్యవతులు ఒక్కరయినా లేకపోతారా? సృష్టి స్థితి లయ కారకులయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులను తన యింటి పాపాయిలుగా మార్చి, ఆ మూర్తుల [illegible]లకు గుణపాఠం నేర్పిన సాధ్వి అనసూయ జీవిత కథను శ్రీకాంత్ [illegible]డ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రయిసెస్ కలర్‌లో [illegible] సుందరంగా నిర్మించారు. మన పురాణాలు, యితిహాసాలు చాలా అందమయినవి, సాటి లేనివి. వాటి విశిష్టతను తెలుగు ప్రేక్షకులకు విశదంగా తెలియ చెప్పే యీ చిత్రాన్ని ఎక్కడా రాజీ అనేది లేకుండా అనేక వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించారు. నవ్యంగాను, విశిష్టంగాను నిర్మించబడిన 'సతీఅనసూయ' చిత్రంలో అనసూయగా జమున, నర్మదగా శారద, అత్రిగా కాంతారావు, నారదునిగా శోభన్‌బాబు పోటాపోటీగా నటించారు. సహాయ పాత్రలను రాజనాల, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జయకృష్ణ, రాజబాబు, అనూరాధ, పద్మాంజలి, మీనాకుమారి, పోషించారు. 'భీష్మ' ఫేం బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో తయారయిన యీ పౌరాణిక చిత్రానికి సముద్రాల మాటలను, ఆదినారాయణరావు సంగీతాన్ని, శాంతారాం ఛాయను, రాఘవులై నిర్మాణ నిర్వహణ భారాన్ని నిర్వహించారు. నిర్మాతలు: శ్రీకాంత్ నహతా, శ్రీకాంత్ పటేల్.




మోసం చేసేది ఎవరు? 'మోసగాళ్ళకు మోసగాడు'లో జ్యోతిలక్ష్మి, కృష్ణ.

సినిమా డైరీ

- రామ విజేతా పిక్చర్స్ వారి మూడవ చిత్రానికి 'రామాలయం' అని పేరు పెట్టారు. జమున నాయిక, కె. బాబూరావు దర్శకుడు.
- మయూర్ ఫిలిమ్స్ వారి క్రైమ్ చిత్రానికి 'జేమ్స్‌బాండ్ 777' అని పేరు పెట్టారు. విజయలలిత నాయిక, కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు.
- సారథి స్టూడియోస్ నిర్మించనున్న రెండవ చిత్రాన్ని వి. మధుసూదనరావు డైరెక్టు చేస్తారు.
- ఎ. ఏ. పి. నిర్మించనున్న కలర్ చిత్రంలో కృష్ణకుమారి ఒక ముఖ్య భూమికను ధరిస్తోంది. తాతినేని రామారావు దర్శకుడు.
- పూర్ణిమా పిక్చర్స్ నిర్మించే 'కృష్ణాంజనేయ యుద్ధం' చిత్రంలో సత్యభామగా వాణిశ్రీ నటిస్తోంది. సి. ఎస్. రావ్ దర్శకుడు.
- నటి, నర్తకి రాజసులోచన తమ అమెరికా టూర్ నుండి స్వదేశానికి తిరిగివచ్చి తమ ఇంట్లో ఏప్రిల్ 7న టి పార్టీ యిచ్చారు.

నేనూ మనిషినే

మాడరన్ థియేటర్స్ (సేలం) నిర్మిస్తున్న 110వ చిత్రానికి యీ పేరు ఖాయం చేసారు. టైటిల్ పాత్రను గుమ్మడి పోషిస్తున్నారు. 'ఇంతవరకు నేను పోషించిన పాత్రలన్నీ ఒక ఎత్తు; యీ చిత్రంలోని జస్టిస్ విశ్వనాథం పాత్ర ఒక ఎత్తు' అన్నారు గుమ్మడి. ఒక నటుని యొక్క నటనాశక్తిని పరీక్షించే పాత్ర యిది. నవరసాలను చిలికించే పాత్ర కూడా. ఉన్నారు క్యారెక్టరు నటుడు. అన్నదమ్ముల మధ్య జరిగిన ఒక చిక్కటి చిక్కటి కుటుంబకథ యిది. మంచి సెంటిమెంట్సు



సినీ వార్తా

సస్పెన్సు వున్న యీ చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకుడు. షూటింగు దాదాపు పూర్తయింది. ఈ చిత్రానికి రాజశ్రీ మాటలను, వేదా సంగీతాన్ని, సి. ఎ. ఎస్. మణి ఛాయను నిర్వహిస్తున్నారు. నాయకీ నాయకులుగా కాంచన, కృష్ణ, హాస్య జంటగా సురేఖ, కె. వి. చలం, విలన్‌గా సత్యనారాయణ నటిస్తున్న యీ చిత్రంలోని సహాయ భూమికలను జయ కృష్ణ, శకుంతల, పొట్టి ప్రసాద్, రామ చంద్రరావు, అర్జా జనార్దనరావు, శ్రీదేవి పోషిస్తున్నారు. నవయుగ విడుదల.

సిసింద్రీ చిట్టిబాబుగా బాలరాజు

దర్శకుడు బాపు ద్వారా మాస్టర్ ప్రభాకర్‌కు 'బాలరాజు కథ' చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టింది. వచ్చిన మంచిపేరును సుస్థిరంగా వుంచడానికై దర్శకుడు సంజీవి 'సిసింద్రీ చిట్టిబాబు' రూపంలో ప్రేక్షకులకు మాస్టర్ ప్రభాకర్‌ను మరింత సన్నిహితుణ్ణిగా చేస్తున్నారు. ఇటీవల ఒక పాట ప్రభాకర్‌పై చిత్రీకరించ బడింది.

చక్కదనాల చందమామలాంటి పసిపాపాయిని పెంచే బాధ్యత యేర్పడింది. డబ్బు సంపాదనకోసం బొమ్మలమ్మే పనిలో చేరాడు ప్రభాకర్. వీధిలోకి తోపుడు బండిలో బొమ్మలు పెట్టుకుని అమ్మకం ప్రారంభించాడు. ఒక్కొక్క బొమ్మను చూపిస్తూ, ఆ బొమ్మను పాటతో విపులీకరించాడు సిసింద్రీ ప్రభాకర్.

'నలుగురినీ కూడగట్టి
నాయకు డయ్యాడండీ
పార్టీలను మార్చి మార్చి
పదవికి వచ్చాడండీ—బొమ్మలోయ్'

అంటూ హుషారుగా కదం తొక్కుతూ పాడుతుంటే, అక్కడ గుమికూడిన పెద్ద మనుష్యులు తమ భుజాలు తడుముకొని తృళ్ళి పడ్డారు. చక్కని వ్యంగ్యాన్ని మరింత వినోదాన్నిచ్చే యీ రసవత్తర దృశ్యం రవీంద్రా ఆర్ట్సు పిక్చర్స్ వారి 'సిసింద్రీ చిట్టిబాబు' చిత్రంలోనిది. ఈ చిత్రానికి కథ, మాటలను పినిసెట్టి వ్రాసారు. సంగీతాన్ని చలపతిరావు, ఛాయను వెంకటరత్నం నిర్వహిస్తున్న యీ చిత్రాన్ని అక్కినేని సంజీవి డైరెక్టు చేస్తున్నారు. చిత్రంలోని ముఖ్య భూమికలను శోభన్ బాబు, శారద, గుమ్మడి, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, రాధాకుమారి, రాజబాబు, జ్యోతిలక్ష్మి, ఝాన్సీ, కె. వి. చలం, పెరుమాళ్ళు, న్యూవయింద్ నాగశ్రీ ధరిస్తున్నారు. తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మాతగా, టి. ఎల్. బాబు సహనిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం లక్ష్మీ కంబైన్స్ ద్వారా విడుదలవుతుంది.



'శ్రీమంతుడు' చిత్రంలో జమున.

చిత్రకళా ఫిలిమ్స్‌వారి రికార్డింగు

నందమూరి రమేష్ డైరెక్షన్‌లో ఈ సంస్థ నిర్మిస్తున్న కలర్ క్రయిమ్ యొక్క మొదటి షూటింగు షెడ్యూలు పూర్తయింది. ఏప్రిల్ 5 వ వాహినీ 'ఏ' థియేటర్లో ఒక డ్యూయెట్ రికార్డింగు జరిగింది. చలపతిరావు అధ్వర్యంలో సుశీల బాలసుబ్రహ్మణ్యం పాడిన ఈ క్రింది పాటను దాశరథి వ్రాసారు.

'నిన్ను చూసి ఆలోకం చూస్తే
అన్ని వైపులా అందాలే...అందాలు'

చిత్రంలో ఈ ప్రేమ గీతం చంద్రకళ, శోభన్‌బాబులపై చిత్రీకరించబడుతుంది. ఈ చిత్రానికి మహారథి మాటలను, ఎస్. వెంకటరత్నం ఛాయను నిర్వహిస్తున్నారు. వరదమూరి సాంబశివరావు (విజయం మనదే) నిర్మిస్తున్న ఈ క్రైమ్ చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, త్యాగరాజు, రావి కొండలరావు, చంద్రకళ, జ్యోతిలక్ష్మి పోషిస్తున్నారు. జయలక్ష్మి విడుదల.

అత్తను దిద్దిన కోడలు

'శ్రీదేవి' ఫేం బి. ఎస్. నారాయణ దర్శకత్వంలో సర్వాంగ సుందరంగా తయారవుతున్న 'అత్తను దిద్దిన కోడలు' చిత్రానికి దాసం గోపాలకృష్ణ భావగర్భితమైన మాటలను సమకూర్చారు. అవకాశం యిస్తే, దాసం కలం సన్నివేశానుగుణ్యమయిన మాటలను అందిస్తుంది అని ఈ చిత్రం నిరూపిస్తుంది. ఈ చిత్రంలో కూడా గుమ్మడి వైవిధ్యమయిన పాత్రను ధరిస్తున్నారు. జమున నాయిక; హరనాథ్ నాయకుడు; ఇతర ముఖ్యపాత్రలను రాజనాల, విస్సరలక్ష్మి, రాజబాబు, గీతాంజలి, కొత్త నటుడు కె. ఎస్. రామారావు పోషిస్తున్నారు. మాస్టర్ వేణు సంగీతాన్ని, సంజీవి—మోహన్ ఛాయను, ధనకోటేశ్వరరావు సహాయ దర్శకత్వాన్ని, శాస్త్రి నిర్మాణ నిర్వహణను చేస్తున్నారు. గతవారం గాయని జానకి పాడిన (శ్రీశ్రీ రాసినది) పాటను మాస్టర్ వేణు రికార్డ్ చేసారు, పాట పల్లవి:

'తియ్యని యవ్వన రాగం
నీలి కన్నులలో తలపు
పరువం పిలిచే పిలుపు'—ఈ పాటను

జమునపై చిత్రీకరిస్తామని దర్శకుడు బి. ఎస్. నారాయణ చెప్పారు.

—శ్రీనివాస్ ●

అవీ...ఇవీ!

ఉత్తర మద్రాసులో ఉగాది వేడుకలు

విరోధికృతు ఉగాది పండుగ సందర్భంగా శ్రీ త్యాగరాయ కళాశాల కళామంటపమునందు ఉత్తర మద్రాసు ఉగాది మహోత్సవ సంఘం ఆధ్వర్యాన మహోత్సవము జరిగింది. ఉగాది కార్యక్రమం చిన్మయానందస్వామి వారిచే గీతా ప్రవచనం తోను, పంచాంగ శ్రవణంతోను ప్రారంభమైంది. సమావేశానికి పద్మశ్రీ చిత్తూరు వి. నాగయ్య అధ్యక్షత వహించారు. హాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య ప్రధాన అతిథిగా వేంచేశారు. శ్రీ కోనరాజు రాఘవయ్యచౌదరి, శ్రీ పేకేటి శివరాం ఉపన్యసించారు. సంఘాధ్యక్షులు శ్రీ పి. సి. మునుస్వామి సెట్టి అతిథులందరికీ స్వాగతం చెప్పారు. ఉగాది సంఘం అంతర్వ్యవస్థిత పాటశాలల కొరకు నిర్వహించిన వివిధ పోటీల్లోను గెలుపొందిన వారికి సినీ నటి శ్రీమతి జయంతి బహుమతులు పంచి పెట్టారు. శ్రీ సజ్జా వెంకటేశ్వరులు వందన సమర్పణ గావించారు.

అనంతరం సమతా ఆర్ట్సు థియేటర్సువారు నాన్నలు కావాలి అనే ఏకాంక నాటికను ప్రదర్శించారు. శ్రీ ఆర్. కామేశ్వరరావు శ్రీమతి బి. వసంత, గార్లచే లలిత సంగీత కచేరీ జరిగింది.

ఎ. వి.

* * *

దుర్గ్‌లోని నందినీనగర్‌లో ఆంధ్ర సాంస్కృతిక సమితి వారు శ్రీ రామనవమి ఉత్సవాలని జరుపుకున్నారు. సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఎ. వి.

* * *

శ్రీ జగద్గురు శృంగేరి శంకరాచార్య స్వామివారు దక్షిణదేశ సంచార సందర్భంగా మద్రాసుకు వచ్చి యీ నడుమ కొన్ని రోజులున్నారు. శ్రీవారు, సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర గ్రంథ ప్రకాశకులైన వావిళ్ల సంస్థవారి అభ్యర్థనమేరకు, అవకాశం కలుగజేసుకుని 9 వ తేదీ శుక్రవారం సాయంకాలం 6 గంటలకు చాకలిపేటలో ఉన్న వావిళ్ల సంస్థకు విజయంచేశారు. సంస్థా కార్యనిర్వాహకులు శ్రీ భువన వల్లి— యజ్ఞనారాయణయ్యగారు మున్నగు వారు శ్రీవారికి పూర్ణకుంభంతో స్వాగతం ఇచ్చారు. ముద్రణాలయపు హాలులో శ్రీవారికి పూజ జరుపబడింది. శ్రీవారు సంస్థలో పని చేస్తున్న వారిని గురించి ప్రత్యేకంగా తెలుసుకుని దీవించారు. సంస్థవారు చేస్తూ ఉన్న ఉత్తమ సంస్కృతాంధ్ర గ్రంథ ప్రకటనాన్ని ప్రశంసించారు. శ్రీవారు గ్రంథ ప్రకాశన సంస్థకు వచ్చి ప్రశంసించి దీవించడం అపూర్వ విషయం.

శ్రీ స్వామివారి రాకను తెలుసుకుని వందలాది జనం వచ్చి శ్రీవారిని దర్శించి కృతార్థులైనట్లు భావించారు. —బు. వెం. ర.

* * *

జంషెడ్‌పూర్ ఆంధ్రుల ఉగాది వేడుకగా స్వర్ణోత్సవ భవన విభాగానికి టాటాకంపెనీ డివిజనల్ మేనేజరు శ్రీ ఎస్. కె. రాజా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గుడివాడ అన్నపూర్ణా నాట్యమండలి వారి నృత్య ప్రదర్శన జరిగింది. కుమారి అన్నపూర్ణ భామాకలాపము మొదలైన నృత్యాల్ని ప్రదర్శించారు. [ఎ. వి.]

* * *



'రివాల్వర్ రాణి'లో చంద్రమోహన్‌ని విజయలలిత ఆజ్ఞాపిస్తోందా?

గార్డెన్‌రీచ్‌లోని ఆగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయంలో పెర్సనల్ శాఖలో హెడ్‌క్లర్క్‌గా పని చేస్తున్న శ్రీ ఎం. ఎస్. రావు తెలుగు మాతృభాషగా గల కేంద్ర ప్రభుత్వోద్యోగుల మధ్య న్యూఢిల్లీలోని కేంద్ర సచివాలయ హిందీ పరిషత్ ఇటీవల నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో పాల్గొని అత్యుత్తమ బహుమతిని పొందారు.

ఇటీవల ఉగాది రోజున న్యూఢిల్లీలోని మావలంకర్ హాలులో పరిషత్ ఏర్పాటు చేసిన జాతీయ బహుమతి ప్రదాన సభలో భారత ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. పాఠక్ ఈ బహుమతిని శ్రీ రావుకు అందజేశారు.

గార్డెన్‌రీచ్‌లోని హిందీ పరిషత్ గత సంవత్సరం నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో కూడ శ్రీరావు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు.

జాతీయ సమైక్యతపై గత ఏడాది పశ్చిమ బెంగాల్‌లోని వర్కర్ టీచర్స్ మధ్య నిర్వహించబడిన ఆంగ్ల వ్యాసరచన పోటీలలో కూడ శ్రీరావు పాల్గొని కేంద్రప్రభుత్వ, కార్మిక, పునరావాస మంత్రిత్వశాఖ నుండి నగదు బహుమతిని పొందడమే గాక గత సంవత్సరం బొంబాయిలో జరిగిన జాతీయ సదస్సులో పశ్చిమబెంగాల్‌కు వర్కర్ టీచర్స్ తరఫున ప్రాతినిధ్యం వహించారు. (ఒ. వి.)

* * *

ఆర్. ఏ. భుజంగం మెమోరియల్ నాటికల పోటీలు గత సంవత్సరంలాగే యీ ఏడాదిగూడ మార్చి నెల 13, 14, 15 తారీఖులలో నాగపూర్ ఆంధ్రా అసోసియేషన్ భవన ప్రాంగణంలో జరిగాయి.

[ఒ. వి.] ●

దొంగలున్నారు...

(46వ పేజీ తరువాయి)

వాడు చెప్తాడు అసలు అక్కడ దొంగతనం అంటే ఏమిటో తెలియదుట—అదీ దేశం అంటే! అట్లాంటిచోట మనం ఎంత అజాగ్రత్తగా ఉన్నా ఫర్వాలేదు. ఆ పద్ధతి ఇక్కడెట్లా కుదురుతుంది? అడుగుతీసి అడుగువేస్తే ఒక దొంగవెధవాయె మరి!—' ఉపన్యాసానికి ఇంక అంతూ దరీ కన్పించడం లేదు.

ప్రక్కన ఉన్నవారు ఇంక యీ ఉపన్యాసం భరించేస్తితిని కోల్పోయారు. ఆపకపోతే ఇంక యీయన ఎంతసేపైనా ఇలాగే కొనసాగిస్తాడేమో నన్నభయం అందరి నరాలను జలదరింప చేసింది.

'ఏమిటీ వెధవ బుకింగ్? ఎంతసేపటికీ తెరచి ఏడవడేం?— ఇలా ఎంతసేపని నిల్చోడం? కాళ్ళు పీకేస్తున్నాయి బాబూ!—' మాట మళ్ళించాడు ప్రక్కవ్యక్తి, అప్పటికైనా ఆపుతాడేమోనని.

హితోక్తులు చెప్తున్నా విన్పించుకోకుండా తనను మధ్యలో ఆపటానికి ప్రయత్నిస్తున్నందుకు ఒళ్ళు మండిపోయింది వ్యాపారికి.

'తెరుస్తాడు లేవయ్యా! తొందర పడ్తావేం? తొందరపడ్తే పన్లవుతాయా? నిదానం ఉండాలి దేనికైనా. — నీ సంగతి నువ్వు చూసుకొంటే సరిపోతుందా? వాళ్ళకేం సాధక బాధకాలున్నాయో ఆలోచించక్కర్లా?'—కసిరాడు అర్థంలేని కోపంతో.

'అదుగో బుకింగ్ తెరిచాడు' అన్నారెవరో వెనుకనుండి.

అంతే! ఒకటే త్రోపిడి మొదలైంది. అంతకుముందు క్యూ ఎలా ఉండేదో ఎవరూ పోల్చుకోలేక పోయారు. వెనుకవాళ్ళు ముందుకు వచ్చారు. ముందు వాళ్ళు వెనుకకు పోయారు. కొందరుమాత్రం త్రోపిడికి తట్టుకోలేక క్యూలోంచి బయటపడ్డారు

వ్యాపారిమాత్రం యీ త్రోపిడిలో వెళ్ళి సరిగ్గా బుకింగ్ కిటికీముందు పడ్డాడు. ముందు నిలబడ్డవాళ్ళు ఏమయ్యారో మరి!— ఒక్కసారిగా అంత ముందుకుపోయిన వ్యాపారిని, చూచి వెనుకనున్న వాళ్ళకు ఆశ్చర్యం, అసూయా కూడా కలిగాయి.

'ఎంతైనా వ్యాపారి వ్యాపారే! అదృష్టజాతకుడే ప్రతి విషయంలోనూ'—అన్నారు ఎవరో అక్కసు పట్టలేక.

'ముందుకుపోతే పోయాడు! సరే! టికెట్ తీసికోకుండా ఇంతసేపు ఎందుకు అలా నిలబడ్డాడు' అని చిరాకుతో ఇంకెవరో అంటూండగానే 'అయ్యో! పర్సు! నాపర్సు!' అన్న ఆర్తనాదం బుకింగ్ కిటికీ ముందు నుంచి బిగ్గరగా విన్పించింది. ●

...nted and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

